




సోమవారం 1 జనవరి 2018

16+12 ★






నేటి జిల్లా సంచికతో పాటు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక అనుబంధం అందుకోండి





సదస్సుకు హాజరైన విద్యార్థులు, రైతులు



సదస్సులో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు



సదస్సులో ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్

# ప్రకృతి సేద్యానికి ప్రణామం

11

- ఏఎన్‌యూ ఎదుట ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులు
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రెండు రాష్ట్రాల నుంచి హాజరైన 8 వేల మంది రైతులు
- తమ విజయాల గురించి వివరించిన అన్నదాతలు
- అమరావతిలో ప్రకృతి సేద్యం విశ్వవిద్యాలయం: సీఎం ప్రకటన

ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఏఎన్‌యూ ఎదుట బైబిల్ మిషన్ మహాసభల ప్రాంగణంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 8 వేల మంది రైతులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి 500 మంది తరలివచ్చారు. ప్రకృతి సేద్యంలో తాము సాధించిన విజయాలను కొందరు రైతులు వివరించారు. అమరావతిలో ప్రకృతి సేద్యం విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రకృతి సేద్యానికి సుభాష్ పాలేకర్ దిక్సూచి అని కొనియాడారు. రానున్న మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ సేద్యంలో ఆదర్శంగా నిలుస్తుందని సుభాష్ పాలేకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



7

## నేటి నుంచి విజయవాడలో పుస్తక సంరంభం



9

## జీజీహెచ్..కొత్తగా

- ప్రభుత్వాస్పత్రికి సమగ్ర మాస్టర్‌ప్లాన్
- సీఆర్‌డీఏకి ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ శశిధర్
- దశలవారీగా పాత భవనాలు కూల్చి కొత్తవి నిర్మాణం

## జీపు, వ్యాను ఢీ: ముగ్గురి మృతి

- అడిగొప్పల వద్ద దుర్ఘటన
- ఎనిమిది మందికి గాయాలు
- నలుగురి పరిస్థితి విషమం

6

2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. 2018ను స్వాగతిస్తూ జిల్లా ప్రజలు ఆదివారం అర్ధరాత్రి వేడుకగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ కార్యక్రమాలు నిర్వహించారు. యువత కేరింతలు కొడుతూ బైక్‌లపై సందడి చేసింది. ప్రత్యేక అలంకరణలతో చర్చిలు శోభాయమానంగా మారాయి. అర్ధరాత్రి ప్రార్థనలతో క్రీస్తుమందిరాలు కిటకిటలాడాయి.



# అంబరాన్నంటిన సంబరాలు

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ యువత కేరింతలు
- కొనుగోలుదారులతో కిటకిటలాడిన మిఠాయి, పండ్ల దుకాణాలు
- రోడ్లపై యువతను కట్టడి చేసేందుకు పోలీసుల పటిష్ఠ బందోబస్తు

16






## చిత్ర సమాచారం

ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ కెప్టెన్ మిథాలీ రాజ్ మంగళగిరి కార్యాలయంలో ఆదివారం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాక్రికెట్ ఆసోసియేషన్ సభ్యులు, క్రికెటర్ అన్నంరాజు సాయిరామ్ తదితరులున్నారు
- గుంటూరు



## శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం

గుంటూరు, డిసెంబరు 31: ఇటీవల మృతి చెందిన జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మొగిలి శివకుమార్ కుటుంబానికి ఆ పార్టీ జిల్లా నాయకులు ఆర్థిక సాయం అందించారు. కొండా వెంకటప్పయ్య కాలనీలోని నివాసంలో ఆదివారం శివకుమార్ సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్ వలి, లింగంశెట్టి ఈశ్వరరావుతో పాటు పలువురు నాయకులు శివకుమార్ పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం శివకుమార్ కుమార్తె, కుమారుడి పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్లను కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు పక్కాల సూరిబాబు, ఈరి రాజశేఖర్, వేదాద్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త సవరం రోహిత్, పార్టీ నాయకులు మేష్, యర్రబాబు, సలీం, సింగంశెట్టి కోటేశ్వరరావు, జాన్‌బాబు, యలమందా రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజావైద్య మండలి సెక్రటరీగా యేసునాథరావు

తాడికొండ, డిసెంబరు 31: జిల్లా హెచ్ఐవీ, టీబీ వ్యాధిగ్రస్తుల ప్రజా వైద్య మండలి కార్యదర్శిగా నాగం యేసునాథరావును ఎన్నుకున్నట్లు ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హెచ్ఐవీ, టీబీ వ్యాధిగ్రస్తులను సమాజంలో చిన్న చూపు చుస్తున్నారని, ఇవి అంటు వ్యాధులు కాదని తెలిపారు. చాలామంది ఈ వ్యాధిబారిన పడినవారు సరియైన చికిత్స లేక, సరియైన పౌష్టికాహారం తీసుకోక మరణిస్తున్నారని విచారం వెలిబుచ్చారు. యువత చిన్నవయస్సులోనే హెచ్ఐవీ, టీబీ వ్యాధికి గురౌతున్నారు. వీరికి ఎలాంటి అవగాహనలేక, వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలియక, వ్యాధిని గుర్తించలేక చనిపోతున్నారని విచారం వెలిబుచ్చారు. ప్రభుత్వం ఏఆర్టీ సెంటర్లను ఏర్పాటు చేసి మంచి మందులను అందిస్తోందని చెప్పారు. బాధితులకు ఆర్థిక సహాయంతో పాటు వారిని మానసికంగా దృఢంగా చేయాలన్నారు. వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య పరమైన సమస్యలు ఉంటే తనని సంప్రదించవచ్చని సూచించారు. ఫోన్ నెంబర్ 9848677070 ద్వారా తనకు తెలపాలని కోరారు.



కార్యవర్గ సమావేశంలో మాట్లాతున్న యేసునాథరావు

## సత్వర న్యాయం కోసమే అదనపు కోర్టు

### జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథ్‌శర్మ

మాచర్ల, డిసెంబరు 31: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకే మాచర్ల పట్టణంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేసినట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథ్‌శర్మ అన్నారు. ఆదివారం కోర్టును ప్రారంభించేందుకు ఇక్కడకు వచ్చిన ఆయన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. కోర్టులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. కోర్టు భవనం సంవత్సరంలోగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. స్థానిక కోర్టులో 3 వేలకు పైగా కేసులు పెండింగులో ఉన్నాయని, ఈ కోర్టు జిల్లాలో మొదటి స్థానంలో ఉందనీ పేర్కొన్నారు. ఒక్కో న్యాయమూర్తి 500 కేసులు మాత్రమే ఉండాల్సి ఉందన్నారు. ఎక్కువ కేసులు ఉండడం వల్ల కక్షిదారులకు సత్వర సేవలు అందడం లేదని చెప్పారు. నూతన కోర్టు ఏర్పాటుతో సమస్యను పరిష్కరించినట్లు అయిందన్నారు.









ఆంధ్రజ్యోతి

4

మంగళగిరి

గుంటూరు । సోమవారం 1 జనవరి 2018

మంగళగిరి । తాడేపల్లి

## బీసీ సంక్షేమ సంఘ మహిళా అధ్యక్షురాలిగా వెంకటేశ్వరమ్మ

మంగళగిరి, డిసెంబరు 31: బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా వెంకటేశ్వరమ్మ ఎన్నికయ్యారు. మంగళగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన సంఘ విస్తృత స్థాయి సమావేశంలో మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ ప్రచార కార్యదర్శిగా భట్టు నాగేశ్వరమ్మ ఎపంకయ్యారు. నియోజకవర్గ కన్వీనర్ మంద్రు రాము నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో సంఘ నేతలు పరిశా రంగనాథ్, జీవీ సాంబశివరావు, విష్ణు, మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు సారూ..

● మునిసిపల్ చైర్మన్ చిరంజీవికి పట్టణ వాసుల వేడుకోలు

● పట్టణంలోని 25వ వార్డులో ఇంటింటికీ టీడీపీ



25వ వార్డులో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తున్న గంజి చిరంజీవి, మారుతీరావు తదితరులు

మంగళగిరి, డిసెంబరు 31: సొంతిళ్లు లేక అద్దెలకు ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నామని, ఏళ్ల తరబడి ప్రభుత్వం నివేశన స్థలాలు కానీ, పక్కా గృహాలు కానీ మంజూరు చేయడం లేదని పలువురు మహిళలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి , మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవికి సమస్యలను నివేదించారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి పాతమంగళగిరిలోని 25వ వార్డులో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది సొంతిళ్లు కావాలని విన్నవించారు. గృహాల కోసం ఎన్నోమార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్నామని, ఫలితం మాత్రం ఉండడం లేదని మహిళలు వాపోయారు. చిరంజీవి స్పందిస్తూ అందరికీ ఇళ్ల పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి త్వరలోనే ఫ్లాట్ల రూపంలో ఇళ్లను నిర్మించి ఇస్తామని, దరఖాస్తు చేసుకోని కుటుంబాల వారు జనవరి రెండు నుంచి ప్రారంభంకానున్న జన్మభూమి గ్రామసభలలో దరఖాస్తులు చేసుకోవాలని చిరంజీవి సూచించారు. వార్డులో డ్రెయిన్లు నిర్మించాలని కొందరు చిరంజీవి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీరావు, నేతలు నందం అబద్దయ్య, వెలగపాటి విలియం, రేఖా సుధాకర్ గౌడ్, ఊట్ల శ్రీమన్నారాయణ, షేక్ జిలానీ, సద్దాంహుస్సేన్, షేక్ హుస్సేన్, షేక్ సుభానీ, కోసూరి రాజశేఖర్, మున్నంగి శివశేషగిరిరావు, ఊట్ల కనకమల్లికార్జునరావు, ఊట్ల దుర్గా మల్లీశ్వరి, జొన్నాదుల సుఖవేణి, ఉద్దంటి పద్మావతి, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, మద్దిరాల రమేష్, పొన్నగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### దుల్హన్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి..

పేద ముస్లిం కుటుంబాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన దుల్హన్ పథకానికి పార్టీలోని ముస్లిం మైనారిటీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించాలని మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. స్థానిక వీవర్స్ కాలనీలోని తన కార్యాలయంలో ఆదివారం ఉదయం ఆయన స్థానిక 27వ వార్డుకు చెందిన షేక్ బాజీ కుమార్తె నల్మా వివాహ ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుల్హన్ పథకం కింద రూ.50 వేల నగదు సాయం కూడా అందించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. సదరు పథకాన్ని పేద ముస్లిం కుటుంబాల వారందరూ వినియోగించుకుని లబ్ధిపొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సద్దాంహుస్సేన్, షేక్ సుభానీ, ఖదీర్‌భాషా, మహబూబ్ సుభానీ, షేక్ జిలానీ, పఠాన్ మస్తాన్‌ఖాన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ● పోలీస్ బాస్‌కు అభినందనలు



రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన మన్నెం మాలకొండయ్యను ఆదివారం విజయవాడలో కలిసి అభినందనలు తెలియజేస్తున్న మంగళగిరి టీడీపీ నేతలు జవ్వాది కిరణ్‌చందు, పెదవడ్లపూడి సర్పంచ్ చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అన్నె చంద్రశేఖర్ తదితరులు - మంగళగిరి

## ● మాజీ బాస్‌కు వీడ్కోలు..



మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో ఆదివారం ఉదయం పదవీ విరమణ చేస్తున్న డీజీపీ నండూరి సాంబశివరావు పోలీసు దళాల నుంచి వీడ్కోలు గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం - మంగళగిరి

## ఆలయ అభివృద్ధిపై పాలకవర్గ సమావేశం

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31: తాడేపల్లిలోని విశ్వేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ దానబోయిన సుందరరావుయాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆలయంలో ప్రస్తుతం పూజారిగా పనిచేస్తున్న పుత్తూరు తాండ్రయ్య పదవీ విరమణ కావడంతో ఆయన స్థానంలో కొత్తగా తాండ్రయ్య కుమారుడు సాయిని నియమించారు. అలాగే ఆలయ అభివృద్ధికి ట్రస్టుబోర్డు సభ్యులు పలు సూచనలు చేశారు. సభ్యులు వల్లభనేని వెంకటరావు, మండవ గోపాలరావు, ఢిల్లీ రామారావు, బుర్రముక్కు వెంకటరెడ్డి, దర్శి విజయలక్ష్మి, సురేష్‌కుమార్ ఈవో కమ్మా సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా పోరాడాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చిగురుపాటి బాబురావు



సభలో ప్రసంగిస్తున్న సీపీఎం నేత బాబురావు

తాడేపల్లి, డిసెంబరు 31: రాజధానికి భూములివ్వని రైతులు, ఇచ్చి ఇబ్బందులు పడుతున్న రైతులు కలసికట్టుగా ప్రభుత్వంపై ఐక్య పోరాటాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చిగురుపాటి బాబురావు అన్నారు. మండలంలోని ఉండవల్లి రామమందిరం వద్ద భూ హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. బాబురావు మాట్లాడుతూ భూసేకరణకు భూములివ్వని రైతులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని, వారికి అండగా నిలుస్తామన్నారు. మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భూమి, భుక్తి రైతుల జన్మహక్కని, దాని కోసం పోరాటాలు చేయాల్సి రావడం నిజంగా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రైతుల పక్షాన న్యాయపోరాటం చేస్తామన్నారు. కమిటీ రాష్ట్ర కన్వీనర్ వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకే భూ సమీకరణ అని వ్యాఖ్యానించారు. రైతు సంఘం జిల్లా నేత పి.నరసింహారావు తదితరులు మాట్లాడారు. సదస్సుకు రైతు సంఘం నాయకులు కె. ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. కమిటీ నేతలు పూల పెద్దిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నేతలు జొన్నా శివశంకర్, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎం.రవి, బి.వేణుగోపాలస్వామిరెడ్డి, పాటిబండ్ల కృష్ణమూర్తి, కత్తిక రాఘవరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, దంటు బాలాజీరెడ్డి, నాగిరెడ్డి, సాంబశివరావు, న్యాయవాది నిర్మలత సీపీఎం, వైసీపీ పలు పార్టీల నేతలు, రైతులు పాల్గొన్నారు.

## ● సమాజ హితం..



యదీద్యా ఆర్గనైజేషన్ సభ్యులు డొలాస్‌నగర్ వద్ద ప్రమాదాల నివారణకు రోడ్డుకిరువైపులా ఆదివారం స్కూల్‌జోన్ బోర్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాచర్ల కుమార్, సభ్యులు ప్రసాద్, బాబురావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు. - తాడేపల్లి టౌన్

## సినిమా గైడ్

| | |
|---|---|
| గోపాలకృష్ణ | జుమాంజి |
| వెంకటేశ్వర | ఒక్క క్షణం |
| విజయ | 2కంట్రీస్ |
| అన్నపూర్ణ | ఎంసీఏ |
| ఊర్వశి | హలో.. |

## హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

**ఫోన్ నెంబర్** : 9985411231

# మౌజన్ హత్యకు ముస్లింల ఖండన



మౌజన్ హత్యను ఖండిస్తున్న ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 31: తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని నూరాని మసీదులో డిసెంబర్ 28వ తేదీన విధులు నిర్వహిస్తున్న మౌజన్‌ను హత్య చేయడం అమానుషమని, సభ్య సమాజం తలదించుకునే విధంగా మసీదులో అక్రమంగా చొరబడి నిద్రపోతున్న మౌజన్‌ను హత్య చేయడాన్ని ఖండిస్తున్నామని తాడేపల్లి మండల ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ గోరెబాబు, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ అక్బర్, తాడేపల్లి ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు నాగుల్ మీరా, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కరీంబాబు, బుడే బాబు, శ్రీనుబాషా బాబు, సలీం బాషాబాబు, అహ్మద్, పేష్ ఇమాం జలీల్, మోజెన్, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

మంగళగిరి రూరల్, డిసెంబరు 31: జనవరి 6, 7 తేదీలలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వై.గంగాధరరావు కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం మంగళగిరి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గంగాధరరావు మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించాలని సూచించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జేవీ రాఘవులు మాట్లాడారు. సమావేశానికి బి.జానారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ నాయకులు మొసలి ఫకీరయ్య, ఎం.భాగ్యరాజు, ఎల్.వెంకటేశ్వరరావు, జి.కోటేశ్వరి, డి.ప్రకాశరావు, వై.పిచ్చయ్య, ఎం.జ్యోతిబసు, వి.సాంబయ్య, ఉద్దంటి దుర్గారావు, పండల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కృత్రిమ కాలు ఏర్పాటుకు ప్రభుత్వ సాయం

మంగళగిరి, డిసెంబరు 31: పాత మంగళగిరి 24వ వార్డు చేనేత కుటుంబానికి చెందిన మోరం మల్లేశ్వరికి మధుమేహ వ్యాధి తీవ్రమై కాలు తొలగించారు. విజయవాడలోని వైద్యశాలలో చికిత్స పొందుతున్న మల్లేశ్వరి కృత్రిమ కాలు ఏర్పాటు కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంది. సీఎం సహాయ నిధి నుంచి విడుదలైన రూ.లక్షా 30 వేలకు సంబంధించిన అనుమతి పత్రాన్ని బాధితురాలు మల్లేశ్వరికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి అందించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంవీ మారుతీరావు, కౌన్సిలర్ మంద్రు రమాదేవి, రాము, బాపనయ్య, కృష్ణారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


బాధితురాలికి అనుమతి పత్రాన్ని అందిస్తున్న చిరంజీవి



## జన్మభూమిలో చురుగ్గా పాల్గొనాలి

దుగ్గిరాల, డిసెంబరు 31 : పార్టీ నేతలు, కార్యకర్తలు జన్మభూమిలో ప్రజలకు జవాబుదారులుగా పనిచేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల పార్టీ నేతలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో సమావే శం నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ ఈనెల 2 నుంచి మండల గ్రామాల్లో జన్మభూమి-మాఊరు ప్రారంభం కానుందని, పింఛన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీలో ప్రజలకు సమాధానం చెప్పే విషయంలో గ్రామ పార్టీ నేతలు, పీఏసీఎస్, నీటి సంఘాలు, ఇతర నేతలు ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టేందుకు సంసిద్ధులై ఉండాలన్నారు. సమావేశంలో అంచే మారుతీ వరప్రసాద్, మొవ్వా చంద్రశేఖరరావు, స్వతంత్ర భారతీదేవి, నిజాముద్దీన్, శంకర్‌నాయక్, ఎంవీఎల్ సుజాత తదితరులు మాట్లాడారు. తోట భూలక్ష్మి, నీటి సంఘ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, ఎంపీటీసీలు లక్ష్మీబాయి, నాదెండ్ల రాం బాబు, సర్పంచ్ చౌడవరపు నల్లమ్మ, కాబోతు దేవదాసు, చెన్నంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కళకళలాడిన అమ్మవారి ఆలయం

దుగ్గిరాల, డిసెంబరు 31: కేఆర్ కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి ఆలయం ఈ ఏడాది చివరి ఆదివారం భక్తులతో కళకళలాడింది. అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపులో పలువురు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఏడాది పొడవునా తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపా డిన అమ్మవారికి పొంగలి నైవేద్యాలు, కానుకలు సమ ర్పించి, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారు జాము నుంచి రానున్న నూతన సంవత్సర సందర్భంగా వాహనపూజలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ఈవో సూర్య ప్రకాశరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రేపటి నుంచి జన్మభూమి-మా ఊరు

దుగ్గిరాల, డిసెంబరు 31: మండల గ్రామాల్లో ఈనెల 2వ తేదీ నుంచి జన్మభూమి-మాఊరు షెడ్యూల్‌ను ఎంపీడీవో పి.మాధురి తెలియజే శారు. రెండు బృందాలుగా నిర్వహిస్తారని పేర్కొ న్నారు. 2న ఉదయం 10 గంటలకు పెద కొండూ రు, గొడవర్రు, 3న వీర్లపాలెం, శృంగార పురం, 4న పేరుకల పూడి, చింతలపూడి, 5న చినపాలెం, మోరంపూడి, 6న చిలువూరు, 7న తుమ్మపూడి, పెనుమూలి, 8న పెదపాలెం, చుక్కపల్లి వారి పాలెం తదితర గ్రామాల్లో జరుగుతాయి.






# జీపు, వ్యాను ఢీ: ముగ్గురి మృతి

- అడిగొప్పల వద్ద దుర్ఘటన
- ఎనిమిది మందికి గాయాలు
- నలుగురి పరిస్థితి విషమం



సయ్యద్ మస్తాన్ వలి, పిట్టా మంగమ్మ మృతదేహాలు


గుర్తుతెలియని మహిళ మృతదేహం


తీవ్రంగా గాయపడిన మహిళ



సంఘటన స్థలిలో ధ్వంసమైన కోళ్లఫారం వ్యాను, జీపు

అడిగొప్పల (దుర్గి), డిసెంబరు 31: జీపు, కోళ్లఫారం వ్యాను ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ఎనిమిది మంది తీవ్ర గాయపడగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. దుర్గి మండలం అడిగొప్పల వద్ద ఆదివారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి:

కారంపూడికి చెందిన సయ్యద్ మస్తాన్ వలి ప్రతి నిత్యం కారంపూడి-మాచర్ల మార్గంలో కమాండర్ జీపు నడుపుతుంటాడు. ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కారంపూడి నుంచి ప్రయాణికులతో మాచర్ల బయలుదేరాడు. అడిగొప్పల ఎర్రవాగు బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన కోళ్లఫారం వ్యాను, జీపు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో జీపు డ్రైవర్ మస్తాన్‌వలి (48) సీటు నుంచి రోడ్డుపైకి ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కాకిరాల గ్రామానికి చెందిన పిట్టా మంగమ్మ (70)తో పాటు మరో గుర్తు తెలియని మహిళ (60) జీపులోనే ఇరుక్కుపోయి చనిపోయారు. మాచవరం మండలం వేమవరం గ్రామానికి చెందిన పొదిలి గురులక్ష్మి, సైదమ్మ, మంగమ్మ తీవ్రంగా గాయపడ్డారు. దుర్గిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి బయలుదేరిన వీరు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. అడిగొప్పలకు చెందిన ఆవుల పున్నయ్య కూడా ఇదే విధంగా గాయాలపాలయ్యాడు. ఈ నలుగురినీ 108 అంబులెన్స్‌లో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు పంపారు. ఈ సంఘటనలో మాచర్ల పట్టణం 1వ వార్డుకు చెందిన కొప్పాకుల మల్లీశ్వరి, పంకనాల పద్మ గాయపడి మాచర్లలోనే చికిత్స తీసుకుంటున్నారు. వీరిద్దరు ఊరూరా తిరుగుతూ గిన్నెలు, జల్లెల్లు తదితర గృహోప సామగ్రి అమ్ముకొని జీవిస్తుంటారు. అడిగొప్పలకు చెందిన షేక్ సైదా కూడా గాయపడి మాచర్లలోనే చికిత్స పొందుతున్నాడు. కారంపూడి మండలం ఒప్పిచర్లలో కోళ్లఫారం వ్యానుకు డ్రైవర్‌గా పనిచేస్తున్న అజయ్ కోళ్లను మాచర్ల తదితర ప్రాంతాలకు దిగుమతి చేస్తూ వస్తూ ఈ ప్రమాదానికి గురయ్యాడు. అతడ్ని బంధువులు ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లినట్లు సమాచారం. గురజాల డీఎస్పీ ప్రసాద్, దుర్గి ఎస్‌ఐ సుబ్బానాయుడుతో ప్రమాద స్థలిని పరిశీలించారు. ఎస్‌ఐ సుబ్బానాయుడు ప్రమాద సంఘటనపై సమాచారం అందుకోగానే స్పందించారు. సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి జీపులో ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేస్తున్న క్షతగాత్రులను బయటకు లాగి సకాలంలో చికిత్స అందేలా కృషి చేసి కొందరి ప్రాణాలు నిలపగలిగారు.

**మాచర్లకు ఓ ట్రిప్పు వేసి వస్తానని..**

ఆసుపత్రిలో ఉన్న కుమార్తె గౌస్‌బీ వద్దకు జీపు డ్రైవర్ సయ్యద్ మస్తాన్‌వలి ఆదివారం మధ్యాహ్నం వెళ్లాల్సి ఉంది. వారం రోజుల క్రితం బైకు ప్రమాదంలో కుమార్తె గాయపడగా నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. ఆదివారం డిశ్చార్జి కావాల్సి ఉంది. మస్తాన్‌వలికి అల్లుడు ఫోన్ చేసి రమ్మన్నాడు. మాచర్లకు ఒక ట్రిప్పు వేసి వస్తాననీ, ఆసుపత్రి బిల్లు కట్టి గౌస్‌బీని తీసుకొని పోదామని సమాధానమిచ్చాడు. ఇంతలోనే రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడ్డాడు. మృతునికి భార్య బీబీ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**ప్రార్థనకు బయలుదేరి..**

ప్రార్థనకు బయలుదేరిన పిట్టా మంగమ్మ మధ్యలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లింది. కాకిరాలకు చెందిన ఆమె రెండ్రోజుల క్రితం బొల్లాపల్లి మండలం రెడ్డిపాలెంలో ఉంటున్న కుమార్తె లక్ష్మమ్మ దగ్గరకు వెళ్లింది. ఆదివారం దుర్గిలో చర్చి ప్రార్థనకు బయలుదేరిన ఆమెను మృత్యువు కబళించింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

---

సెల్ఫీ పిచ్చితో...

## కాల్వలో గల్లంతు

మాచర్ల, డిసెంబరు 31: సెల్ఫీ పిచ్చితో ఓ విద్యార్థి కాల్వలో గల్లంతయ్యాడు. ఈ సంఘటన మాచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. 13వ వార్డుకు చెందిన గుంట యశ్వంత్‌రెడ్డి (19) బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం పట్టణ శివారులోని కుడికాలువ వద్దకు తోటి స్నేహితులతో కలిసి వెళ్లాడు. కాలువ గట్టుపై నిలబడి సెల్ఫీ దిగేందుకు ప్రయత్నించాడు. అయితే ప్రమాదవశాత్తూ కాలు జారి కాలువలో పడిపోయాడు. కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కొట్టుకుపోయాడు. కుటుంబ సభ్యులు కాలువ ఒడ్డున గాలిస్తున్నారు. దీనిపై పట్టణ పోలీస్‌స్టేషన్లో ఎటువంటి కేసు నమోదు కాలేదు.

## హోంగార్డులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- సాంబిరెడ్డి మృతికి సంఘం నేతల నివాళి


హోంగార్డు మృతదేహానికి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు

గుంటూరు, డిసెంబరు 31: జిల్లాలో హోంగార్డులందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని హోంగార్డ్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. చందోలు ఎస్‌ఐ డ్రైవర్‌గా పని చేస్తున్న హోంగార్డు సాంబిరెడ్డి బాపట్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం మృతిచెందారు. ఆదివారం జరిగిన అంత్యక్రియలక అసోసియేషన్ నాయకులు శేషాచార్యులు, దానం శ్రీనివాసరావు, ప్రభాకర్, రామారావు తదితరులు హాజరై నివాళులర్పించారు. గడిచిన కొంత కాలంగా రోడ్డు ప్రమాదాల్లో హోంగార్డులు మృత్యువాత పడడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి హోంగార్డు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన, గాయపడిన హోంగార్డుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సాంబిరెడ్డి 2003లో హోంగార్డుగా చేరారన్నారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సాంబిరెడ్డి కుటుంబాన్ని ఏఆర్ ఎస్‌ఐ రెడ్డి, ఎన్‌సీవో సాంబశివరావు, మర్రి శ్రీనివాసరావు తదితరులు పరామర్శించి భౌతిక కాయానికి నివాళులర్పించారు.

## అప్పులబాధతో చినగార్లపాడు రైతు ఆత్మహత్య

చినగార్లపాడు (కారంపూడి), డిసెంబరు 31: చినగార్లపాడు గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి నర్సిరెడ్డి (48) పొలంలో శనివారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది వేసిన పంటకు నష్టం రాగా ఈ ఏడాది మళ్లీ మూడెకరాల్లో పత్తి, రెండున్నర ఎకరాల్లో మిర్చి సాగు చేశాడు. ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న నర్సిరెడ్డి ప్రతి రోజూ అప్పులు తీర్చగలమా అనే బాధతో కుంగిపోతున్నాడు. పొలానికి పురుగు మందు కొట్టి వస్తానని చెప్పి శనివారం సాయంత్రం వెళ్లిన నర్సిరెడ్డి రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలానికి వెళ్లి వెతికారు. పత్తి పొలంలో అతడి మృతదేహం కనపడింది. పురుగుమందు డబ్బా పక్కనే ఉండడంతో పురుగు మందు తాగి ఉంటాడని నిర్ధారణకు వచ్చారు. అయితే దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్, రెవెన్యూ కార్యాలయంలో ఎటువంటి ఫిర్యాదు అందలేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదివారం ఉదయం చినగార్లపాడు వచ్చి నర్సిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. కుటుంబాన్ని ఆదుకుంటానని, అధైర్య పడొద్దని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదని ఆరోపించారు. మృతుడు నర్సిరెడ్డికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## కారు ఢీకొని మేరికపూడి రైతు దుర్మరణం


మస్తాన్‌రెడ్డి మృతదేహం

సాతులూరు(నాదెండ్ల), డిసెంబరు 31: మండలంలోని సాతులూరు గ్రామ పరిధిలోగల కర్నూలు - గుంటూరు రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిరంగిపురం మండలం మేరికపూడి గ్రామానికి చెందిన రైతు చేవూరి మస్తాన్‌రెడ్డి(39) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మస్తాన్‌రెడ్డి మోటారు బైకుపై నరసరావుపేట నుంచి మేరికపూడి వెళుతుండగా సాతులూరు సబ్‌స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని కారు వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నాదెండ్ల ఎస్‌ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెదవడ్లపూడి బాబా ఆలయంలో డీజీపీ ప్రత్యేక పూజలు


నూతన డీజీపీ మాలకొండయ్యకు బాబా జ్ఞాపికను అందజేస్తున్న పాతూరి నాగభూషణం

మంగళగిరి రూరల్, డిసెంబరు 31: మంగళగిరి మండలంలోని పెదవడ్లపూడిసాయిబాబా ఆలయంలో నూతన డీజీపీ ఎం. మాలకొండయ్య ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం మాలకొండయ్యకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాబా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం నాగభూషణం శాలువాతో ఆయనను సత్కరించి బాబా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏళ్ల ప్రవీణ్, రాష్ట్ర గ్రామ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వైవీడీ ప్రసాద్, అన్నె శరత్, జవ్వాది సుబ్బారావు, చల్లపల్లి కిరణ్, వల్లూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి


సురేష్ (ఫైల్‌ఫొటో)

చేబ్రోలు, డిసెంబరు 31: లారీ ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చేబ్రోలు జీబీసీ రోడ్డుపై సూర్యదేవర నరసయ్య జూనియర్ కళాశాల సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... చేబ్రోలు మండలం చీలిపాలెంకు చెందిన కొండేపాటి సురేష్ (28) గుంటూరు నుంచి పొన్నూరు వైపు వెళ్తున్న టిప్పర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఉంది. లారీని అదుపులోకి తీసుకుని ఎస్సై వి.బాబూరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం దుకాణాలపై 42 కేసులు

గుంటూరు (కార్పొరేషన్), డిసెంబరు 31: జిల్లాలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో 42 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ డి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలో 25 టీమ్‌లను ఏర్పాటు చేసి బార్‌లు, రెస్టారెంట్లలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. అకౌంట్లు సక్రమంగా లేకపోవడం, నౌకరీ నామా లేకపోవడం, మద్యం షాపుల నిర్వహణలో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యాంగా షాపులు తెరిచి ఉండడంపై మొత్తం 42 కేసులు నమోదు చేసినట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. తెనాలి డివిజన్‌లో 15, గుంటూరు డివిజన్‌లో 8, నరసరావుపేట డివిజన్‌లో 15 చొప్పున మొత్తం 42 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.





వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

# నేటి నుంచి.. పుస్తక సంరంభం

- విజయవాడ స్వరాజ్య మైదాన్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు
- హాజరుకానున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి
- 50లక్షల మంది పుస్తక ప్రియులు వస్తారని అంచనా

విజయవాడ, డిసెంబరు 31, (ఆంధ్రజ్యోతి): పుస్తక ప్రియుల సంబరాల ఆరంభ ఘడియలు వచ్చేశాయి. విజయవాడలోని స్వరాజ్య మైదాన్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సంబరాలను ప్రారంభిస్తారు. మొత్తం 300 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వాటిలో పదింటిని పిల్లలకు కేటాయించారు. ఎన్టీఆర్ ట్రస్ట్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ (వీబీఎఫ్‌సీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సంబరాలకు సుమారు 50లక్షల మంది పుస్తక ప్రియులు హాజరవుతారని అంచనా. 11వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఉంటుంది. 2017 జనవరి నుంచి నవ్యాంధ్ర పుస్తక సంబరాల పేరిటన పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఒక్క విజయవాడలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంబరాలు నిర్వహించాలని ఎన్టీఆర్ ట్రస్ట్, వీబీఎఫ్‌సీ భావించాయి. 2017లో రాష్ట్రంలో ఏడు చోట్ల ఈ పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మొత్తం 13చోట్ల ఈ సంబరాలు నిర్వహించాలని భావిస్తున్నామని నిర్వహణ కమిటీ సమన్వయకర్త విజయ్‌కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో విష్ణువర్ధన్ ఆదివారం విలేకరులకు చెప్పారు. మున్సిపాలిటీల్లోనూ చిన్నచిన్న పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారలు సాహితీ కార్యక్రమాల వివరాలు..

**● 2న తెలుగు భాష వికాసంపై..**

తెలుగుభాష వికాసంపై రెండో తేదీన జరిగే సదస్సులో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కీలకోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథిగా సామల రమేష్‌బాబు హాజరవుతారు. తెలుగు భాష వికాసానికి మీడియా, జర్నలిజం చేయూత, తెలుగు భాష వికాసంలో సాహిత్యం పాత్ర, గ్రంథాలయ పునరుద్ధరణ - ఆవశ్యకత, తెలుగుభాష - శాసన సాహిత్యం, పొరుగు తెలుగు, పాఠ్యాంశాల్లో తెలుగు, తెలుగు భాషా వికాసంలో పుస్తక ప్రచురణ పాత్ర అనే అంశాలపై చర్చ ఉంటుంది.

**● 3న సాహితీ సృజనలో స్త్రీలు**

సాహితీ సృజనలో స్త్రీలు అనే అంశంపై ప్రముఖ రచయిత్రి ఓల్గా కీలకోపన్యాసం చేస్తారు. దీనికి గౌరవ అతిథిగా పి.సత్యవతి హాజరవుతారు. ఉద్యమ సాహిత్యం - స్త్రీలు, అస్తిత్వవాద సాహిత్య సృజనలో స్త్రీలు, కవిత్వ రచనలో స్త్రీలు, నవలారచన - స్త్రీలు అనే అంశాలపై చర్చాగోష్టి సాగుతుంది.

**● 4న పుస్తక ప్రియుల పాదయాత్ర**

నాలుగో తేదీన ప్రెస్‌క్లబ్ నుంచి పుస్తక మహోత్సవ ప్రాంగణం వరకు పుస్తక ప్రియుల పాదయాత్ర జరుగుతుంది. ఈ పాదయాత్రకు ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ పాదయాత్రను ప్రారంభిస్తారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ పాదయాత్రకు నేతృత్వం వహిస్తారు.

**● 5న తెలుగు కథ**

తెలుగు కథ అంశంపై మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం ఉంటుంది. గౌరవఅతిథిగా కొలకలూరి ఇనాక్ హాజరవుతారు. తెలుగుకథ - మారుతున్న స్వరం, కథానిర్మాణంలో నూతన ధోరణులు, ప్రయోగాలు, సామాజికాంశాల ప్రతిఫలనం తెలుగు కథ, కథాసంకలనాలు - తీరుతెన్నులు, గ్రామీణ నేపథ్యం - కథ అంశాలపై చర్చ సాగుతుంది.

**● 6న నవ్వుల పందిరి**

తెలుగు సాహిత్యంలో హాస్యం అనే అంశంపై పన్నాల సుబ్రహ్మణ్యభట్టు కీలకోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథిగా శ్రీరమణ హాజరవుతారు. పానుగంటికి ముందే, నెమ్మది, దూకుడు, ఓ తమాషా జంట, మౌనం కూడా ముప్పే, ముట్టుకుంటే మట్టే, పేషెంట్ ఓ బ్రహ్మపదార్థం, కాదేదీ పచ్చడి కనర్థం, కొనకరాని కొయ్య, స్త్రీవాది భర్త - పురుషవాది భార్య, సర్వే మంత్రం.. ప్రసంగాలు

**● 7న నవల - విమర్శ**

నేటి నవల - విమర్శ, తీరుతెన్నులు అనే అంశంపై తెలకపల్లి రవి కీలకోపన్యాసం ఉంటుంది. కడియాల రామమోహన్‌రాయ్ గౌరవ అతిథిగా హాజరవుతారు. నవలారచనకు మూలాధారం, చరిత్ర - నవల, కొరవడుతున్న సాహిత్య విమర్శ - కారణాలు, సాహిత్య విమర్శ - దృక్పథాలు, ప్రాచీన సాహిత్య అధ్యయనం - నూతన దృక్పథంపై ప్రసంగాలు ఉంటాయి.

**● 8న తెలుగు సాహిత్యంలో యువ స్వరాలు**

తెలుగు సాహిత్యంలో యువస్వరాలు అనే అంశంపై అరిపిరాల సత్యప్రసాద్ నిర్వహణలో చర్చాగోష్టి ఉంటుంది. 'నేను - నా సృజన' అనే అంశంపై యువసాహితీ పురస్కార గ్రహీతలు వేంపల్లె గంగాధర్, వేంపల్లె షరీఫ్, చైతన్య పింగళి, పసునూరి రవీందర్, అప్పిరెడ్డి హరనాథరెడ్డి, మంత్రి కృష్ణమోహన్, మెర్సీ మార్గరెట్, అపర్ణ తోట, మానస ఎండ్లూరి, పాయల మురళీకృష్ణ ప్రసంగిస్తారు.

**● 9న కవిత్వం**

తెలుగు కవిత్వంపై డాక్టర్ పాపినేని శివశంకర్ కీలకోపన్యాసం చేస్తారు. గౌరవఅతిథిగా దేవీప్రియ హాజరవుతారు. మారుతున్న శిల్పం, కవిత్వంలో సామాజికాంశాలు, కవిత్వంలో మానవ సంబంధాలు, మట్టివాసనలు అనే అంశాలపై ప్రసంగాలు. అనంతరం కె.శివారెడ్డి అధ్యక్షతన జరిగే కవి సమ్మేళనంలో ఎండ్లూరి సుధాకర్, కొప్పర్తి, కొండేపూడి నిర్మల, మందరపు హైమవతి, బీవీవీ ప్రసాద్, నామాడి శ్రీధర్, ప్రసాదమూర్తి, పాటిబండ్ల రజని, సిరికి స్వామినాయుడు, అనిల్ డాని, బాలసుధాకరమౌళి, నరేష్, కట్టా సిద్ధార్థ, నన్నపనేని రవి, ర్యాలి శ్రీనివాస్, ఈతకోట సుబ్బారావు, పెరుగు రామకృష్ణ, పరపట్ట సత్యనారాయణ పాల్గొంటారు.

**● 10న తెలుగువారికే ప్రత్యేకం**

తెలుగు వారికే ప్రత్యేకమైన ప్రక్రియలు అనే అంశంపై డాక్టర్ గుమ్మా సాంబశివరావు కీలకోపన్యాసం చేస్తారు. గుమ్మడి గోపాలకృష్ణ గౌరవ అతిథిగా హాజరవుతారు. అనంతరం పద్యనాటకం, అవధానం, వేమన పద్యాలు, అన్నమయ్య పదాలు, శ్రీనాథ చాటువులు, జావళీలు, ఆహారం - సంస్కృతి అనే అంశాలపై చర్చాగోష్టి ఉంటుంది. ఇవి కాకుండా ప్రతి రోజూ సీవీ సాహిత్య వేదికపై అనేక అంశాలపై సదస్సులు, పుస్తకావిష్కరణలు, పుస్తక పరిచయ సభలు ఉంటాయి. ప్రతిభ వేదికపై విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

### దుర్గగుడిలో 1,100 కిలోల వెండి

# వేలానికి రంగం సిద్ధం

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో వెండి అమ్మకానికి రంగం సిద్ధమైంది. అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండి, బంగారు అభరణాలను నగదుగా మార్చేందుకు వేలం నిర్వహించాల్సిందిగా ఇటీవల దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల కార్యనిర్వహణ అధికారులు వారి పరిధిలో వేలం నిర్వహణకు చర్యలు తీసుకోవాల్సిందిగా కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమేరకు శనివారం జరిగిన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సమావేశంలో గతంలో కరిగించి బ్యాంకు లాకర్లలో భద్రపరచిన వెండి కడ్డీలను వేలం వేయడానికి ఆమోదం తెలిపారు. సేకరించిన సమాచారం మేరకు ఇప్పుడు దేవస్థానం 1100 కిలోల వెండి కడ్డీలను ఆయా బ్యాంకుల లాకర్లలో ఉంచారు. వాస్తవంగా దేవస్థానంలో వివిధ వెండి వస్తువులన్నీ కలిపి రెండువేల కిలోల వరకు ఉన్నట్టు అంచనా. దీనిలో బ్యాంకు లాకర్లలో ఉంచిన వెండికడ్డీలను వేలం వేయనున్నారు. ఇపుడున్న వెండి ధర మేరకు 1100కిలోల వెండి కడ్డీలను విక్రయిస్తే సుమారు మూడు కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. అయితే ట్రస్ట్ బోర్డు సమావేశంలో పెట్టిన అజెండాలో మాత్రం వెండి ఎంత ఉందన్న వివరాలు లేవు. దేవాదాయశాఖ ఆదేశాల మేరకు వెండిని విక్రయించడానికి అనుమతి కోరుతూ అజెండా అంశంగా పెట్టారు. ఇక అమ్మవారి వద్ద ప్రస్తుతం కానుకల రూపంలో వచ్చిన పది కిలోల బంగారాన్ని కూడా బాండ్లలోకి మార్చేందుకు అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నాలుగు సంవత్సరాల క్రితం దేవస్థానం వద్ద 50 కిలోల బంగారం ఉండగా, 72 కిలోల బంగారాన్ని మింట్‌లో ఉంచారు. అలాగే 1486 కిలోల వెండి దేవస్థానం వద్ద ఉండగా, 72 కిలోల వెండిని మింట్‌లో ఉంచారు. అప్పట్నుంచి కానుక రూపేణా వచ్చిన వెండి, బంగారాన్ని ఇప్పుడు నగదుగా మార్చుకునే ప్రయత్నం జరుగుతున్నది. హంసలదీవిలో దేవస్థానం దత్తత ఆలయంగా ఉన్న రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయాన్ని శృంగేరి పీఠానికి దత్తత ఇవ్వడానికి పెట్టిన అజండాను ట్రస్ట్ బోర్డు ఆమోదించలేదు. యధాతథంగా దేవస్థాన ఆధ్వర్యంలోనే ఆలయ నిర్వహణను కొనసాగించాలని తీర్మానించారు.కాగా ప్రత్యేక శనైశ్చర స్వామి ఆలయంను దాత సహాయంతో పునర్నిర్మించేందుకు కూడా ఆమోదించారు.

## ఉప రాష్ట్రపతిని కలిసిన పాలకమండలి, ఈవో



ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడును మర్యాదపూర్వ కంగా కలిసిన దుర్గగుడిపాలక మండలి, ఈవో

ఇంద్రకీలాద్రి (వన్‌టౌన్) డిసెంబరు 31 : భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆదివారం దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం పాలకమండలి చైర్మన్ గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, మంత్రి కామినేని శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశ రాజధానిలో దుర్గామల్లేశ్వరస్మామి వార్ల దేవస్థానానికి స్థలం కేటాయింపునకు చొరవచూపాలని సూచించారు. అనంతరం దుర్గగుడిలో అభివృద్ధి కార్యక్రమాలను ఉపరాష్ట్రపతికి వివరించారు. తొలుత వెంకయ్యకు అమ్మవారి లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం బహూకరించారు. ఉపరాష్ట్రపతిని కలిసిన వారిలో పాలకమండలి సభ్యులు మోహన్, బి.ధర్మారావు, ఎల్.దుర్గప్రసాద్, కె.సూర్యలత కుమారి, తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మికతను అద్భుతంగా చాటిన అర్ధనారీశ్వం

జానపదం.. జ్ఞానపథం



ప్రపంచంలో స్త్రీ పురుషులు సమానమనీ, ఆ యిద్దరూ చెరిసగంగా వ్యవహరించి జీవనయానం సాగిస్తేనే బతుకు బండి సవ్యంగా నడుస్తుందని యావత్ప్రపంచానికి చాటి చెప్పిన తెలుగుజానపద కళారూపం అర్ధనారీశ్వర నాట్యం. ఈ కళారూపం జానపదంలో పుట్టి, జానపదంలోనే పెరిగి, జానపదంలోనే తన అస్తిత్వాన్ని చాటి క్రమంగా సంప్రదాయంవైపు ప్రయాణించి కూడా జానపద కళగానే పరగణించబడిన ఏకైక కళారూపం ఈ అర్ధనారీశ్వర నాట్యం. సృష్టికి మూలమైన స్త్రీ, పురుష సమైకృతత్త్వాన్ని ప్రతిష్ఠిస్తూ ప్రకృతి విరుద్ధమైన సగం పురుషుడు సగం స్త్రీ గల రూపాన్ని చూపించడం విశేషం.

ఈ కళారూపం పగటివేషంగా ప్రారంభమైంది. కొన్నాళ్ల సాగినపిదప పగటివేష సంప్రదాయం నుంచి వేరై ఒక ప్రత్యేక కళగా ముందడుగేసి సంప్రదాయాన్ని (classical) జీర్ణించుకొని ప్రత్యేక కళగా రూపుదాల్చింది. ఈ యానంలో కూచిపూడి సంప్రదాయ కళాకారుల్ని ఆకర్షించింది. దానికి కారణం వారుకూడా పగటివేష కళని ఆచరించటం కావచ్చు. అయితే కూచిపూడి భాగవతులు ప్రదర్శించే అర్ధనారీశ్వర నాట్యానికి, జానపదుల సృష్టించుకున్న అర్ధనారీశ్వర నాట్యప్రదర్శనకు మౌలికభేదాలు అలాగే ఉన్నాయి. అంటే కూచిపూడి సంప్రదాయం సంపర్కంవల్ల ఈ కళారూపం మూలాన్ని కోల్పోలేదనీ, జానపద కళగానే ఇంకా మిగిలిందని చెప్పవచ్చు. ఒక్కడుగా అంటే వ్యష్టిగా సాగిన కళారూపం క్రమంగా సమష్టిగా మారి ఒక రూపకంలా రూపు దిద్దుకుంది. ఒకే వ్యక్తిలో సగం ఈశ్వరుడు, సగం పార్వతిగా కనిపించడంతోపాటు, సూత్రధారులు, బృంగీశ్వరుడు, నందీశ్వరుడు, విదూషకుడు మొదలైన పాత్రలు కూడా చేరి బహుపాత్రలు గల రూపకంగా నడుస్తుంది.

ఈ అర్ధనారీశ్వర కళారూపంలో హైందవ పౌరాణిక దృక్పథాలను, శాస్త్రీయ దృక్పథాలను అనేక విధాల దర్శించుకోవచ్చు. దేవీ భాగవత దర్శనీయాంశమైన ప్రకృతి పురుషల అభిన్నతత్త్వం ఇందులో కనిపిస్తుంది. బ్రహ్మావైవర్త పురాణంలోని గర్గ సంహిత చెబుతున్న రాధాకృష్ణ ప్రణయతత్త్వం ఇందులో ద్యోతకమవుతుంది. శివపురాణాలు చెబుతున్న శివుడు పార్వతికి అర్ధశరీరాన్నిచ్చిన కథనం, అందులోని జీవాత్మ పరమాత్మల అనురాగ సంధాన సౌందర్య దర్శనం మొదలైన అంతర్గత ఆధ్యాత్మిక భావనలతోపాటు త్రిపురాసుర సంహార గాథలో శివుడు ధరించిన పాత్రగా కూడా ఈ అర్ధనారీశ్వర రూపం గోచరిస్తుంది. ఇది శివపురాణ గాథ. ఇందులో త్రిపురాసురుడనే రాక్షసుడు స్త్రీ చేతిలోను, పురుషుని చేతిలోను చావులేకుండా వరాలు పొందాడు. శివుడు ఆ రాక్షసుని సంహరించడానికి తనలోని పురుష శక్తులకు పార్వతీదేవిలోని స్త్రీ శక్తులను ఒకచోట చేర్చి రెండు రూపాలను కూర్చి అర్ధనారీశ్వరుడై ఆ త్రిపురాసురుని సంహరించినట్లు ఈ గాథ. ఒకవిధంగా ఈ గాథ ఆధారంగానే ఈ రూపాన్ని స్వీకరించి జానపదులు ఈ కళారూపాన్ని నిర్మించుకున్నారని చెప్పవచ్చు. ఇక ఈ కళలోని శాస్త్రీయ దృక్పథాన్ని చూస్తే ఒక మనిషిలో ప్రేమ, ఆకర్షణ, అందం మొదలైన స్త్రీ సహజ ధర్మాలు, శౌర్యం, గాంభీర్యం, ధర్మం మొదలైన పురుష సహజ ధర్మాలు కలిసే ఉంటాయి. స్త్రీ, పురుషలిద్దరిలో కూడా ఈ రెండు రకాల ధర్మాలు ఉండి తీరాలని లోకంలోని ఎన్నో సంఘటనలు బుజువు చేస్తున్నాయి. గాంధీజీ వంటి వారు లోకానికి ప్రేమను పంచితే ఝాన్సీరాణివంటివారు తమ వీరత్వాన్ని చూపించారు. ఇలా ఇరు ధర్మాలు కలసిన ఒక సమగ్రమానవ రూపాన్ని సృష్టికి విరుద్ధ దిశలోనైనా సాదృశ్యం చెయ్యాలనే ఆలోచన చాలా గొప్పది.

(మిగతా భాగం వచ్చే సంచికలో)

**- డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, సెల్: 98483 61627**

# అమ్మ విలువను చెప్పిన 'సంపద'

**లక్ష మెదళ్లకు ప్రకంపనాలను కలిగించే సిరా చుక్కల అక్షరాస్త్రాలను సంధిస్తూ పెన్ను గన్నులో మాటల తూటాలను పేల్చే రచయిత వైఎస్ కృష్ణేశ్వరరావు.**

నాటకం



నవతరం రచయితలలో సుప్రసిద్ధుడైన వైఎస్ కృష్ణేశ్వరరావు పొన్నూరులో జన్మించారు. రోజూ చస్తున్న మనిషి, గొంగళి పురుగు, పక్కింట్లో పుట్టండి, సంపద, కాళ్లు కడిగిన చేతులు, గుండె చప్పుడు వంటి నాటికలను కృష్ణేశ్వరరావు రచించారు. కృష్ణేశ్వరరావు రచించిన సంపద నాటిక పరిషత్ ప్రస్థానంలో సంచలనాలను సృష్టించింది. అమ్మంటే పుట్టుక, అమ్మంటే శాస్త్రం, అమ్మంటే జ్ఞానం, అమ్మంటే మమతల బంధం, అమ్మను మరచిపోవడమంటే మన అస్థిత్వాన్ని మనం మరచిపోవడమే. సంపద అమెరికాలోనో, మరో దేశంలోనో ఉండదు. ఒక జాతి సంపద ఆ జాతి మనుషులది. మనుషుల మధ్య ఉండే మానవ సంబంధాలే ఆ జాతికి ఉన్న గొప్ప సంపద. ముసలితనం మనిషికి శాపం కాకూడదు. అది ప్రకృతిబద్ధంగా జరిగే పరిణామం. దానిని మనం గౌరవించాలంటూ వృద్ధాప్యంలో ఉన్నవారిని కన్నబిడ్డలు, నిరాదరణకు గురిచేస్తున్న తీరును అద్భుతంగా వివరించిన నాటిక సంపద. వృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలనే సందేశంతో, మాతృమూర్తి ఔన్నత్యాన్ని చాటిచెప్పిన ఈ నాటిక ప్రేక్షకులను కదిలించింది. రసఝురి పొన్నూరు సంస్థ కృష్ణేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించి వందలాది బహుమతులను పొందింది. ఈ నాటికలో కృష్ణేశ్వరరావుతోపాటు సీతాలత, పురుషోత్తం, భార్గవి, పూర్ణా సత్యం తదితరులు నటించారు.

**- డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, 9848 351517**

# లలిత గంధర్వహేల శ్రీమతి శశిబాల

గుంటూరు మహిళలు



లలిత గంధర్వగానంతో, మధురగీత రచనలతో సంగీత ప్రియులచేత ప్రశంసలందుకున్న రచయిత్రి శ్రీమతి చేబ్రోలు శశిబాల. 1960 జూన్ 16న గుంటూరులో జన్మించారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాల తెలుగు శాఖాధ్యక్షురాలిగా పనిచేసిన కీర్తిశేషులు మారేమళ్ల నాగేశ్వరరావు, వాయులీన విద్వాంసురాలు శ్రీమతి లక్ష్మి దంపతులు తల్లిదండ్రులు. చిరుప్రాయంలోనే పురాణ పఠనం, చిత్రలేఖనం, గానం వంటి లలిత కళలపై మక్కువ పెంచుకున్నారు. మూడు లలిత గీత సంకలనాలు, రెండు నవలలు, పెక్కు కథలు, అసంఖ్యాకంగా కవితలు వీరి కలం నుంచి జాలువారాయి. లలిత భావగీతాలు మూడు సీడీలుగా వెలువడినాయి. ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం 'పాటల పల్లకి' కార్యక్రమంలో వీరి లలిత గీతవాణి తరచుగా వినిపిస్తుంది. హైదరాబాదులోని ఘంటసాల సంగీత కళాశాలలో అధి కారిక లలిత గీత రచయిత్రిగా గౌరవం పొందారు. 'లలితగీత బాల'గా మన్ననలందుకున్నారు. అమెరికా ఖండంలోని హ్యూస్టన్ నగరంలో 'నెలనెలా వెన్నెల' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సంగీతపై పలు ప్రసంగాలు చేశారు. 'లలిత గంధర్వహేల-శశిబాల', లలిత గీత మాధురి పేర్లతో లలిత సంగీత కార్యక్రమాలను నిర్వహించారు. గిడుగు రామమూర్తి స్మారక పురస్కారం, జాబిలి పురస్కారం, ప్రజ్ఞా పురస్కారం అందుకున్నారు. జాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి 'ఉమెన్ ఫర్ ది ఇయర్' పురస్కారం, అంతర్జాతీయ వాసవీ మహిళా సమాఖ్యవారి సాహిత్య పురస్కారం వీరి ప్రతిభకు తార్కాణాలు. ఆచార్య సి నారాయణరెడ్డి, డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వంటి ప్రముఖుల నుంచి సత్కారాలు పొందారు.

**-డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి, 93941 13848**

# పెన్నూ, గన్ను పట్టిన పోరాట కవి తిరునగరి

గుంటూరు కవులు

ఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే నిత్యకృత్యంగా నిరాడంబర జీవితాన్ని కొనసాగించిన తిరునగరి రామాంజనేయులు గుంటూరుజిల్లా పల్నాడు ప్రాంతంలోని పిన్నెల్లి గ్రామంలో 1922లో సాతాని కులస్థుల ఇంటిలో జన్మించారు. తల్లిదండ్రులు రామతులశమ్మ, సమ్మయ్య. 12 ఏళ్ల వయసులోనే భక్తి పాట రచించారు. కుటుంబమంతా దుగ్గిరాల దగ్గరలోని మంచికలపూడికి మకాం మార్చింది. ఈయన మేనమామ తోడ్పాటుతో గుడిలో పూజాదికాలు చేయడం, గ్రామ యువకులతో కలసి నాటకాలు వేయడం ఆరంభించారు. 'శంబుకవధ' నాటకాన్ని చదివి హేతువాద దృక్పథాన్ని అలవర్చుకున్నారు. కమ్యూనిస్టు మి త్రుల పరిచయాలతో పుస్తక పఠనం అలవర్చుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా అరెస్టయి పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాడు. కొడుకు బాగు కోసమని తండ్రి తిరునగరిని అత్తగారి ఊరు చిలుకూరుకు పంపించారు. తెలంగాణ ప్రాంతంలో అధికారులు ప్రజలను పెట్టే బాధలు గమనించాడు. ఆంధ్రమహా సభలో సభ్యుడిగా చేరాడు. కోదాడ ఫిర్కాలో ఆర్గనైజరయ్యాడు. ప్రజా ఉద్యమ వ్యాప్తికి కళారూపాలను ప్రదర్శిస్తూ తెలంగాణ ఉద్యమ కాలంలో తిరునగరి ప్రసిద్ధుడయ్యాడు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించాక తిరునగరికి నల్గొండజిల్లా వైజ్ఞానిక విభాగ విస్తరణ కార్యక్రమాలు అప్పగించారు. పెన్నుతోపాటు గన్నుపట్టి గడీలమీద సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. మారుపేర్లతో పాటలు, కథలు రాసి మీజాన్ పత్రికకు పంపేవాడు. విజయవాడలో ప్రజా నాట్యమండలి శిక్షణ తరగతులకు హాజరై మెళకువలు నేర్చుకున్నాడు. మిలటరీ రాక్షస కృత్యాలను 'నైజాం సర్కారురా..ఓరన్న నాజీలమించిందిరా' అనే పాటలో వర్ణించాడు. పలు రచనలు చేశాడు. నైజాం సర్కారు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించటంతో అజ్ఞాతంగా జీవితాన్ని గడుపుతూ తోటి గెరిల్లాల అభిమానం పొందాడు. మిలటరీ దాడులు, పోలీసు కాల్పులు తప్పించుకొని తెనాలి చేరాడు. చివరిగా మాచర్లలో ఉంటూ కమ్యూనిస్టు పార్టీకి సేవలందిస్తూ అభ్యుదయ సాహిత్యాన్ని సృజిస్తూ పులుపుల వెంకట శివయ్య అవార్డు స్వీకరించారు. 2008 మార్చి 13న మృతి చెందారు.

**శెలవా శ్రీఆంజనేయ .. శెలవా వీరాంజనేయా**
**శెలవు నొసంగుమయా..శ్రీఅంజనీదేవి తనయా'**

తొలిరోజుల్లో తిరునగరి రచించిన ఈ భజన గీతం పిన్నెల్లి గ్రామంలో ఆంజనేయస్వామి గుడిలో భక్తులు ఇప్పటికీ పాడుతున్నారు.

**-డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు, 9393015584**

## గ్రంథ సమీక్షకు ఆహ్వానం



జిల్లాకు సంబంధించిన రచయితల గ్రంథాల సమీక్షకు ఆంధ్రజ్యోతి శ్రీకారం చుట్టింది. దీనికిగాను రచయితలు చేయవలసిందల్లా వారి ప్రచురితమైన రచనకు సంబంధించి రెండు కాపీలను దిగువ చిరునా మాకు పంపాలి. రచనలు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక ఇతివృత్తాలతో కూడి ఉండాలి. సమీక్షకు సంబంధించిన గ్రంథాల ఎంపికలో తుది నిర్ణయం ఆంధ్రజ్యోతిదే. తమ రచనలను పంపవలసిన చిరునామా :

ఎడిషన్ ఇన్‌చార్జి, ఆంధ్రజ్యోతి కార్యాలయం, రఘుమాన్షన్ బిల్డింగ్స్, ఫస్ట్ ఫ్లోర్, బ్రాడీపేట 4వ లైన్, గుంటూరు.

## నానీలు

◆ చీకటిని
చీదరించుకోకు
"శశి" అందానికి
ఆలంబన అదేగా..!
....
దమ్ముకు ధైర్యానికి
ప్రతీక
బండరాయిని
చీల్చుకొచ్చిందీ చెట్టు

-సోమేపల్లి వెంకట సుబ్బయ్య

## గ్రంథ సమీక్ష

### 'గుంటూరు నరస భూపతి'

'బ్రతుకు సర్వము సాహసోద్భాసితముగ
పూర్ణపురుషుండు వెలిగె కర్పూరపముట్లు
దేశసేవ కంకితమయి ధీరవరుడు'

గుంటూరు నడిబొడ్డులో గాంధీపార్కును ఏర్పాటు చేసింది ఎవరు ? ఆంగ్ల ప్రభుత్వాన్ని ధిక్కరించి భారతదేశంలో మొదటిసారిగా మునిసిపల్ ఆఫీసుపై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించింది ఎవరు ? గుంటూరులో హైకోర్టు ఏర్పాటు చేయాలని అవిశ్రాంతంగా పోరాటం చేసింది ఎవరు ? ఆంధ్ర రాష్ట్రానికి తొలి తాత్కాలిక స్పీకర్ ఎవరు ? గుంటూరు ఓవర్ బ్రిడ్జిని నిర్మించింది ఎవరు ? ఇన్ని ప్రశ్నలకు ఒక్కటే సమాధానం గుంటూరు కేసరి అని పెద్దలచే పిలిపించుకున్న నడింపల్లి నరసింహారావు. టంగుటూరి ప్రకాశం, ఉన్నవ లక్ష్మీనారాయణ, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మొదటి స్వాతంత్ర్య సమర వీరులతోపాటు గుంటూరు రాజకీయాలను మలుపుతిప్పిన అపర చాణక్యుడు నడింపల్లి. ఈవిషయాలన్నీ ఆధునిక గుంటూరువాసులకు బహుశా తెలియని సంగతులనే భావనతో వారి జీవిత చరిత్రను సంగ్రహంగా, ఉత్తేజం కలిగేటట్లు రచించారు రావి నూతల శ్రీరాములు.

రావినూతల శ్రీరాములు జీవిత చరిత్రలు రాయడంలో నేర్పరి. చక్కని భాషతో, నుడికారంతో చదువరులకు ఆసక్తి తగ్గకుండా రాయడం వారి రచనా లక్షణం. ఆ లక్షణాలన్నీ ఈ పుస్తకంలో అడుగడుగునా కనిపిస్తాయి. ఈ పుస్తకాన్ని చదివితే నడింపల్లి పోరాట పటిమ, ఉత్తమ వ్యక్తిత్వం, కార్యచాతుర్యం, వాక్కులలో చమత్కారం, సేవాతత్పరత మొదలైన ఉత్తమ గుణాలన్నీ తెలుస్తాయి. గుంటూరువాసులు తప్పక చదవవలసిన పుస్తకమిది.

**(గుంటూరు నరస భూపతి)**, రచన : రావినూతల శ్రీరాములు, పుటలు: 46, వెల రూ.50 ప్రతులకు: సెల్ నం. 9440264860లో నడింపల్లి గురుదత్‌గారిని సంప్రదించవచ్చు.

**- డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 9849799711**

## సాహితీ క్విజ్

1. 'అమృత హృదయం' కవితా సంపుటి రచయిత్రి ఎవరు ?
2. 'ఎక్కట్లు' కవి ఎవరు?
3. 'నీతిమంజరి'ని రచించిన కవి ఎవరు ?
4. 'కుంకుడుకాయ' కవితా సంపుటి కవి ఎవరు ?
4. 'నా తెలుగు మాంచాల' గేయ కావ్య కవయిత్రి ఎవరు ?

**జవాబులు :**

1 ఏవీకే సుజాత
2 తుమ్మల సీతారామమూర్తి
3 ఏటుకూరి వేంకట నరసయ్య
4 రావి రంగారావు
5 ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ

నిర్వహణ : డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 9849799711

# ఉత్తమ ప్రదర్శనగా శ్రీకారం నాటిక

## ముగిసిన రాష్ట్ర స్థాయి నాటికల పోటీలు



ప్రథమ బహుమతి అందజేస్తున్న ముప్పాళ్ల, పెండేల

తెనాలి అర్బన్, డిసెంబరు 31 : కొలకలూరు సాయి ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించిన శ్రీకారం నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా విశాఖ పట్నం చైతన్య కళా స్రవంతి కళాకారులు ప్రదర్శించిన నాన్నా నువ్వొస్తున్నావా నాటిక బహుమతి పొందింది. ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన పోటీలలో 9 నాటికలు బహుమతులకు పోటీ పడ్డాయి. న్యాయ నిర్ణేతలుగా గురుప్రసాద్, బలరామమూర్తి, పోలేశెట్టి రాజారావులు వ్యవహరించారు. ఆదివారం రాత్రి పోటీల విజేతల వివరాలను ప్రకటించారు. హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ నిర్వహించిన తలుగు నాటికకు జ్యూరి అవార్డు అందజేశారు. ఉత్తమ నటునిగా గోపరాజు రమణ, ఉత్తమ నటిగా లహరి, ఉత్తమ సహాయ నటునిగా బాలాజీనాయక్, ఉత్తమ సహాయ నటిగా ప్రభావతి, క్యారెక్టర్ ఆర్టిస్టు సాంబశివరావు, హాస్యనటునిగా మనోరంజన్, ప్రతి నాయకునిగా సత్యనారాయణ, రచయితగా స్నిగ్ధ, ఆహార్యంకు థామస్, రంగాలంకరణలో బాబురావు, ఉత్తమ సంగీతం అందించిన సాంబశివరావులకు అవార్డులు అందజేశారు. ఆయా నాటికల్లో పాత్రలు పోషించి మెప్పించిన శివప్రసాద్, రాధాకృష్ణ, సుబ్బారావు, ప్రసన్న, నాగేశ్వరరావులకు జ్యూరి అవార్డులు అందించారు. ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెనాలి చరిత్ర మసక బారకుండా కళలను కాపాడుతున్న వారిని ప్రోత్సహించాలన్నారు. రూ.8 కోట్ల వ్యయంతో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కళాక్షేత్రం నిర్మించడంతో పాటు కళా ప్రదర్శనలకు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, సెన్సార్ బోర్డు దిలీప్‌రాజా, ఆరాధ్యుల వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు సౌపాటి కిరణ్, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్ పర్సన్ కావేటి సామ్రాజ్యం కౌన్సిలర్ అన్నం మల్లేశ్వరి ప్రసంగించారు. కళా పరిషత్ అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, కన్వీనర్ షేక్ జానీబాషా, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణశెట్టి, పద్మజా ప్రభాకర్, సుబ్బారావు, వెంకట్ పర్యవేక్షించారు.

### అలరించిన నాటికలు

చివరి రోజు ప్రదర్శించిన రెండు నాటికలు ప్రేక్షకులను అలరించాయి. బోరెవాలలను ముస్లింలు తక్కువగా చూస్తున్నారని కుల మతాలకు అతీతంగా సమాజం మారాలనే సందేశాన్ని తలుగు నాటిక చాటి చెప్పింది. అమరావతి థియేటర్ ఆర్టిస్టు అసోసియేషన్ ప్రత్యేక ప్రదర్శనగా జీవనవేదం నాటికను తెనాలి కళాకారులు ప్రదర్శించారు. మూఢనమ్మకాలను పాటిస్తూ నేటి సమాజం పడుతున్న ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు చూపారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

• నన్నపనేని రాజకుమారి



సభలో ప్రసంగిస్తున్న మహిళా కమిషన చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి

గుంటూరు(సాంస్కృతికం) డిసెంబరు 31: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా కమిషన చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి తెలిపారు. స్థానిక కొత్తపేట డీఎస్ కల్యాణ మండపంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనితా జాగృతి అధ్యక్షురాలు కొప్పురావూరి రజని ఆధ్వర్యంలో నూతన సంవత్సర, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మిస్ దేవసేన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నన్నపనేని మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం పెంపొందించి తద్వారా సమాజ సేవ చేయాలని తెలిపారు. గుంటూరు నగర కమిషనర్ చల్లా అనురాధ మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ స్త్రీకి సముచిత ప్రాధాన్యత కల్పించుకుని అందరికీ దీటుగా నిలబడిన ధీశాలి నేటి వనిత అన్నారు. నగర పరిశుభ్రతకు మహిళలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి శోభామంజరి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయమ్మ తదితరులు పాల్గొని మిస్ దేవసేనగా ఎన్నికైన ప్రియను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డోగిపర్తి సుజాత,రమాదేవి, షర్మిల, కల్యాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# జీజీహెచ్.. కొత్తగా

- ప్రభుత్వాస్పత్రికి సమగ్ర మాస్టర్‌ప్లాన్
- సీఆర్‌డీఏకి ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ శశిధర్
- దశలవారీగా పాత భవనాలు కూల్చి కొత్తవి నిర్మాణం
- గాంధీ ఆస్పత్రి తరహాలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్?

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఒక సమగ్రమైన మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జీజీహెచ్ నిర్మాణం జరిగిన దశాబ్దాలు గడిచిపోవడంతో ఇప్పటి అవసరాలకు తగిన రీతిలో డిజైన్ చేయాలని భావిస్తోన్నది. ఆస్పత్రిలో కొన్ని భవనాలు నిర్మాణం జరిగి ఇంచుమించు శతాబ్దం పూర్తి కావస్తుండటంతో వాటిని కూల్చివేసి కొత్త భవనాలను నిర్మించేందుకు నిర్ణయం తీసుకొన్నది. ఈ మేరకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీఆర్‌డీఏ)కు మాస్టర్‌ప్లాన్ రూపొందించి ఇచ్చే బాధ్యతలను కేటాయించింది. మాస్టర్ ప్లాన్ వచ్చిన తర్వాత నూతన భవనాల విషయంలో నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. బ్రిటీష్ పరిపాలన సమయంలోనే ప్రభుత్వాసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. 1920 నుంచే ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నది. అధికారికంగా 1946లో రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడం ప్రారంభించింది. అప్పట్లో కోస్తా ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లోనే విశాలమైన ఆస్పత్రిగా గుర్తింపు పొందింది. ఎన్నో క్లిష్టమైన శస్త్రచికిత్సలకు వేదికగా నిలిచింది. అప్పటి జనాభా అవసరాలకు అనుగుణంగా జీజీహెచ్‌ని డిజైన్ చేశారు. 1,177 పడకలతో వివిధ రకాల వైద్య సేవలను అన్నివర్గాల ప్రజలకు అందిస్తోన్నది. అనధికారంగా మరో 200 పడకలు ఉన్నాయి. ఇంచుమించు ఏడేళ్ల క్రితం మల్టీస్పెషాలిటీ వైద్య సేవలతో ట్రామాకేర్ సెంటర్‌ని ఎన్ఆర్ఐల సహకారంతో ప్రారంభించింది. కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా నేడు రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. గుండె శస్త్రచికిత్సలు, మోకీళ్ల మార్పిడి వంటివి పెద్దఎత్తున జరుగుతున్నాయి.



గుంటూరు ప్రభుత్వాసుపత్రి

ఇదిలావుంటే కొత్త భవనాల నిర్మాణాలతో జీజీహెచ్ మాస్టర్‌ప్లాన్ మారిపోయింది. ఈ నేపథ్యంలో నూతన ప్రణాళికను రూపొందించే బాధ్యతని సీఆర్‌డీఏకి కలెక్టర్ అప్పగించారు. అమరావతి రాజధానికి పెద్దఎత్తున ప్రణాళికలు తయారు చేయిస్తున్న సీఆర్‌డీఏకి బాధ్యతలు ఇవ్వడం వల్ల ఒక మంచి ప్లాన్ జీజీహెచ్‌కు వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆస్పత్రిలోని గైనకాలజీ వార్డు, నర్సింగ్ స్కూల్, మెడికల్ ఆఫీసర్స్ భవనాలను కూల్చివేశారు. ఆస్పత్రిలోని పాత భవనాలన్ని జీ+2గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో గాంధీ ఆస్పత్రి తరహాలో మల్టీస్టోర్డ్ బిల్డింగ్స్ నిర్మించాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నది. అప్పుడే ప్రస్తుత జనాభా అవసరాలకు జీజీహెచ్ సరిపోతుంది. భారీ ఎత్తులో ఉండే భవనాల్లో రోగులకు ఇన్‌ఫెక్షన్ రేటు కూడా తగ్గుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది, పది అంతస్థుల భవన సముదాయాలు, పచ్చదనంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని ఆస్పత్రి వర్గాలు కోరుకొంటున్నాయి. రెండు, మూడు నెలల్లోనే మాస్టర్‌ప్లాన్ తయారు చేయించి భవన సముదాయాల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ శశిధర్ ఆంధ్రజ్యోతికి తెలిపారు.

# గుంటూరు చేరిన ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ

- సైకిలింగ్‌తో బహుళ ప్రయోజనాలు
- ఎస్‌పీఎఫ్ డీఐజీ యేసురత్నం



గుంటూరుకు చేరుకున్న ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ

గుంటూరు, డిసెంబరు 31: ప్రజలు శారీరక, మానసికంగా ఆరోగ్యవంతులు కావడానికి సైకిలింగ్ ఎంతగానో దోహదపడుతుందనే విషయంపై అవగాహన కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణదళం (ఏపీఎస్‌పీఎఫ్) శ్రీకాకుళం - అనంతపురానికి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ ఆదివారం గుంటూరుకు చేరుకుంది. ఉదయం ఏలూరులో ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నానికి గుంటూరుకు చేరుకుంది. 59 సంవత్సరాల ఎస్‌పీఎఫ్ డీఐజీ ఏసురత్నం సైతం సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆదివారం 95 కిలో మీటర్లు సైకిల్‌పై ప్రయాణించినట్లు డీఐజీ తెలిపారు. డిసెంబరు 27న శ్రీకాకుళంలో ర్యాలీని ప్రారంభించామన్నారు. ఏపీ ఎస్‌పిఎఫ్‌లో 3వేల మంది సిబ్బంది ఉండగా అందులో 1500 మంది ఈ ర్యాలీలో వివిధ దశల్లో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలను కవర్ చేస్తూ ఈనెల 7కు ర్యాలీ 1158 కిలోమీటర్లు పూర్తి చేసుకుని అనంతపురానికి చేరుకుంటుందన్నారు. ముఖ్యంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఎస్‌పిఎఫ్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డి సైకిల్ ర్యాలీకి ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో డీజీ ప్రతాప్‌రెడ్డి కూడా పాల్గొన్నారన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీ స్థాయి వరకు ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం స్ఫూర్తిదాయకమన్నారు. అంతేకాక ఎస్‌పీఎఫ్‌లో పని చేసే ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో సైకిల్‌ను మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. గడిచిన మూడేళ్ళుగా డీజీపీ ప్రతాప్‌రెడ్డి రూ.12వేల నుంచి రూ.50వేల వరకు ఖరీదు చేసే వివిధ రకాలైన సైకిళ్ళను కేవలం సగం ధరకే ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఇప్పించారన్నారు. ఈ ర్యాలీకి ఎస్‌పీఎఫ్ కమాండెంట్ డాక్టర్ కె.నరసింహారావు, అసిస్టెంట్ కమాండెంట్ సత్యం, వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు బాలయ్య, లక్ష్మయ్య, నారాయణరావు, ఎస్‌ఐ విజయ్‌కుమార్ తదితరులు నేతృత్వం వహించారు. ఈ ర్యాలీలో సుమారు వంద మంది పాల్గొన్నారు. కాగా తమ ర్యాలీకి దారి పొడవునా విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు ఇలా అన్ని వర్గాల వారు స్వాగతం పలుకుతూ కొంత దూరం వారు కూడా సైకిలింగ్‌లో పాల్గొంటున్నారన్నారు.

### హాయ్‌ల్యాండ్‌లో

# న్యూఇయర్ జోష్

- అలరించిన సినీ హీరోయిన్ తమన్నా
  నెవర్ బిఫోర్ ది బ్లాస్ట్ 2018
- సందడి చేసిన హీరో సంపూర్ణేష్‌బాబు, పటాస్ టీం

మంగళగిరి రూరల్: మంగళగిరి మండలం చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు అదరహో అనిపించాయి. మిల్కీబ్యూటీ తమన్నా స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఎంఎంఆర్ గ్రూప్, డిఫోర్ ఎంటర్‌టైన్‌మెంట్, శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో నెవర్ బిఫోర్ ది బ్లాస్ట్ - 2018 పేరిట నిర్వహించిన న్యూఇయర్ వేడుకలు యూత్‌ను అలరించాయి. తమన్నాతోపాటు ముగ్రీన్‌కౌర్, కైరాదత్‌ల షో ఉర్రూతలూగించింది. మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యూజికల్ నైట్, నటరాజ్ గ్రూప్ ఆధ్వర్యంలో డ్యాన్స్ షోలు అందరినీ ఆకట్టుకున్నాయి. హీరో సంపూర్ణేష్‌బాబు ఆకర్షణగా నిలిచారు. బుల్లితెరపై సందడి చేస్తున్న పటాం టీం, యాంకర్లు రవి, మేఘన ముద్దమందారం ఫేం తనూజ, సునంద, పున్నాగ ఫేం అంజనలు స్టేజీపైకి రాగానే యువత కరతాళ ధ్వనులతో వారికి స్వాగతం పలికారు. మొత్తం మీద హాయ్‌ల్యాండ్‌లో న్యూఇయర్ ఎంటర్‌టైన్‌మెంట్ యూత్‌కు జోష్‌ను నింపింది.

## దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



దుర్గగుడిలో హైకోర్టు జడ్జి శివశంకర్‌కు అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఉద్యోగి

ఇంద్రకీలాద్రి (వన్‌టౌన్) డిసెంబరు 31 : దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కనకదుర్గమ్మను హైకోర్టు జడ్జి శివశంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉద్యోగులు ఆయనకు ఆలయ మార్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధికి తోడ్కొనివెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు.

# ముగిసిన కేజీబీవీ క్రీడా పోటీలు

● ఆటలూ ముఖ్యమే : ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి ● విజేతలకు బహుమతుల ప్రదానం

పిడుగురాళ్ల టౌన్, డిసెంబరు 31: చదువుతోపాటు ఆటలూ ముఖ్యమేనని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. పిడుగురాళ్ల జడ్పీ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ) జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నేటి తరం బాలికలు చదువు, ఆట పాటల్లోనూ ముందుంటున్నారన్నారు. సర్వశిక్షా అభియాన్ పీవో వెంకట సత్యవతి, మునిసిపల్ చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, సీఐ హనుమంతరావు మాట్లాడారు. అనంత రం విజేతలకు బహుమతులు అందజేశారు.

### క్రీడాపోటీల విజేతలు..

కబడ్డీలో కారంపూడి కేజీబీవీ జట్టు విజేతగా నిలిచింది. నరసరావుపేట జట్టు రెండో స్థానం సాధించింది. ఖోఖోలో నూజెండ్ల, కారంపూడి, వాలీబాల్‌లో చిలకలూరిపేట, గురజాల, టెన్నీకాయిట్‌లో నూజెండ్ల, మాచవరం, టెన్నీకాయిట్ డబుల్‌లో ముప్పాళ్ల, నూజెండ్ల కేజీబీవీలు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి. కారంపూడి కేజీబీవీ ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించింది. అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగులో మొదటి బహుమతి కేజీబీవీ రొంపిచర్ల, రెండో బహుమతి నూజెండ్ల, మూడో బహుమతి రెంటచింతల, నాల్గో బహుమతి కారంపూడి విద్యార్థినులు సాధించారు. 200 మీటర్ల పరుగులో నూజెండ్ల, కారంపూడి, చిలకలూరిపేట మొదటి మూడు బహుమతులు కైవసం చేసుకున్నాయి. 800 మీటర్లలో రొంపిచర్ల, కారంపూడి, నూజెండ్ల, రెంటచింతల వరుసగా నాలుగు స్థానాల్లో నిలిచాయి. లాంగ్‌జంప్‌లో మాచవరం,దాచేపల్లి, బెల్లంకొండ విద్యార్థినులు తొలి మూడు బహుమతులు సాధించారు. షార్ట్‌పుట్‌లో మొదటి బహుమతి మాచవరం, రెండవ బహుమతి బెల్లంకొండ, మూడవ బహుమతి దాచేపల్లి, నాల్గవ బహుమతి కారంపూడి విద్యార్థినులు గెలుచుకున్నారు. డిస్క్ త్రోలో మాచర్ల, బెల్లంకొండ, నూజెండ్ల, గురజాల మొదటి నాలుగు స్థానాల్లో నిలిచాయి. జావలిన్ త్రోలో మొదటి బహుమతి దాచేపల్లి, రెండో బహుమతి బెల్లంకొండ, మూడవ బహుమతి రెంటచింతల, నాల్గవ బహుమతి మాచర్ల గెలుచుకున్నాయి. తాడు ఆటలో కారంపూడి, రెంటచింతల, నూజెండ్ల తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 1500 మీటర్ల పరుగులో మొదటి బహుమతి కారంపూడి, రెండవ బహుమతి రొంపిచర్ల, మూడవ బహుమతి చిలకలూరిపేట కేజీబీవీ విద్యార్థినులు సాధించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి, పీవో సత్యవతి, చైర్‌పర్సన్ హైమావతి తదితరులు

# అర్ధరాత్రి పూజలపై ఆరా..!

- దుర్గగుడిలో ఈనెల 26న సంఘటనపై పోలీసుల విచారణ
- సీసీ ఫుటేజిలో కనిపించిన అపరిచిత వ్యక్తి
- ఆలయ అర్చకుడు కాదని ప్రాథమిక సమాచారం
- అర్ధరాత్రి దేవస్థాన అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు




డిసెంబరు 26 అర్ధరాత్రి దుర్గమ్మ ఆలయంలో అపరిచిత వ్యక్తి..

విజయవాడ/వన్‌టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ఆచారానికి విరుద్ధంగా డిసెంబరు 26 అర్ధరాత్రి అంతరాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలపై ఇంటిలిజెన్స్, ప్రత్యేక పోలీసులు ఆరా తీస్తున్నారు. వాస్తవంగా అర్ధరాత్రి అర్చనలకు అనుమతి వుండదు. ఆలయాన్ని రాత్రి 9 గంటలకు మూసివేస్తారు. ఇటీవల ఏసీబీ అధికారులకు పట్టుబడి కటకటాలు లెక్కిస్తున్న దేవాదాయశాఖ రీజినల్ కమిషనర్ అజాద్ ఈవోగా పనిచేసినపుడు కూడా ఇటువంటి సంఘటనే జరిగింది. దానికి ఆలయంలో మరమ్మతుల కోసమని ఆయన బుకాయించారు. ఈనెల 26న అర్ధరాత్రి అంతరాలయంలో జరిగిన ప్రత్యేక పూజల సమయంలో దేవస్థానేతర వ్యక్తి కాషాయ వస్త్రాలు వేసుకుని అక్కడ ఉన్నట్టుగా సీసీటీవీ ఫుటేజీలో స్పష్టమైంది. దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిజానికి దేవస్థానం అధికారులే జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడమో, లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడమో జరగాలి. అయితే ఆలయ భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులే సుమోటోగా దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజీలో ఉన్న వ్యక్తి దేవస్థానానికి చెందిన వ్యక్తి కాదని తెలుస్తోంది. తాంత్రిక పూజలు చేసే వ్యక్తి అయి ఉంటాడా అన్న ఆనుమానంతో ఆ కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. 26 వతేదీ అర్ధరాత్రి దేవస్థానానికి చెందిన ఒక సీనియర్ అర్చకుడు, మరో అర్చకుడితో పాటు కొత్తవ్యక్తి కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు. అనంతరం తెల్లవారుజాము 3 గంటలకు తెరవాల్సి ఉంటుంది. దీనికి భిన్నంగా 26వతేదీ అర్ధరాత్రి 11 గంటల వరకు అమ్మవారికి అలంకార కార్యక్రమాలను నిర్వహించినట్టు చెబుతున్నారు. ఆ తరువాత అర్ధరాత్రి 12.45 గంటల వరకు పూజలు నిర్వహించినట్టుగా తెలుస్తోంది. అయితే దేవస్థానం అధికారులకు తెలియకుండా అంతరాలయ తలుపులు తీయడం జరగదు. అధికారులు మాత్రం ఆలయం శుభ్రం చేయడానికి ఇద్దరు అర్చకులకు అనుమతి ఇచ్చామని మాత్రం చెబుతున్నారు. శనివారం జరిగిన ట్రస్ట్‌బోర్డు సమావేశంలో ఇదే విషయమై తీవ్రచర్చ జరిగింది. ఈవో మాత్రం దీనిపై విచారణ చేయిస్తామని తేల్చేసినట్టుగా చెబుతున్నారు. ఏదేమైనా ఆలయంలో అర్ధరాత్రి ప్రత్యేక పూజలపై పోలీసులు నిగ్గు తేల్చాల్సి ఉంది.



# ప్రకృతి సేద్యానికి.. ప్రణామం

- ఏఎన్‌యూ ఎదుట ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రెండు రాష్ట్రాల నుంచి హాజరైన 8 వేల మంది రైతులు
- తమ విజయాల గురించి వివరించిన అన్నదాతలు
- అమరావతిలో ప్రకృతి సేద్యం విశ్వవిద్యాలయం: సీఎం ప్రకటన



ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు





కార్యక్రమానికి హాజరైన రైతులు, జ్యోతి వెలిగిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో పాలేకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ ఎదుట బైబిల్ మిషన్ మహాసభల ప్రాంగణంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రకృతి సేద్యం పితామహుడు సుభాష్ పాలేకర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని 13జిల్లాల నుంచి సుమారు 8వేల మంది రైతులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి 500 మంది రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. కొందరు రైతులు ప్రకృతి సేద్యంలో తాము సాధించిన విజయాల గురించి వివరించారు.ఈ నెల 8 వరకు జరిగే శిక్షణా కార్యక్రమాల్లో సుభాష్ పాలేకర్ పాల్గొంటారు. ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. శిక్షణా తరగతుల్లో పది వేల మంది పాల్గొనడానికి విశాలమైన టెంట్‌ను వేశారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకుని సుమారు 200 మంది ఇతర ప్రాంతాల నుంచి శిక్షణకు హాజరయ్యారు. అమెరికా, ఇతరదేశాల్లో ఐటీ రంగంలో ఉన్న పలువురు నిపుణులు ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా వచ్చారు. శిక్షణా కార్యక్రమానికి హాజరైన 1130 మంది మహిళలకు వర్సిటీ అతిథ్యం ఏర్పాటు చేశారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి హెలికాప్టర్‌లో వచ్చారు.



సోమిరెడ్డి

మొదటి రోజు సీఎం చంద్రబాబు తరగతులను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సాయంత్రం వరకు సుభాష్ పాలేకర్ రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వలన వచ్చేఅనర్థాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. మొదటి రోజు శంకరప్ప(అనంతపురంజిల్లా), మల్లికార్జునరావు(నెల్లూరు జిల్లా), లక్ష్మీ(మదనపల్లి), భీష్మాంబ(కృష్ణా జిల్లా)ల ప్రసంగాలు రైతులను ఎంతో ఆకట్టుకున్నాయి. మారిషస్ హైకమిషనర్ జగదీశ్వర్ గోవర్ధన్ మాట్లాడుతూ దక్షిణ ఆఫ్రికాలో ప్రకృతి సేద్యాన్ని పకడ్బందీగా అమలు చేసి మారిషస్ ఉన్నతస్థానంలో ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తోందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి చెప్పారు. నేటి వాతావరణ పరిస్థితుల్లో పంటలకు రసాయన ఎరువులను వాడకుండా ప్రకృతి సేద్య విధానాన్ని అవలంబించడం ద్వారా రైతుకు మంచి లాభాలు వస్తాయని కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. కార్యక్రమంలో సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు సోమిరెడ్డి, చంద్రమోహనరెడ్డి ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, కలెక్టర్ కోన శశిధర్, జడ్పీ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు విజయకుమార్, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జేఆర్ పుష్పరాజ్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, రావెల కిషోర్‌బాబు, వ్యవసాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్, జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు, జేడీ విజయ భారతి పాల్గొన్నారు.



## అమెరికా నుంచి వచ్చా..

**- శ్రీనివాసరాజు, ఎన్నారై, విశాఖ**



సుభాష్ ఫాలేకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకృతి సేద్యం శిక్షణ తరగతులకు అమెరికా నుంచి వచ్చినట్లు ఎన్నారై గొట్టిముక్కల శ్రీనివాసరాజు తెలిపారు. విశాఖకు చెందిన శ్రీనివాసరాజు అమెరికాలోని అయోవా రాష్ట్రంలో ఐటీ రంగంలో స్థిరపడ్డారు. రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకృతి సేద్యాన్ని ఎన్నారైలు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు అమెరికా పర్యటన సందర్భంగా అయోవా విశ్వవిద్యాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మెరుగుపర్చడానికి ప్రవాసాంధ్రులు ముందుకు వస్తున్నట్లు వివరించారు.



ప్రకృతి సేద్యంతో.. వరి

## ప్రకృతి విపత్తులను తట్టుకొంది...



రెండు ఎకరాల్లో ప్రకృతి సేద్యం ద్వారా వరి పండించా. మిగతా ఆరు ఎకరాల్లో రసాయన ఎరువులతో పండించా. గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా ఆరు ఎకరాల వరి సాగు నేలపై వాలిపోయింది. ప్రకృతి సేద్యం విధానంలో సాగు చేసిన రెండు ఎకరాల్లో వరి పటిష్టంగా ఉండటంతో కనీసం తలలు కూడా వాల్చలేదు. ఈ సంవత్సరం పొలమంతా ప్రకృతి విధానంలోనే సాగు చేస్తున్నా. ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువగా ఉంది.

**- మల్లికార్జునరావు, పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా**



భోజనం వద్ద క్యూ



## ప్రకృతి సేద్యంతో మెరుగైన ఉత్పత్తులు

**● విశాఖ రైతు రవిప్రకాష్**



ప్రకృతి సేద్యం వలన మెరుగైన ఉత్పత్తులు వచ్చినట్లు విశాఖ జిల్లా రావికమతం మండలానికి చెందిన రాజాన రవిప్రకాష్ తెలిపారు. తాను 20 ఎకరాల్లో ఎంటియు 1184 అనే రకం వరి, 15 ఎకరాల్లో మామిడి, జీడి మామిడి వేసినట్లు చెప్పారు. వరి బాగా పండిందని, కంకికి 500 నుంచి 600 గింజలున్నట్లు చెప్పారు. సేంద్రీయ పద్ధతుల్లోనే వ్యవసాయం చేసినట్లు చెప్పారు. ఎకరం మాగాణికి రూ. 13వేలు ఖర్చయిందన్నారు. ఎకరానికి రూ. 10 వేలు మిగిలినట్లు తెలిపారు.



## మొదట అంతా ఎగతాళి చేశారు..



రెండేళ్ల నుంచి ప్రకృతి సేద్యంలో టమాటా పండించా. మొదట అంతా ఎగతాళి చేశారు. ఇంట్లో వారు సైతం ఎటువంటి సహకారం అందించలేదు. కాని ఎవరి మాట వినకుండా ప్రకృతి విధానాన్ని అమలు చేశా. మహిళా సంఘాల ద్వారా తెలుసుకున్న ఈ విధానాన్ని పాటించి అధిక దిగుబడులు సాధించా. రూ.4.5 లక్షలు అప్పు తీర్చా. నన్ను చూసి గ్రామంలో ఇప్పుడు 70 మంది రైతులు ప్రకృతి సేద్యం విధానం పాటిస్తున్నారు.

**- లక్ష్మి, చిత్తూరు**






తరంగ నృత్యాభినయం చేస్తున్న విద్యార్థినులు



విద్యార్థినుల నవదుర్గ నృత్యాభినయం

# నృత్యాభినయం.. నయన మనోహారం

గుంటూరు(సాంస్కృతికం), డిసెంబరు 31: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై నృత్యకళాభారతి 20వ వార్షికోత్సవ వేడుకలు నాట్యాచార్యులు ఎన్.బాలు, నవ్యబాలు ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో అదనపు ఎస్పీ వైటీ నాయుడు, నాట్యాచార్యులు కేవీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ జీవీ కృష్ణారావు, డాక్టర్ ఏవీ దక్షిణామూర్తి, ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య తదితరులు పాల్గొని ప్రముఖ మృదంగ విద్వాంసులు తిరునగరం ప్రభాకరరావును ఘనంగాసత్కరించారు. అనంతరం 75 మంది విద్యార్థులు నవదుర్గలు, తరంగం, స్వాగత నృత్యం, వినాయక కౌతం, ఆడరో... పాడరో... కొండలలో నెలకొన్న, సువ్వీ, సువ్వీ తదితర గీతాలకు కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శించారు. నేపథ్యగానం భువనేశ్వరి, కీ బోర్డుపై టి.శ్రీహరిబాబు, మృదంగం, డప్పుపై టి.ప్రభాకరరావు, ఫ్లూట్‌పై ఆర్.ప్రేమ్‌కుమార్, తబలపై పి.బాలాజీలు వాద్య సహకారం అందించారు.










## విలువలు, విశ్వసనీయతే విజయ రహస్యం

● కొండవీటి డెవలపర్స్ అధినేత కొండవీటి శ్రీనివాసరావు

అమరావతి, డిసెంబరు 31: పాతికేళ్లుగా కస్టమర్లకు నమ్మకం, విలువలతో కూడిన వ్యాపారం కొనసాగిస్తున్నామని, అవే తమ విజయ రహస్యాలని కొండవీటి డెవలపర్స్ అధినేత కొండవీటి శ్రీనివాసరావు అన్నారు. 25 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగాలలో ఉన్నామని, కస్టమర్లకు ఎల్లప్పుడూ అత్యుత్తమ సేవలు అందిస్తున్నామన్నారు. కొండవీటి డెవలపర్స్ నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు తమవంతు సహాయం చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, వారసత్వ నగరం అయిన అమరావతిలో త్వరలో మా సంస్థ నుంచి సీఆర్‌డీఏ అనుమతి, నిబంధనలతో నూతన అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్టనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.



కొండవీటి శ్రీనివాసరావు

## అబ్బురపరిచే ఎన్‌ఎంఆర్ వెంచర్లు

● సీఎండీ నూతలపాటి నాగమల్లేశ్వరరావు

అమరావతి, డిసెంబరు 31: అమరావతి రాజధాని ప్రాంతంలో వారసత్వ నగరం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో ఎన్‌ఎంఆర్ వారి ప్రతిష్టాత్మక వెంచర్‌లో అత్యాధునిక ప్రమాణాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సీఆర్‌డీఏ నిబంధనలను అనుసరించి వంద శాతం వాస్తుతో లే అవుట్లు ఏర్పాటు చేసినట్లు ఎన్‌ఎంఆర్ సంస్థ సీఎండీ ఎన్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. వెంచర్ల ప్రత్యేకతను వివరిస్తూ అమరావతి నుంచి అనంతపురం రోడ్డు వరకు ఆనుకొని అభివృద్ధి చెందుతున్న లేఅవుట్ అని అన్నారు. రాజధాని ఔటర్ రింగురోడ్డు పక్కన, 40 అడుగుల ఇంటర్నల్ తారురోడ్డు, ఓపెన్ డ్రైనేజీ సిస్టం, ఆధునిక విద్యుత్ వ్యవస్థతో 100 శాతం నీటి వసతితో ఆధునిక పరిజ్ఞానంతో ఈ లేఅవుట్‌ను ఏర్పాటు చేసినట్లు నాగమల్లేశ్వరరావు చెప్పారు.



నూతలపాటి నాగమల్లేశ్వరరావు

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

● రారండోయ్ వేడుక చూద్దాం..

గుంటూరు(సాంస్కృతికం), డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆటపాటలతో, నవ్వులతో కేరింతల నడుమ ఉల్లాసంగా, ఉత్సాహంగా రారండోయ్ వేడుక చూద్దాం కార్యక్రమం జరిగింది. స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో వుయ్‌డూ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పలు నృత్యాలతో, ఫన్ బకెట్ టీమ్ ప్రదర్శించిన హాస్యవల్లరి ఆహూతులను నవ్వుల్లో ముంచెత్తింది. బిగ్‌బాస్‌ఫేం సినీ నటి దీక్షాపంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భార్గవ్, నాగభార్గవ్‌లు నిర్వహించిన యాంకరింగ్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. కార్యక్రమాన్ని సంస్థ నిర్వాహకులు ఎం నరేంద్రరెడ్డి, శ్రీహర్ష, చెర్రీ, శ్రీకాంత్‌లు పర్యవేక్షించారు.







## దుర్గగుడిలో ఆర్ద్రోత్సవ కల్యాణోత్సవం

**వన్‌టౌన్ , డిసెంబర్ 31 :** దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలోని నటరాజస్వామి ఆలయంలో శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారి (శివ ముక్కోటి) ఆర్ద్రోత్సవ కల్యాణో త్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 గంటలకు ఆలయ అర్చకులు శివ కామసుందరీ సమేత నటరాజ స్వామికి మంగళ స్నానాలు చేయించి, వధూ వరులుగా అలంకరించారు. సాయంత్రం మూడు గంటలకు అంకురార్పణ, మంట పారాధన, అగ్ని ప్రతిష్టాపన, బలిహరణ, నీరాజన మంత్ర, ఇతర పూజ కార్య క్రమాలు నిర్వహించారు.

## భక్తి శ్రద్ధలతో 65వ ఉరుసు



దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు పూర్ణచంద్రరావు

తాడికొండ, డిసెంబరు 31: మండల పరిధిలోని నిడుముక్కల గ్రామంలోని దర్గాలో 65వ ఉరుసును భక్తులు భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. గంధం మహోత్సవ సందర్బంగా జడ్పీ వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ 101 దర్గాలు ఉన్న అతి మహా పుణ్యస్థలం నిడుముక్కలలో ఉండటం గ్రామానికి ఎంతో శుభసూచకం అని తెలిపారు.

ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి ఉరుసులో పాల్గొంటారని దర్గ ముజాపర్, ముతవల్లి షేక్ షబ్బీర్ బాషా తెలిపారు. సాయంత్రం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో విశేషంగా భక్తులు హాజరైనారు.



పెదకాకాని బొమ్మిడాల క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో రోగులకు మదర్‌థెరిస్సా బహుజన సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వేమవరపు వరలక్ష్మి, మాల్యాద్రి, శివకుమారి, రమాదేవి, సురేష్, హాస్పటల్ రెసిడెంట్ ఆఫీసర్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. **- పెదకాకాని.**

## వెంకయ్యనాయుడుకు పండితుల ఆశీర్వచనాలు

**గన్నవరం డిసెంబర్ 31:** ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆయురా రోగ్యాలతో జీవించి ప్రజలకు మరింత సేవలు చేయాలని కోరుతూ విజయ వాడ దుర్గమల్లేశ్వర స్వామి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచన పూజలు చేశారు. ఆదివారం దేవస్థానం కమిటీ ఛైర్మన్ యలమంచిలి గౌరంగ బాబు, ఈవో సూర్యకుమారి స్వర్ణభారత్ ట్రస్టు లో వెంకయ్య నాయుడును కలసి పూజ లు చేశారు. దేశ ప్రజలకు తనవంతు సేవలను బతికున్నంత కాలం అందిస్తా నని తెలిపారు.కమిటీ సభ్యులు నాదిండ్ల మోహన్,పద్మశేఖర్, ప్రసాద్ విజయ శేఖర్, లక్ష్మీ నరసింహా, శంకర్, పండి తులు రంగపాటి ప్రసాద్ పాల్గొన్నారు.



వెంకయ్యనాయుడును ఆశీర్వదిస్తూ పూజలు చేస్తున్న పండితులు

## రాజధాని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు

తుళ్లూరు, డిసెంబరు 31: రాజధాని గ్రామాలలో ఆనందోత్సాహాల మధ్య ఆదివారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2018 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ యువత కేరింతలు కొట్టారు. బంధువులు, స్నేహితులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాత్రి కేక్‌లు కట్ చేసి, బాణసంచా పేల్చి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

**తాడికొండలో..**

తాడికొండ, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాడికొండ మండల పరిధిలోని ప్రజలు సంతోషాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. యువత హుషారుగా వేడుకలకు సిద్ధమైనారు. కేక్‌లు, స్వీట్స్ కొనుగోలు చేసి అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి సాదర స్వాగతం పలికారు. యువత గ్రామాల్లో కేరింతలతో, బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. తాడికొండ, పొన్నెకల్లు, అడ్డరోడ్డు సెంటర్స్‌లో స్వీట్స్, కేక్‌ల అమ్మకాలు జరిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటి ముందు రంగులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముగ్గులు వేశారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు.

**అమరావతిలో..**

అమరావతి, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను మండల పరిధిలోని ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుండి స్వీట్, బేకరీ, పలావు సెంటర్‌లు, రంగుల దుకాణాలు కొనుగోలు దారులతో కళకళలాడాయి. మహిళలు ఇళ్ల ముంగిళ్లలో 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగవల్లులను తీర్చిదిద్దారు. యువకులు బృందాలుగా ఏర్పడి విందులు వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేక్‌లను కట్ చేసి పండుగ జరుపుకున్నారు. కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేకంగా మిఠాయి దుకాణాలు, రెస్టారెంట్‌లు విద్యుత్ దీపాల కాంతిలో కళకళలాడాయి చర్చిలలో అర్ధరాత్రి ప్రార్ధనలు జరిపి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రాత్రి నూతన సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి సెల్‌ఫోన్లలో వాట్సప్ మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్ ద్వారా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు.



కొనుగోలు దారులతో మిఠాయి దుకాణం వద్ద సందడి

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



తాడికొండ, డిసెంబరు 31: తాడికొండ నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, నూతన ఆలోచనలతో యువత ముందుకు పోవాలని, ప్రతి ఒక్కరు విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.



యూటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, సంఘ నేతలు

## ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలుచేయాలి

» యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి. బాబురెడ్డి

**గవర్నర్‌పేట, డిసెంబర్ 31:** నూతన సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికై నాలుగో సంవత్సరం నడుస్తోన్నా, విద్యాశాఖలో అభివృద్ధి లేదని స్వయంగా ముఖ్య మంత్రి అనేక సమీక్షల్లో పేర్కొన్నారని అన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 30 శాతం కేటాయించాలని కోరారు. అమరావతి ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, మెడికల్, ఇంజనీరింగ్, ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐబీఎం లాంటి ఉన్నత విద్యాసంస్థలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్, గిరిజన ఆశ్రమంలో పాఠశాలలతో పాటు గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీలు అన్ని పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తేవాలన్నారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పాఠశాలలు వేదికలుగా మార్చడం వల్ల విద్యాబోధనకు ఆటంకం కలుగుతోం దన్నారు. సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.కృష్ణసుందరరావు, జిల్లా అధ్యక్షుడు ఎస్.పి. మనోహరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికపరిషత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎం

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ)**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్‌టీసీ)లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక సంఘం కార్మిక పరిషత్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం విడుదల చేశారు. కార్మికపరిషత్ నాయకత్వం ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్మికపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వరహాల నాయుడు మాట్లాడుతూ, సంస్థలో కార్మికులకు గృహ సౌకర్యం త్వరగా చేపట్టాల, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


**గవర్నర్‌పేట, డిసెంబర్ 31:** రాష్ట్ర కార్యాలయంలో పీఆర్‌టీయూ నగర శాఖ నూతన సంవత్సర 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.సత్యనారాయణ, కృష్ణాజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, జీవిఆర్ పెరుమాళ్లు, ఈ.వెంకటరెడ్డి, ఏ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


# దినఫలాలు

## అదృష్టసంఖ్యలు : 1, 2, 3


**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.


**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


**మిథునరాశి: (మే21-జూన్21):** నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.


**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహార్లశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



**సింహరాశి: (జూలై24-ఆగస్ట23):** వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంస్థల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.


**కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23):** వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఫీజులు, స్నేహసరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.


**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.


**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.


**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.


**మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20):** భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5.35, రాత్రి 9.55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1.20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10.55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3.35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7.45, రాత్రి 8.00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2.00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9.05, సాయంత్రం 5.20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8.40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7.55, సాయంత్రం 5.20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7.55 (బుధవారం మినహా)

## దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు( సాయంత్రం 6 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** జనవరి 8 నుంచి 11, 19 నుంచి 22వరకు, 28, 29, 30తేదీలు, ఫిబ్రవరి1 నుంచి 28 వరకు ఖాళీలు ఉన్నాయి.

**ఆర్జిత సేవలు :** కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 2వతేదీకి సోమవారం జారీ చేస్తారు.(ఫిబ్రవరి 1 నుంచి 24 వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు ఖాళీలు ఉన్నాయి)

**కాటేజీలు :** ఫిబ్రవరి 14, 15, 16, 21, 22, 26, 27, 28వ తేదీలలో ఖాళీలు ఉన్నాయి.

రూ.300ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

**ఈదర్శన్ కౌంటర్లు పనిచేయు వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం సెలవు

**- చిలకలూరిపేట టౌన్**

## నేటి నుంచి ప్రత్తిపాడులో
## రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు, డిసెంబరు 31 : స్థానిక గింజుపల్లి పెదబావయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి పశుప్రదర్శన పోటీలు 1 నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు నూతలపాటి పరమేశ్వరరావు ఆదివారం తెలిపారు. స్థానిక గుంటూరు రహదారిలోని నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరుపతయ్య క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎద్దుల బండలాగుడు పోటీలలో సీనియర్స్, సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగం, 2 పళ్లలోపు, 4 పళ్లలోపు, 6 పళ్లలోపు విభాగాలలో, 58 అంగుళాల లోపు, పోల్‌రాడ పందెం, 58 అడుగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏపీ టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

గుంటూరు, డిసెంబరు 31: (ఆంధ్రజ్యోతి): ఏపీ టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా యూనిట్-2018 క్యాలెండర్‌ను ఆదివారం జడ్పీ మీటింగ్ హాలులో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కే హరనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్, టైపిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.ప్రశాంతి, రామవరెడ్డి, నాగ భూషణం, రవికుమార్, మహేష్, ప్రసాద్, షహిద్ కుర్షిద్, కళ్యాణి, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాయిలర్ ధరలు

**అమరావతి**

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ 94.00, 102.00, 113.00 | |
| చికెన్ విత్ స్కిన్ | 182.00 |
| చికెన్ స్కిన్‌లెస్ | 192.00 |

## బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్**

| | |
|---|---|
| రైతు ధర | 91.00 |
| రిటైల్ లైవ్ | 106.00 |
| విత్‌స్కిన్ | 148.00 |
| స్కిన్‌లెస్ | 175.00 |



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ శివాజీ

గుంటూరు, డిసెంబరు 31: ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ ఆదివారం తెలిపారు. వ్యవసాయ అభివృద్ధికి, రైతుల మేలుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, డిసెంబరు 31: జిల్లాలో సోమవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 30 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 18 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-17, తెనాలి 29-18, మాచర్ల 32-17, బాపట్ల 28-20, నరసరావుపేట 30-16 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

## ఆర్టీసీ సమాచారం

గుంటూరు, డిసెంబరు 31: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి సోమవారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00-గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-9, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-7, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-5, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్ బీ-ఇంద్ర (ఏసీ)-6, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-1 అని తెలిపారు.

## సాగర్‌లో 543.10 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, డిసెంబర్ 31: నాగార్జున సాగర్ నీటిమట్టం ఆదివారం నాటికి 543.10 అడుగులుంది. ఇది 194.84 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2,200 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9,540 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7,194 క్యూసెక్కులు, వైర్లన్ టర్బల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్సిబుల్ పంపు ద్వారా 3,575 క్యూసెక్కులు, లాసెస్ ద్వారా 147 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 95 క్యూసెక్కులు మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 22,761 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 5,529 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 869.90 అడుగులుంది. ఇది 141.35 టీఎంసీలకు సమానం.

### సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల, డిసెంబర్ 31: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 6.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఎస్‌ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు 4,500 నీటిని విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు.

## పులిచింతలలో 6.06 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, డిసెంబరు 31: పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 6.06 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ ఆదివారం తెలిపారు. ఎగువ నుంచి 636 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందని పేర్కొన్నారు. పులిచింతల వద్ద 4 వేల 070 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామని తెలిపారు.

## పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, డిసెంబరు 31: విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 1,016 క్యూసెక్కుల నీటిని ఆదివారం విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 766 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 50 క్యూసెక్కులనీరు, నిజాంపట్నంకాల్వకు 51 క్యూసెక్కులనీరు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

## రేపటి నుంచి తక్కెళ్లపాడులో చంద్రశేఖర స్వామి వార్షిక హారతి మహోత్సవం

పెదకాకాని, డిసెంబరు 31: మండల పరిధిలోని తక్కెళ్లపాడులో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత చంద్రశేఖర స్వామి వారి వార్షిక మహోత్సవాలను జనవరి 2న నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు పాములపాటి భవానీ ప్రసాద్, ఆలయ ధర్మకర్త కూరెళ్ల వెంకట చంద్రశేఖరప్రసాద్ ఆదివారం తెలిపారు. జనవరి 6 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. 70 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఉత్సవాలను జరుపుతున్నామని తెలిపారు. రోజూ ఆలయంలో నిత్యపూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కమిటీ సభ్యులు నందిపాటి నాగేశ్వరరావు, నందిపాటి చౌడేశ్వరరావు, పాములు, సూకవరపు అప్పారావు, కారెంపూడి నారాయణరావు తదితరులు ఉన్నారు.

## రేపు అమరేశ్వరునికి అన్నాభిషేకం

అమరావతి, డిసెంబరు 31: ఆరుద్రోత్సవం సందర్భంగా అమరేశ్వరుడికి అన్నాభిషేకం మంగళవారం ఉదయం 4 గంటలకు జరుగుతోందని ఈవో శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. ముందుగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, అన్నాభిషేకం చేస్తామని చెప్పారు. అనంతరం ప్రత్యేక అలంకారం చేస్తామని తెలిపారు.

# సుంకర పద్మశ్రీ వ్యాఖ్యలకు ఖండన

గుంటూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారిపై కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ చేసిన వ్యాఖ్యలను టీడీపీ జిల్లా తెలుగు మహిళా విభాగం నేతలు తీవ్రంగా ఖండించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం తెలుగు మహిళా అధ్యక్షురాలు పోతురాజు ఉమాదేవి మాట్లాడుతూ, ఎప్పుడు ఎక్కడా ప్రజాసమస్యల పై స్పందించని పద్మశ్రీ ఎంతో అనుభమున్న నన్నపనేని రాజకుమారిని విమర్శించడం దారుణమన్నారు. కష్టాల్లో ఉన్న మహిళలను చూసి కంట తడిపెట్టుకోవడాన్ని వక్రీ కరించి డ్రామా కంపెనీలో కళాకారిణి అని వ్యాఖ్యలు చేయడం ఆమె స్థాయికి తగదని హితవుపలికారు. మహిళా నేత భీమినేని వందనాదేవి మాట్లాడుతూ తెనాలి ఆయేషా మీరా కేసును నీరుగార్చింది కాంగ్రెస్ కదా? అన్ని ప్రశ్నించారు. పద్మశ్రీకి నన్నపనేని గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సమావేశంలో తిరువళ్ళూరి పద్మావతి, ఎం. జయశ్రీ, బత్తుల కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మహిళా నేతలు





**పాఠకులకు సూచన:**

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్



## 2018లో కొండవీడును తీర్చిదిద్దుతా



గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొండవీడు కోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దుతామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్వర్యంలో కొండవీడు ఉత్సవాలు జరపబోతున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను అకర్షించే విధంగా కొండవీడు పరిసర ప్రాంతాలలో అన్నిరకాల మౌలిక వసతులు, రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. నవ్యాంధ్రలో కొండవీడును బెస్ట్ టూరిజం ప్లేస్‌గా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తేవటానికి స్థానిక శాసన సభ్యుడుగా, మంత్రిగా శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు.

## పథకాల ఫలాలు అందరికి చేరవేస్తాం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో అర్హులందరికి ఈ పథకాలు అందించే విధంగా 2018లో ప్రణాళికలు రూపొందించాం. పార్టీ పరంగా ఎస్సీ ప్రజా ప్రనిధులకు ఇటీవలే శిక్షణా తరగతులు నిర్వహించాం. రెండు నెలలపాటు రాష్ట్రంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలో నాయకులు పర్యటిస్తారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా... అనే అంశాలను పరిశీలించి... లోపాలను సవరించి అందరికి మేలు జరిగే విధంగా 2018లో కృషి చేస్తాం. 2018నీ సంక్షేమ నామ సంవత్సరంగా మారుస్తాం.

## ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తాం



రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు గెలిచి రాజధాని గుంటూరుకు కేటాయించిన సీఎం చంద్రబాబు రుణం తీర్చుకుంటామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. నూతన సంవత్సరంలో పార్టీ అనుబంధ కమిటీలను బలోపేతం చేస్తామన్నారు. 2018లో మండల, గ్రామీణ స్థాయి క్యాడర్‌లో అవగాహన పెంచటానికి, నాయకత్వ లక్షణాలు పెంచటానికి ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించటానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా కార్యవర్గసభ్యులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు పడుతున్న కష్టాన్ని కింద స్థాయి కార్యకర్త వరకు గుర్తించి పార్టీని ఉన్నత స్థాయికి చెర్చటానికి అన్ని రకాలు చర్యలు తీసుకుంటాం.

## నేర రహిత సంవత్సరం కావాలి



2018 నేరరహిత సంవత్సరం కావాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి తెలిపారు. ఈ సంవత్సరంలో మండల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను మరింత చైతన్య పరిచేలా చర్యలు తీసుకోవటానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. దీంతో పాటు వాడలు, కర్మాగారాలను పర్యటించి అక్కడ బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలపై అవాగాహనా సదస్సు ఏర్పాటు చేసి మహిళలకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### ప్రజలకు రూరల్, అర్బన్ ఎస్పీల నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలు, పాడి పంటలతో సుభీక్షంగా తులతూగాలని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో జిల్లా ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో నూతన ఏడాది శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉండాలని, ప్రజలంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. శాంతియుత వాతావరణానికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.

# అంబరాన్నంటిన సంబరాలు



వినుకొండలో నూతనసంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్న విద్యార్థులు



గుంటూరులోని సిమ్స్ కళాశాలలో యువతుల సందడి

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ యువత కేరింతలు
- కొనుగోలుదారులతో కిటకిటలాడిన మిఠాయి, పండ్ల దుకాణాలు
- రోడ్లపై యువతను కట్టడి చేసేందుకు పోలీసుల పటిష్ఠ బందోబస్తు

గుంటూరు, డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంబరాలు అంబరాన్ని అంటాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ యువకులు వాహనాలపై కేరింతలు కొట్టారు. పలువురు పోలీసు హెచ్చరికలను సైతం బేఖాతరు చేసి మద్యం మత్తులో వాహనాలపై హల్‌చల్ చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని హోటళ్ల, అతిథి గృహాలు, లాడ్జీలు, విందు, మందు పార్టీలతో సందడిగా మారాయి. పలు చోట్ల యువకులు రహస్యంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు. బహుళ అంతస్తుల భవనాలు, గ్రూప్ హౌస్‌లు రంగు రంగుల విద్యుత్ దీపాల కాంతులతో నిండిపోయాయి. ఆయా నివాసాల వద్ద ప్రజలంతా కలిసి ఐకమత్యంగా వేడుకలు జరుపుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువత విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు చెప్పుకుంటూ గంటల కొద్దీ గడిపారు. మహిళలు ముంగిళ్ళను రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఆదివారం సాయంత్రం నుంచే మిఠాయి దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి.

**పలు చోట్ల పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.**

మామూలు రోజుల్లోనే స్నేక్ డ్రైవింగ్ పేరుతో రోడ్లపై విన్యాసాలు చేసే యువత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి భయం గొలిపేలా ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేసింది. పోలీసులు తమవంతుగా పెట్రోలింగ్ నిర్వహించి వారిని కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకుగాను పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. అర్బన్ ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ వైటీ నాయుడు ఆధ్వర్యంలో నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లల్లో పోలీసు పికెట్ నిర్వహించారు. మొబైల్ పార్టీలు రంగంలోకి దిగాయి. వివిధ జంక్షన్లలో వాహన తనిఖీలు నిర్వహించారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు రూరల్ పరిధిలోని పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.







గుంటూరు నగర రోడ్లపై యువత కేరింతలు



సెయింట్ ఆగ్నేసమ్మ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు..

రేపల్లెలో...







నార్త్ ప్యారిస్ చర్చిలో..

# ఉద్యోగులంతా సంతోషంగా ఉండాలి

● కలెక్టర్ కోన శశిధర్

గుంటూరు, డిసెంబరు 31: జిల్లాలో పని చేసే ఉద్యోగులంతా నూతన సంవత్సరంలో సంతోషంగా గడవాలని కలెక్టర్ కోనశశిధర్ తెలిపారు. 2018 ఏపీ ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆదివారం కలెక్టర్ బంగ్లాలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు త్వరలో ఆటలో పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2018లో ఉద్యోగులంతా సంతోషంగా పని చేసి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోయేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీత్, నాయకులు రాంబాబు, జి.శ్రీనివాసరావు, నగర అధ్యక్షకార్యదర్శులు సుకుమార్, ఎంఎన్ మూర్తి, జానీబాషా, రాజ్‌కుమార్, వెంకటప్పయ్య, కొండారెడ్డి, శ్రీనివాసరావు, రాజశేఖర్, సునీల్, పద్మజ, విజయలక్ష్మి, ఉదయశంకర్, అనునుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శశిధర్, బాజీత్, అసోసియేషన్ నాయకులు

# ఆకట్టుకున్న దేశభక్తి బృంద గీతాల పోటీ

గుంటూరు(సాంస్కృతికం), డిసెంబరు 31: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సంస్కార భారతి నగర శాఖ ఆధ్వర్యంలో భారతమాత పూజా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం విద్యార్థులకు దేశభక్తి బృంద గీతాల పోటీ జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీలు రెండు విభాగాల్లో నిర్వహించారు. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు ఇండ్ల శ్రీధర్‌బాబు, ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, పర్యవేక్షించారు.




గీతాలాపన చేస్తున్న విద్యార్థినులు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

గుంటూరు (సంగడిగుంట), డిసెంబరు 31: పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆలూరి కోటేశ్వరరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆదివారం 32వ డివిజన్ అధ్యక్షుడు బాలూనాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలన్నారు. శ్యామలానగర్‌లో ఈ సందర్భంగా 500 మొక్కలు నాటారు. కార్యక్రమంలో తుళ్ళూరి సూరిబాబు, దారవత్ నాయక్, లోక్‌నాయక్, శివనాగేశ్వరరావు, శేషగిరి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగ నివారణ చర్యలు ఉత్తమం: డీఎంహెచ్‌వో



వైద్య శిబిరంలో పరీక్షిస్తున్న డాక్టర్ వై. షేక్, పక్కన డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్

గుంటూరు (మెడికల్), డిసెంబరు 31: వ్యాధుల బారినపడిన తర్వాత చికిత్స పొందేకంటే అవి రాకుండా నివారణ చర్యలు తీసుకొని ఆరోగ్యంగా జీవించడం అలవర్చుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జే యాస్మిన్ సూచించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లచెరువు ప్రధాన రహదారి సమీపంలో కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో ఆదివారం టోటల్ బాడీ చెకప్ వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ యాస్మిన్ వైద్య శిబిరం ప్రారంభించారు. టోటల్ బాడీ చెకప్ పరీక్షలు అతి చౌకగా చేయడం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై షేక్ మాట్లాడుతూ రూ.3 వేలు విలువ గల పలు వ్యాధి నిర్ధారణ పరీక్షలను కేవలం రూ.750కే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఈసీజీ పరీక్షలతో సహా శరీరంలో పలు అవయవాల పనితీరు తెలుసుకొనే పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ పరీక్షలు చేయించుకున్న రోగులకు హెల్త్ కార్డు అందజేస్తామని, ఈ కార్డుపై ఏడాది పాటు ఆర్ అగ్రహారంలోని తమ వైద్యశాలలో కన్సల్టెన్సీ ఫీజు లేకుండా ఉచితంగా సేవలు అందిస్తామని వివరించారు. అనంతరం వైద్య శిబిరానికి హాజరైన పలువురికి పరీక్షలు నిర్వహించారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు యైన **కలవకొల్లు శివశంకర్ S/o నాగేశ్వరరావు** గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామములో పూర్వికుల నుండి సంక్రమించిన 0.36 శెంటుల వ్యవసాయ భూమిని డి.నెం.234/8 ని కలిగియున్నారు. నా క్లయింటు తండ్రిగారైన **నాగేశ్వరరావు** గారి పేరుతో సదురు భూమికి పట్టాదారు పాస్‌బుక్ నెం.170944 యివ్వబడియున్నది. కాని సదరు పాస్ బుక్‌ను పోగొట్టుకున్నట్లు 2015 మే నెలలో తాడికొండ గ్రామంలో పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇచ్చియున్నారు. కనుక సదరు విషయం గూర్చి యవరికైనను వివరములు తెలిసిన యెడల లేదా ఆక్షేపం యున్న యెడల నాకు గాని లేదా నా క్లయింటు గాని సంప్రదించవలసియున్నది. వారం రోజులలోగా.

గుంటూరు, 31-12-2017

**చిగురుపాటి రవీంద్రబాబు అడ్వకేట్,**
2వ ఫ్లోర్ రఘుమాన్షన్, 4/1 బ్రాడీపేట,
గుంటూరు, ఫోన్: **9985177987**

## అర్బన్ ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

గుంటూరు, డిసెంబరు 31 : మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు సముద్రాల కోటేశ్వరరావు ఆదివారం అర్బన్ ఎస్పీ విజయరావుకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి వినోద్, సాగర్, సీహెచ్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



## శారీరక నొప్పులకు ఫిజియోథెరపీతో చెక్

గుంటూరు (మెడికల్), డిసెంబర్ 31: చిన్నా పెద్ద అందరినీ వేధిస్తున్న పలు దీర్ఘకాలిక శారీరక నొప్పులకు ఫిజియోథెరపీ వైద్యమే చక్కటి పరిష్కారమని ఏపీ ఫిజియోథెరపిస్టుల సంఘం అధ్యక్షుడు బీ నాగసతీష్ తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఫిజియోథెరపీ అవగాహన ఆరోగ్యసభలో ఆయన ప్రసంగించారు. అధ్యాపకులు సీహెచ్ సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. చిన్నపిల్లల్లో జన్యులోపాలు, కాన్పులో వచ్చే ఇబ్బందులతో ఎదుగుదల లోపాలు, వృద్ధుల్లో కీళ్లు, కండరాలు, నరాల నొప్పులను ఆధునిక ఫిజియోథెరపీ వైద్యం ద్వారా నయం చేయవచ్చని నాగసతీష్ తెలిపారు. దీర్ఘకాలంగా వేధించే నడుం, మెడ నొప్పులు, కాలు జాలు, తిమ్మిర్లు వంటి సమస్యలకు కంప్రెషన్ థెరపీ ద్వారా ఉపశమనం కలిగించవచ్చన్నారు. వివిధ రకాల




ప్రసంగిస్తున్న ఫిజియోథెరపిస్ట్ నాగసతీష్

కండరాలు, లిగమెంట్ల సమస్యలకు డ్రై నీడ్లింగ్, కప్పింగ్ థెరపీ ద్వారా చికిత్సలు చేయచవచ్చన్నారు. రొమ్ము కేన్సర్ మహిళలకు చేసే మ్యాసెక్టమీ శస్త్రచికిత్స అనంతరం వచ్చే లింఫ్ నాళ సమస్యలను కంప్రెషన్, బ్యాండేజ్ థెరపీతో పరిష్కరించవచ్చన్నారు. గర్భిణులకు కాన్పు సులభంగా అయ్యేందుకు ప్రసవానికి ముందు కొన్ని శారీరక వ్యాయామాలు చేయిస్తామని ఫిజియోథెరపిస్ట్ నాగసతీష్ పేర్కొన్నారు. యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఫిజియోథెరపీతో బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో కూడా ఫిజియోథెరపీ సెంటర్లు పని చేస్తున్నట్లు ఆయన వివరించారు. సభలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ప్రసంగించారు.

### ఆరుష్ స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో..

గుంటూరు, డిసెంబర్ 31: వ్యాయామంతో శరీరంలో వివిధ రకాల నొప్పులకు స్వస్తి పలకవచ్చని ఆరుష్ స్పైన్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ పలుకూరి నాగేంద్ర సూచించారు. బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ఆరుష్ స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో నొప్పులు లేకుండా జీవితాన్ని ఆస్వాదించాలని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నొప్పుల నివారణకు తీసుకోవాల్సిన సూచనలపై బ్రోచర్‌లను పంపిణీ చేశారు. అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కొత్తమాసు శ్రీనివాసరావు, లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు లాల్ వజీర్, మాజీ శాసన సభ్యుడు చదలవాడ జయరాంబాబు, ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు, నగేష్ కన్నా పాల్గొన్నారు.

**కార్పొరేషన్ హెల్ప్ లైన్**

| | | | |
|---|---|---|---|
| అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్) | 9849908386 | ఎంహెచ్‌వో -2(పశ్చిమ) | 9177001865 |
| డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్) | 9849908364 | బయాలజిస్ట్- | 9849908366 |
| సూపరింటెండెంట్ ఇంజనీర్ | 9849908400 | మేనేజర్ - | 9849908374 |
| సిటీ ప్లానర్ | 9959666914 | ఫిర్యాదుల విభాగం - | 0863 -2345103 |
| ఎంహెచ్‌వో-1(తూర్పు) | 9849908398 | | |

# నూతన సంవత్సర ఉత్సాహం



గుంటూరు, డిసెంబరు 31 : స్థానిక కంకర గుంట బ్రిడ్జి పక్కనున్న స్కైలైన్ అపార్ట్‌మెంట్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ మహిళలు, పిల్లలు, యువత ఆటపాటలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సాహాల మధ్య ఉల్లాసంగా గడిపారు. గుమ్మడి భార్గవి ఆధ్వర్యంలో అంధ కళాకారుల సంగీత విభావరి ఉర్రూతలూగించింది. కార్యక్రమంలో కొత్తమాసు మల్లికార్జునరావు, బొల్లా సురేష్, నరహరి శ్రీనివాసరావు, పటేల్, నార్నె సాంబశివరావు, అనిల్, మహమ్మద్ బాషా, శేషగిరిరావు, ఇంటూరి అనిల్, కూసమ్ శ్రీనివాసరెడ్డి, ఘంటా శేషు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర సంబరాల్లో యువతులు



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పాటలు పాడుతున్న అంధ కళాకారులు

● లాలాపేట, డిసెంబరు 31 : నూతన సంవత్సరం సందర్భంగా తూర్పు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది. లాలాపేట, కొత్తపేట, బస్టాండ్ సెంటర్, మార్కెట్ సెంటర్, ఏటుకూరు రోడ్డు ప్రాంతాల్లోని స్వీట్ షాపులు, బేకరీ దుకాణాలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పూలు, రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. కొనుగోలు దారులను ఆకర్షించేందుకు కేక్‌లను కొనుగోలు చేస్తే కూల్ డ్రింక్స్, ఐస్‌క్రీములు ఉచితమని ప్రకటించారు. కొనుగోలుదారులతో ఆయా షాపులు కళకళలాడుతున్నాయి.



లక్ష్మీపురంలోని ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ డొక్కా మాణిక్య వర ప్రసాద్ కార్యాలయంలో ఆదివారం 2018 నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్సీ వర ప్రసాద్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో కాకుమాను పున్నారావు, పేరేచర్ల మస్తాన్, సముద్రాల కోటేశ్వరరావు, గడ్డం కిరణ్, కంభంపాటి వినోద్ తదితరులు పాల్గొన్నారు. -గుంటూరు, డిసెంబరు 31



తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు శివనాగమల్లేశ్వరరావు అధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకులు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాకిరి చైతన్య, నగర తెలుగు యువత అశోక్, శ్రీకాంత్, మన్నవ వంశీ తదితరులు.
-గుంటూరు, డిసెంబరు 31



## దీక్షిత్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

గుంటూరు (సంగడిగుంట), డిసెంబరు 31 : దీక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యడ్లపల్లి శ్రీకృష్ణ ఉషశ్రీ దంపతులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా జైలర్ కాటూరి జవహర్‌బాబు అన్నారు. దీక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫ్యాన్సీ కల్యాణ మండపంలో పేదలకు దుస్తులు, రూ.10వేల ఆర్థిక సాయాన్ని, 54 మందికి దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ శ్రీకృష్ణ మాట్లాడుతూ, తమకున్న దానిలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ సీహెచ్ వేణు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జి.నాగేశ్వరరావు, కోట వెంకటేశ్వర్లు, గద్దె రాంబాబు, ఎం.అశోక్ పాల్గొన్నారు.

## ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

లాలాపేట(గుంటూరు), డిసెంబరు 31 : సీతానగర్‌లోని ఏపీ మెడికల్ రిప్రజంటేటివ్స్ అసోసియేషన్ హాల్లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎండీ ముస్తఫా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబశివరావు, ఐ. శ్రీనివాసరావు, లక్ష్మాచారి, ఆంజనేయులు, నాగరాజు, ప్రభాకరరావు, ఎల్‌వీ వెంకట్, నాగేంద్ర తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ రామకృష్ణ తన నివాసంలో బీసీ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మరదాప చంద్రశేఖరరావు, ప్రధాన కార్యదర్శి నట్టల హరిగోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.
- గుంటూరు, డిసెంబరు 31 (సంగడిగుంట) .

## నగరంలో నేడు

- ఉదయం 6 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ.
- ఉదయం 10 గంటలకు నెహ్రూనగర్ రైలు గేటు వద్ద ఉన్న చౌకధరల డిపోలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేయనున్న ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ జేఆర్ పుష్పరాజ్
- సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి వారి నాటకోత్సవాలు ప్రారంభం
- సాయంత్రం 6.30కు బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావై పై ఆధ్యాత్మిక ప్రవచనం

## మాస్టర్ మైండ్స్ వితరణ

గుంటూరు(విద్య), డిసెంబరు 31: మాస్టర్‌మైండ్స్ సీఏ విద్యాసంస్థ వారి సహకారంతో ఓ చిన్నరి హృదయ శస్త్ర చికిత్స కోసం రూ. 1,85,731 చెక్కును తండ్రి ఫయాజ్ అహ్మద్‌కు ఆదివారం డీఎస్పీ సరిత అందజేశారు. మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ తమ విద్యార్థుల సహకారం అభినందనీయమని విషయమన్నారు. చిన్నారికి సహాయం చేయాలనుకుంటే 88864-99387 నంబర్లో సంప్రదించాలని కోరారు. మాస్టర్‌మైండ్స్ యాజమాన్యానికి, విద్యార్థులకు డీఎస్పీ సరిత, చిన్నారి తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

## నిందితుల ఆత్మహత్యాయత్నం

● **బాలిక కిడ్నాప్ యత్నం కేసులో నిందితులు జీజీహెచ్‌లో చేరిక**
● **అరెస్టుకు అరండల్‌పేట పోలీసుల యత్నాలు**

గుంటూరు, డిసెంబరు 31 (సంగడిగుంట): అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక కిడ్నాప్ యత్నం కేసులో నిందితులు అనుమానాస్పద స్థితిలో ఆదివారం గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేరారు. రాజీవ్‌గాంధీనగర్ సమీపంలోని సమతానగర్‌కు చెందిన మద్దిరాల గోపీ, నవీన్, మరో యువకుడు తన మైనర్ కుమార్తె అపహరణకు యత్నించినట్లు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నేత డిసెంబరు 23న అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తుండగా శనివారం సాయంత్రం 3 గంటల సమయంలో జీజీహెచ్ అత్యవసర సేవల విభాగానికి నవీన్, గోపీ పురుగు మందు తాగి వచ్చారు. వచ్చిన వెంటనే డాక్టర్లపై దాడికి ప్రయత్నించి దురుసుగా ప్రవర్తించి వెంటనే అక్కడి నుంచి వెళ్ళిపోయారు. అయితే వారు నిందితులన్న సంగతి ఎవరికీ తెలియదు. ఆదివారం ఉదయం అరండల్‌పేట పోలీసులు వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం సమయంలో టిఫిన్ చేసిన ఇద్దరూ స్పృహ కోల్పోయినట్లు పడిపోయారు. వెంటనే జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. వీరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాలిక తండ్రి భయపెట్టి నందువల్లే వీరిద్దరూ ఆత్మహత్యకు యత్నించారని నిందితుల బంధువులు ఆరోపించారు. నిందితులు శనివారం ఆత్మహత్యాయత్నం చేసి, దాని ఫలితంగానే ఆదివారం స్టేషన్ వద్ద నీరసంతో పడిపోయి ఉంటారని భావిస్తున్నట్లు అరండల్‌పేట సీఐ శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో పురుగు మందు తాగలేదనీ, శనివారం నాటి ఘటన ప్రభావం ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. నిందితులు డిశ్చార్జ్ కాగానే అరెస్టు చేస్తామని అన్నారు.



జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న నవీన్



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మద్దిరాల గోపీ

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

గుంటూరు (సంగడిగుంట), డిసెంబరు 31: పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆలూరి కోటేశ్వరరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆదివారం 32వ డివిజన్ అధ్యక్షుడు బాలూనాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలన్నారు. శ్యామలానగర్‌లో ఈసందర్భంగా 500 మొక్కలు నాటారు. కార్యక్రమంలో తుళ్ళూరి సూరిబాబు, దారవత్ నాయక్, లోక్‌నాయక్, శివనాగేశ్వరరావు, శేషగిరి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఆలూరి కోటేశ్వరరావు తదితరులు

# ఆకట్టుకున్న దేశభక్తి బృంద గీతాల పోటీ

గుంటూరు(సాంస్కృతికం), డిసెంబర్ 31: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సంస్కారభారతి నగర శాఖ ఆధ్వర్యంలో భరత మాత పూజా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం విద్యార్థులకు దేశభక్తి బృంద గీతాల పోటీ జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీలు రెండు విభాగాల్లో నిర్వహించారు. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు, ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, పర్యవేక్షించారు.




గీతాలాపన చేస్తున్న విద్యార్థినులు

# వైసీపీ నేతలు తీరు మార్చుకోవాలి

● టీడీపీనేత కోడెల శివరాం

గుంటూరు, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలోనైనా వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే అడ్రస్ గల్లంతవటం ఖాయమని టీడీపీ నేత కోడెల శివరాం పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్షం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలే తప్ప లేనిపోని నిందలను వేయటం తగదన్నారు. 2018లోనైనా వైసీపీ నేతలు తీరు మార్చుకొని ప్రభుత్వానికి సలహాలిచ్చి మంచి ప్రతిపక్షంగా మనగాలని కోడెల శివరాం హితవు పలికారు.

# ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన మాణిక్యవరప్రసాద్

ఆటో ప్రమాదంలో గాయపడిన ఫిరంగిపురం విద్యార్థులను లలితా హాస్పిటల్‌లో పరామర్శించిన రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ (గుంటూరు)



# నూతన సంవత్సర వేడుకలు



గుంటూరు, డిసెంబరు 31 : గుంటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్, ఎంపిపి తోట లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

## బహిరంగ ప్రకటన

నా క్లయింటు యైన కలవకొల్లు శివశంకర్ S/o నాగేశ్వరరావు గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామములో పూర్వీకుల నుండి సంక్రమించిన 0.36 సెంటుల వ్యవసాయ భూమిని డి.నెం.234/8 ని కలిగియున్నారు. నా క్లయింటు తండ్రిగారైన నాగేశ్వరరావు గారి పేరుతో సదురు భూమికి పట్టాదారు పాస్‌బుక్ నెం.170944 యివ్వబడియున్నది. కాని సదరు పాస్ బుక్‌ను పోగొట్టుకున్నట్లు 2015 మే నెలలో తాడికొండ గ్రామంలో పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇచ్చియున్నారు. కనుక సదరు విషయం గూర్చి యవరికైనను వివరములు తెలిసిన యెడల లేదా ఆక్షేపం యున్న యెడల నాకు గాని లేదా నా క్లయింటు గాని సంప్రదించవలసియున్నది. వారం రోజులలోగా.

గుంటూరు, 31-12-2017

చిగురుపాటి రవీంద్రబాబు అడ్వకేట్,
2వ ఫ్లోర్ రఘుమాన్షన్, 4/1 బ్రాడీపేట,
గుంటూరు, ఫోన్: 9985177987

## అర్బన్ ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

గుంటూరు, డిసెంబరు 31 : మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు సముద్రాల కోటేశ్వరరావు ఆదివారం అర్బన్ ఎస్పీ విజయరావుకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి వినోద్, సాగర్, సీహెచ్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



## శారీరక నొప్పులకు ఫిజియోథెరపీతో చెక్

గుంటూరు (మెడికల్), డిసెంబర్ 31: చిన్నా పెద్ద అందరినీ వేధిస్తున్న పలు దీర్ఘకాలిక శారీరక నొప్పులకు ఫిజియోథెరపీ వైద్యమే చక్కటి పరిష్కారమని ఏపీ ఫిజియోథెరపిస్టుల సంఘం అధ్యక్షుడు బీ నాగసతీష్ తెలిపారు. అరండల్ పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఫిజియోథెరపీ అవగాహన ఆరోగ్యసభలో ఆయన ప్రసంగించారు. అధ్యాపకులు సీహెచ్ సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. చిన్నపిల్లల్లో జన్యులోపాలు, కాన్పులో వచ్చే ఇబ్బందులతో ఎదుగుదల లోపాలు, వృద్ధుల్లో కీళ్లు, కండరాలు, నరాల నొప్పులను ఆధునిక ఫిజియోథెరపీ వైద్యం ద్వారా నయం చేయవచ్చని నాగసతీష్ తెలిపారు. దీర్ఘకాలంగా వేధించే నడుం, మెడ నొప్పులు, కాలు జాలు, తిమ్మిర్లు వంటి సమస్యలకు కంప్రెషన్ థెరపీ ద్వారా ఉపశమనం కలిగించవచ్చన్నారు. వివిధ రకాల కండరాలు, లిగమెంట్ల సమస్యలకు డ్రై నీడ్లింగ్, కప్పింగ్ థెరపీ ద్వారా చికిత్సలు చేయచవచ్చన్నారు. రొమ్ము కేన్సర్ మహిళలకు చేసే మ్యాసెక్టమీ శస్త్రచికిత్స అనంతరం వచ్చే లింఫ్ నాళ సమస్యలను కంప్రెషన్, బ్యాండేజ్ థెరపీతో పరిష్కరించవచ్చన్నారు. గర్భిణులకు కాన్పు సులభంగా అయ్యేందుకు ప్రసవానికి ముందు కొన్ని శారీరక వ్యాయామాలు చేయిస్తామని ఫిజియోథెరపిస్ట్ నాగసతీష్ పేర్కొన్నారు. యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఫిజియోథెరపీతో బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో కూడా ఫిజియోథెరపీ సెంటర్లు పని చేస్తున్నట్లు ఆయన వివరించారు. సభలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న ఫిజియోథెరపిస్ట్ నాగసతీష్

### ఆరుష్ స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో..

గుంటూరు, డిసెంబర్ 31: వ్యాయామంతో శరీరంలో వివిధ రకాల నొప్పులకు స్వస్తి పలకవచ్చని ఆరుష్ స్పైన్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ పలుకూరి నాగేంద్ర సూచించారు. బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ఆరుష్ స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో నొప్పులు లేకుండా జీవితాన్ని ఆస్వాదించాలని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నొప్పుల నివారణకు తీసుకోవాల్సిన సూచనలపై బ్రోచర్‌లను పంపిణీ చేశారు. అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కొత్తమాసు శ్రీనివాసరావు, లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు లాల్ వజీర్, మాజీ శాసన సభ్యుడు చదలవాడ జయరాంబాబు, ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు, నగేష్ కన్నా పాల్గొన్నారు.















# ప్రజల నమ్మకం చూరగొన్న ప్రభుత్వాసుపత్రి

● ఏడాదిలో పది శాతం పెరిగిన సర్జరీలు
● 20 శాతం పెరిగిన అవుట్ పేషెంట్ల సంఖ్య
● ఎమ్మార్ఐ రాకతో ఈ ఏడాది విస్తృతం కానున్న సేవలు

గుంటూరు(సంగడిగుంట):

ఎన్నో ఏళ్లుగా జిల్లా ప్రజలకే కాకుండా చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు సైతం విలువైన వైద్య సేవలందిస్తున్న గుంటూరు సమగ్ర ప్రభుత్వ వైద్యశాలపై ఇటీవల కాలంలో ప్రజలకు మరింత విశ్వాసం ఏర్పడుతోంది. సూపర్ స్పెషాలిటీ సేవలు ఎక్కువ విభాగాల్లో అందుబాటులోకి రావడం... దాతల సహకారంతో పలు విభాగాల్లో విలువైన వైద్య పరికరాలు సమకూరడం ఇందుకు కారణం. అన్నింటికన్నా మిన్నగా జీజీహెచ్‌కి పొదిల ప్రసాద్ బ్లాక్ వజ్రాభరణంగా మారింది. ఈ బ్లాక్‌లో గుండె, మెదడు, గ్యాస్ట్రో ఎంటరాలజీ, క్యాజువాలిటీ సేవలు లభించడం, కార్పొరేట్ స్థాయిలో భవన నిర్మాణం ఉండడం వలన పేద వర్గాలకు చెందిన వారే కాకుండా మిగిలిన వారు కూడా ఇక్కడ చికిత్సలు పొందుతున్నారు.

జీజీహెచ్‌లో 2016లో 12,895 ఆపరేషన్‌లు నిర్వహించగా ఆ సంఖ్య 2017లో 14,436గా నమోదైంది. అంటే ఏడాదిలో 1,441 సర్జరీలు ఎక్కువ జరిగాయి. ఈ సంఖ్య ఆసుపత్రిలో లభిస్తున్న సేవలను సూచిస్తోంది. అవుట్ పేషెంట్ల సంఖ్య 20 శాతానికిపైగా పెరిగింది. 2016 నవంబర్‌లో 66 వేల మంది ఓపీ విభాగానికి రాగా 2017లో ఈ సంఖ్య 76,558గా నమోదైంది. ఈ సంఖ్య ప్రతి నెలా పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా ఈ ఏడాది మోకీలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా చేయడంతో ఆర్థోపెడిక్ వార్డులో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇప్పటి వరకు ఎమ్మార్ఐ సదుపాయం లేకపోవడంతో రోగులు పలు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అత్యవసర సేవల విభాగంలో రోడ్డు ప్రమాదాలకు గురైన సమయాల్లో ఎమ్మార్ఐ సదుపాయం లేకపోవడం వలన ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి

## ఈ ఏడాది మరిన్ని సేవలు అందుబాటులోకి..

● సూపరింటెండెంట్ డాక్టర్ రాజు నాయుడు

ఈ ఏడాది నుంచి జీజీహెచ్‌లో ఎమ్మార్ఐ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఎమ్మార్ఐ ఈ ఏడాది అందుబాటులోకి రావడం వలన న్యూరాలజీ, ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ వంటి కీలక విభాగాల్లో సేవలు విస్తృతం కానున్నాయి. ఇదే కాకుండా ముఖ్యంగా క్యాన్సర్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ ఏడాది జీజీహెచ్‌లో పరిష్కారం లభిస్తుంది. నాట్కో ఫార్మా అధినేత నిర్మిస్తున్న క్యాన్సర్ బ్లాక్, దానిలో ఏర్పాటు చేయనున్న రూ. 16.50 కోట్ల విలువైన లీనియర్ యాక్సిలేటర్‌తో వ్యాధి నిర్ధారణ, చికిత్సలు అందుబాటులోకి రానున్నాయి. ఇది ఈ ప్రాంత వాసులకు వరంగా మారనుంది. అగ్ని ప్రమాద బాధితులకు ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు ఐసీయూ విభాగం లేదు. ఈ ఏడాది 30 బెడ్లతో బర్న్స్ వార్డు నిర్మాణం కానుంది. దీనివలన అగ్ని ప్రమాదానికి గురైన వారిని ప్రత్యేక విభాగంలో ఉంచి చికిత్స అందించే అవకాశం లభిస్తుంది. దీనితో రోగులు త్వరగా కోలుకునే అవకాశాలు పెరుగుతాయి. గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో చిన్న పేగుల్లో రక్తస్రావం జరుగుతున్నప్పుడు అరికట్టడానికి అవసరమైన సుమారు రూ. 5 కోట్ల విలువైన వైద్య పరికరాలు మరో నెలలో జీజీహెచ్‌లో ఏర్పాటు కానున్నాయి. వీటన్నింటితో గతేడాది కన్నా మెరుగైన సేవలందించి ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఉన్నాం.

## రైల్లో దొంగతనం జరిగిందా..

# వెంటనే 182కు సమాచారం ఇవ్వండి



● ఆలస్యమైతే దొంగలు పారిపోయే అవకాశం
● ఆర్‌పీఎఫ్ సీఐ శ్రీనివాసరావు

గుంటూరు (సంగడిగుంట): రైళ్లలో ప్రయాణ సమయాల్లో దొంగల బారిన పడితే వెంటనే 182 నంబరుకు సమాచారం ఇవ్వాలి. దీని వల్ల దొంగలను పట్టుకోవడానికి అవకాశాలు ఎక్కువ. గత కొంతకాలంగా దొంగల బారిన పడిన బాధితులు దగ్గర్లోని పెద్ద రైల్వేస్టేషన్ వచ్చినప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో నిందితులు తప్పించుకునే అవకాశం ఉంది. అలా కాకుండా వెంటనే సమాచారం ఇస్తే దొంగలను పట్టుకునేందుకు సమయం ఉంటుంది. దొంగలు తప్పుకునే అవకాశం ఉన్న ప్రాంతాలకు కూడా చేరుకుంటాం. దీనివలన నిందితులు త్వరగా దొరికే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళలు ప్రయాణ సమయంలో మెయిన్ డోర్‌లకు దగ్గర ఉన్న కిటికీల వద్ద కూర్చునేటప్పుడు ఆభరణాలను జాగ్రత్త చేసుకోవాలి. దొంగలు డోర్‌ల వద్ద కూర్చున్న మహిళల ఆభరణాలు లాక్కుని డోర్‌లోంచి దిగిపోతున్నారు. గతంలో బిహార్, ఉత్తరప్రదేశ్ నుంచి ప్రత్యేక బృందాలు వచ్చి ఈ ఘాతుకాలకు పాల్పడేవి. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చిన ముఠాలు పచ్చబొట్లు వేస్తామంటూ వచ్చి రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నాయి. ఈ ముఠా పది మంది వరకు ఉండి టార్గెట్ చేసిన మహిళకు చుట్టూ నిలబడతారు. ఒకరికొకరు అపరిచితుల్లా ఉండి ఒకరు ఒక ప్రత్యేక పరికరంతో ఆభరణాన్ని కత్తిరిస్తారు. ఈ ఆభరణం కత్తిరించే సమయంలో ఎటువంటి స్పర్శ లేకుండా జాగ్రత్త పడుతున్నారు. మరొకరు మరోవైపు నుంచి లాగివేస్తారు. ఇది మరో మనిషికి కనిపించకుండా చుట్టూ మిగిలినవారు ఉంటారు. ఈ ముఠాలు ఎక్కువగా రైలు ఎక్కేటప్పుడు వ్యక్తులను టార్గెట్ చేస్తారు. అందువల్ల రైలు ఎక్కే సమయంలో కూడా చుట్టుపక్కల ఉన్న వ్యక్తులను పరిశీలించుకోవడం మంచిది.

# కొత్త.. కొత్తగా..



గిటార్ ఆకృతిలో కేక్

- న్యూ ఇయర్‌కు కేక్‌లు, స్వీట్లు సిద్ధం
- బేకరీల్లో ఆర్డర్లే.. ఆర్డర్లు
- కేక్‌లకు కూల్‌డ్రింక్స్ ఆఫర్లు
- ఎలక్ట్రానిక్ గృహోపకరణాలకు ఆఫర్లే

గుంటూరు: నూతన సంవత్సర వేడుకలకు గుంటూరు జిల్లా ముస్తాబవుతోంది. రెండురోజుల ముందు నుంచే నగరంలో నూతన సంవత్సర సందడి నెలకొంది. బేకరీలు, స్వీట్ షాపుల నుంచి వస్త్ర దుకాణాలు, మొబైల్ షాపులు ఇతర వాణిజ్య సంస్థలన్నీ ప్రత్యేక ఆఫర్లతో కొనుగోలుదారులకు స్వాగతం పలుకుతున్నాయి. ఇప్పటికే మొబైల్ షాపులు, బేకరీలు, వస్త్ర దుకాణాలు పలు షోరూమ్‌లు ఆఫర్ల ప్రకనటలు చేస్తున్నాయి. రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతో అలంకరించి నూతన సంవత్సర వేడుకలకు నూతన శోభను తీసుకొస్తున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకేందుకు ప్రజలు ఆదివారం అర్ధరాత్రి వేడుకలు జరుపుకుంటున్నారు.

**ఆకట్టుకునే ఆకృతుల్లో కేక్‌లు...**

నూతన సంవత్సరం పురస్కరించుకొని నగరంలో బేకరీలు, స్వీట్ షాపులు కళకళలాడుతున్నాయి. బేకరీల్లో కేక్‌ల కోసం ఆర్డర్లపై ఆర్డర్లు వస్తున్నాయి. నూతన సంవత్సరం 2018 పేరుతో వివిధ రంగుల్లో ఆకట్టుకునే ఆకృతుల్లో కేక్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. చాక్లెట్, కూల్ కేక్, ఫ్రూట్‌సలాడ్ కేక్‌లు ఇతర వెరైటీ ఫ్లేవర్స్‌లో కేక్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. కిలో రూ.200 నుంచి రూ.వెయ్యిల పైమాటే ఉండే కేక్‌లు ఉంటున్నాయి. మరో వైపు స్వీట్లు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు. పావుకిలో నుంచి రెండు కిలోల స్వీట్ ప్యాక్‌లు సిద్ధం చేస్తున్నారు. నగరలో పేరొందిన ప్రముఖ స్వీట్, బేకరీలలో ఇప్పటికే న్యూఇయర్ వేడుకలకు స్వీట్లు, కేక్‌లను సిద్ధం చేసే పనిలో ఉన్నాయి. గుంటూరు నగరంలో బ్రాడీపేట, అరండల్‌పేట, లక్ష్మీపురం, గుజ్జనగుండ్ల, బృందావన్‌గార్డెన్స్, కొరిటపాడు, అమరావతి రోడ్డు, లాలాపేట, కొత్తపేట, బస్టాండ్ ఏరియాల్లో న్యూ ఇయర్ వేడుకలకు స్వీట్, బేకరీ షాపులకు నూతన శోభను తీసుకొచ్చారు.

**కొనుగోలుదారులను ఆకట్టుకునే ఆఫర్లు**

న్యూఇయర్‌కు కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు షోరూమ్‌లు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. కిలో కేక్‌కు కొందరు అరలీటర్, మరికొందరు లీటర్‌లు ఆఫర్లు ఇస్తున్నారు. మొబైల్ షాపుల్లోనూ ఆఫర్ల ప్రకటనలు చేస్తున్నారు. ఒక మొబైల్ కొంటే మరో మొబైల్ ఉచితమంటూ ప్రకటనలు చేస్తున్నారు. అలాగే మొబైల్ ధరల్లోనూ ఆఫర్లు ఇస్తున్నారు. ఎలక్ట్రానిక్ గృహోపకరణాలైన ఎల్‌ఈడీ టీవీలు, రిఫ్రిజిరేటర్‌లు, వాషింగ్‌మెషీన్‌లు, ఏసీలు ఇతర వస్తువులను ఆఫర్లతో అందజేస్తున్నారు. రూపాయి చెల్లించి నెలవారీ ఇఎమ్ఐతో వస్తువులు కొనుగోలు చేసేలా ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. న్యూ ఇయర్ పురస్కరించుకొని ఆయా షోరూమ్‌లు, స్వీట్ షాపుల వద్ద సందడి వాతావరణం నెలకొన్నది.

## వహ్వా.. కేక్‌లు

*నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం*



మయూరి



డాన్సింగ్ డాల్

తెనాలి అర్బన్, డిసెంబర్ 30 : నూతన సంవత్సరం అనగానే ముందుగా గుర్తొచ్చేది కేక్‌లే. ఆంధ్రా ప్యారిస్‌లో ఈ ఏడాది తయారవుతున్న రకరకాల కేక్‌లు వహ్వా అంటూ నోరూరిస్తున్నాయి గతించిన ఏడాదికి వీడ్కోలు చెబుతూ, నూతన సంవత్సరానికి ముక్కోటి ఆశలతో స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరూ సంబరంలా కేక్‌ను కట్ చేయడం ఆనవాయితీగా మారింది. పట్టణంలో పలు పేరొందిన బేకరిలు, స్వీటు దుకాణాలు ఏర్పాటు కావడంతో వారు సిద్ధం చేసిన రకరకాల కేక్‌లు కేక పుట్టిస్తున్నాయి. ప్రజలను ఆకర్షించే విధంగా వినూత్న ఆకృతులు, విభిన్న రుచులతో కేక్‌లు తయారు చేసి మార్కెట్‌లో ఉంచారు. తెనాలి మార్కెట్‌లో కేక్‌ల తయారీలో గుర్తింపు పొందిన శశి సంస్థ శశి డెలిషియస్, స్వీట్ మ్యాజిక్, బెస్ట్ బేక్, బదరీ కేక్స్, అయ్యంగారి బేకరీలు రకరకాల ఆకృతులలో కేక్‌లను తయారు చేసి విక్రయించేందుకు సిద్ధం చేశారు.

## కేకు.. కేక..!

- ప్రతి వేడుకల్లోనూ కేక్ కటింగ్ తప్పనిసరి
- అభిరుచికి తగ్గట్టుగా విభిన్న రకాల కేకులు
- న్యూ ఇయర్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ

చిలకలూరిపేట అర్బన్, డిసెంబరు 30 : కేకు చాకుకు కూడా ముద్దొస్తోంది... నోటికి పనిచేప్పే ముందు కళ్ల ఆకలి కూడా తీరేలా సరికొత్త రూపాల్లో దర్శనమిస్తోంది. కాలానికి తగ్గట్టుగా అప్‌డేట్ అవుతున్న కేక్ బ్రేక్ మీ అంటూ అన్నివర్గాల వారినీ ఆకట్టుకుంటోంది. ఏళ్ల తరబడి దాదాపు ఒకే రకమైన కేకులు చూసిన వారికి ఈ డిజైన్లు మతి పోగొడుతున్నాయి.

**ట్రెండ్ మారిందోచ్...**

ఇప్పుడు పట్టణాలు, గ్రామాలలో న్యూ ఇయర్ సందర్భంగా బేకరీల్లో కొత్తకొత్త డిజైన్లలో కేకులు కొలువుదీరి కనిపిస్తున్నాయి. బ్రాండెడ్ షోరూమ్‌లైన రత్నబేకరీ, ఫైన్ బేకరీలతోపాటు పలు బేకరీల్లో క నా డా వ ం చి





నాణ్యమైన కేక్‌లు లభిస్తున్నాయి. వీటి ధరలు కూడా రూ.200 నుంచి రూ.1,500 వరకు ధరలు పలుకుతున్నాయి. ఆర్డర్‌లు ఇవ్వడమే తడువుగా ఫంక్షన్‌లకు తగ్గట్టుగా కేక్‌లను రెడీచేస్తున్నారు. పట్టణంలో మిక్సింగ్ కేక్‌లకే డిమాండ్ ఎక్కువ. వివిధ చిత్రాలతో కూడిన కేక్‌లు అందరినీ ఆకర్షిస్తున్నాయి. వెనీలా, బటర్ స్కాచ్, ఫైనాపిల్, బ్లాక్ కరెంట్, కస్టర్డ్ ఆపిల్ తదితర బ్రాండెడ్ కేక్‌లు మంచి రుచితో నోరూరిస్తున్నాయి.

**అభిరుచికి తగ్గట్టుగా**



గతంతో పోల్చుకుంటే ప్రజల అభిరుచులు మారాయి. వారి ఇష్టానికి తగ్గట్టుగానే వివిధ రకాల బ్రాండెడ్ కేక్‌లను అందచేస్తున్నాం. ఇప్పుడు ఇంటర్నెట్‌లో వారికి నచ్చిన కేక్‌లను కూడా ఆర్డర్ చేస్తున్నారు. యువత ఎక్కువగా వీకెండ్ సెలబ్రేషన్స్‌కు కేకులు తీసుకెళ్తున్నారు. ఆర్డర్ చేసిన వెంటనే కేకులను తయారుచేసి అందజేస్తున్నాం.

**- తవ్వా నాగేశ్వరరావు, రత్నా బేకరి యజమాని**



పెంగ్విన్ మోడల్

## చిలుకా... ఏ తోడు లేక!



నోరూరించే పంచదార చిలుకలు





గాజుల ఆకారంలో కేక్

- పంచదార చిలుకలకు కష్టకాలం
- కొరవడిన కొనుగోళ్లు
- భారంగా తయారీదారుల జీవనం
- సీజన్‌లోనూ తప్పని నష్టాలు

చిలకలూరిపేట అర్బన్, డిసెంబరు 30 : పంచదార చిలుక... శుభ కార్యాల్లో తప్పనిసరిగా ఉండాల్సిన పదార్థం.. వివాహ వేడుకైనా, షష్టి పూర్తి మహోత్సవమైనా.. దేవుడి సంబరమైనా ఈ చిలుక లేకపోతే అదో వెలితి. ఇప్పుడు ఆ చిలుకలకు కష్టకాలం వచ్చింది. ఇన్నాళ్లు వరుడి ఇంటికి వధువుకు తెచ్చే సారెతో పాటు దర్జాగా వచ్చిన చిలుకలకు ఇప్పుడు గిరాకి తగ్గింది. కొత్తదనం మోజు, పాత వాటిపై రోత కలిగలిపి ఈ తీపి జ్ఞాపకానికి చేదుకాలం దాపురించింది. ఇది తయారీదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంల వివాహ సమయంలో సారెలో బెల్లం అరిసెలు, చలివిడి, పంచదార చిలుకలు, పొంగులు, ఏనుగులు, హంసలు, గుర్రాలు వంటి తీపి పదార్థాలు బోలెడు పెట్టేవారు. కానీ ఈ లిస్టులో ఇప్పుడు పంచదార చిలుకలు స్థానం కోల్పోతున్నాయి.

**ఆ లుక్కే వేరు...**

గతంలో పంచదార పాకంతో తయారుచేసిన చిలుకలు, పొంగులు, హంసలు, గుర్రాలు వంటి ఆకారాలు ఎంతో ఆకర్షణగా ఉండేవి. వీటిలో ప్రధానంగా తెలుపు, ఎరుపు రంగులు ఉండేవి. పెళ్లి కూతురుతోపాటు వీటిని ఊరేగింపులో మహిళలు చేతులపై పళ్లేలు పెట్టుకొని వెళ్తుంటే కంటికి నిండుగా ఉండేది. ఇంటి వద్ద వివాహాల కంటే మండపాలు, కళ్యాణ వేదికల వద్ద పెళ్లిళ్లు ఎక్కువైపోవడంతో వధూవరుల ఊరేగింపులు తగ్గాయి. ఫలితంగా ఈ చిలుకల సందడి తగ్గిపోతూ వస్తుంది.

**కష్టాల్లో తయారీదారులు..**

చిలకలూరిపేటలో తాత ముత్తాతల నుంచి వచ్చిన సంప్రదాయ వృత్తిలో భాగంగా పంచదార చిలుకలు, పొంగులు తయారు చేస్తూ అక్కడే షాపులు పెట్టి విక్రయిస్తున్నారు. అయితే వీటికి ప్రస్తుతం డిమాండ్‌లేదు. సీజన్‌లో కూడా నెలకు రూ.15వేల మేరకు విక్రయాలు జరపలేని పరిస్థితి నెలకొంది. గతంలో కొనుగోలుదారులు చాలా ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చేవారు.

**వచ్చేది కూడా తక్కువ...**

ప్రస్తుతం కిలో పంచదార చిలుకలు రూ.70 మాత్రమే ధర ఉంది. పంచదార కిలో రూ.45లు ఉంది. కిలో పంచదారకు కేవలం కిలో మేర మాత్రమే పంచదార చిలుకలు తయారు అవుతాయి. ఇందులో తరుగు కూడా వస్తుంది. పూర్తిగా చిలకలు బాగుంటేనే ఆ కొంతమంది కొంటారు. లేకుంటే తయారీదారులకు అది కూడా నష్టమే.

**వ్యాపారాలు లేవు :**

గతంలో సీజన్‌లో ప్రతిరోజుకు రూ.4వేల మేర పంచదార చిలుకలు అమ్మేవాళ్లం. అప్పట్లో తయారీ పోనూ 50శాతం మేర రాబడి ఉండేది. ప్రస్తుతం వస్తు సామగ్రి ధరలు పెరిగాయి. పంచదార చిలుకల కొనుగోలు లేవు. ప్రతిరోజు రూ.200 వ్యాపారం కూడా జరగడం లేదు. మాతోటి కుటుంబాలు అన్నీ వలసబాట పట్టాయి.



**జంజనం రాఘువేంద్రరావు, తయారీదారుడు**


# ఇక ఆన్‌లైన్‌లో ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలు

## ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ఏఎన్‌యూ

**గుంటూరు(విద్య):** ప్రాథమిక దశ నుంచి పక్కా ప్రణాళికతో చదివితే డిగ్రీ వరకూ చేరుకుంటాం. ఆత్మవిశ్వాసంతో... తల్లిదండ్రుల ప్రోత్సాహంతో... అకుంఠిత శ్రమతో విద్యాభ్యాసం పూర్తిచేసి డిగ్రీ పట్టా సాధిస్తాం. ఇంటర్, డిగ్రీ తరగతుల ప్రవేశంలో ఎక్కడా పోటీపరీక్షలు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు. డిగ్రీ తరువాత పరిస్థితేంటీ? ఉన్నత విద్యలో అందుబాటులో ఉన్న విభిన్న కోర్సులేంటీ? ఉన్నత విద్య ప్రవేశం ఎలా ఉంటుంది. ఎలాంటి కోర్సులు ఎంచుకోవాలి? పీజీ ప్రవేశం కోసం వివిధ యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశ పరీక్ష (పీజీ సెట్)లో ఏస్థాయిలో పోటీ ఎదురవుతుంది. సంబంధిత పరీక్షను ఎలా ఎదుర్కోవాలి? ఏ సిలబస్‌లో పట్టు సాధించాలి.? ఇదీ ఇప్పటి వరకు డిగ్రీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థుల్లో మెదిలే ప్రశ్నలు. ఇక నుంచి మరో సవాలు వారికి ఎదురుకానుంది. ఇక పీజీ కోర్సులు ప్రవేశ పరీక్షలు మొత్తం ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి యోచిస్తోంది. నూతన సంవత్సరంలో ఆన్‌లైన్ పరీక్షలపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని డిగ్రీ కళాశాలల అధ్యాపకులు చెబుతున్నారు.

### నోటిఫికేషన్లకు ముందు ప్రణాళిక

ప్రతిష్టాత్మక పీజీ సెట్, ఐసెట్ నోటిఫికేషన్ ప్రతియేటా మార్చిలో వెలువడుతుంది. వచ్చే మార్చిలో పీజీ సెట్ నోటిఫికేషన్‌ను ఆచార్య నాగార్జున యూనివర్సిటీతో సహా అనేక వర్సిటీలు విడుదల చేస్తాయి. ఈ నేపథ్యంలో ఇంతకంటే ముందే ఆన్‌లైన్ పరీక్షలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే ఐసెట్ సైతం మార్చిలో విడుదల కానుంది. ఈ రెండు ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలతోనే ఉన్నత విద్యలోని కోర్సులన్నీ ముడిపడి ఉన్నాయి. దీంతో ఆయా ప్రవేశ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంది. ఆయా కోర్సులకు నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలకు ప్రతియేటా వేలాది మంది విద్యార్థులు సిద్ధం అవుతుంటారు. దీంతో ముందస్తు ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాల్సిన పరిస్థితి తప్పదని అధ్యాపకులు సూచిస్తున్నారు.



### డిగ్రీస్థాయిలో పాఠ్యాంశాలే కీలకం...

పీజీ, ఐసెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే యూజీ (డిగ్రీ) సిలబస్‌పై పూర్తిస్థాయిలో పట్టు ఉండాలి. గతంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లోని ప్రశ్నపత్రాలు పరిశీలిస్తే ఈ అంశం సుస్పష్టమవుతుందని అధ్యాపకులు చెబుతున్నారు. దీంతో ఆయా సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులు డిగ్రీ పరీక్షలు పూర్తికాగానే నిర్లక్ష్యం వహించకుండా సదరు సిలబస్‌ను అధ్యయనం చేయాలి. అప్పుడే పీజీ ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించవచ్చని అధ్యాపకులు స్పష్టం చేస్తున్నారు. ఆర్ట్స్ సబ్జెక్టుల్లో కీలకమైన అర్థశాస్త్రం, ఆంగ్లం, చరిత్ర, తెలుగు, సోషియాలజీ, హిందీ, గ్రంథాలయశాస్త్రం తదితర సబ్జెక్టులకు పోటీ అధికంగా ఉంటుంది ఈ నేపథ్యంలో ప్రత్యేక శిక్షణ సైతం అవసరం. సైన్స్ సబ్జెక్టులైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, పర్యావరణ, జంతుశాస్త్రం, సాంఖ్యక శాస్త్రం తదితర సబ్జెక్టుల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసేవారి సంఖ్య వేలల్లోనే ఉంటుంది. దీంతో పోటీ పరీక్షలు ఎదుర్కోవాలంటే సరైన ప్రణాళికతో సిద్ధం కావాలి.

### వంద మార్కులతో ప్రశ్నపత్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలల్లో దాదాపు 5 వేల వరకు వివిధ విభాగాల్లో పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ (డీవోఏ) పీజీ ప్రవేశాల కోసం రూపొందించే ప్రశ్నపత్రం మొత్తం వంద మార్కులతో ఉంటుంది. అన్ని ప్రశ్నలూ అబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. విద్యార్థులు యూజీ సిలబస్‌పై మంచి అవగాహన పెంచుకుంటే ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించే అవకాశం ఉంది. బాగా డిమాండ్ ఉన్నటువంటి సబ్జెక్టుల్లో రెండంకెల ర్యాంకు తెచ్చుకుంటేనే యూవనివర్సిటీ క్యాంపస్‌లో ప్రవేశం లభిస్తుంది. ఆపై ర్యాంకుల విద్యార్థులు అనుబంధ కళాశాలల్లో సీట్లు ఎంచుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఐసెట్ ఆధారంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దాని అనుబంధ కళాశాలల్లో, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతాయి. ఒక్కడ ఒక్కో విభాగానికి ఆరవై సీట్ల వంతున మొత్తం 120 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఐసెట్‌లో 2వేల లోపు ర్యాంకు తెచ్చుకుంటే క్యాంపస్‌లో సీటు కైవసం చేసుకోవచ్చు.

# Define population and community

Jr. Inter Botany

CHAPTER-13

**ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES**

## VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

**Ans.** Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

**Ans.** Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

**Ans.** Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

**Ans.** Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

**Ans.** Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

**Ans.** Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

**Ans.** 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

**Ans.** In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

## SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

**Ans.** Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

**Ans.** Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

**Ans.** Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



**Y.Somaprasad Reddy**
Senior Faculty

4. **Write a brief account on classification of xero-phytes.**

**Ans.** Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

**Ans.** Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

**Ans.** Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

## Scholarship Alert

### Lok Sabha Research Fellowships 2018-19

**Category:** National
**Description:** To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
**Eligibility:** The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
**Prizes & Rewards:**INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purpose of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
**Last Date to Apply:** January 10, 2018
**Application:** Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
**Short Source URL:** http://www.b4s.in/AJ/LSR3

### Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

**Category:** National
**Description:** Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
**Eligibility:** Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
**Prizes & Rewards:** Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
**Last Date to Apply:** January 15, 2018
**Application:** Application can be submitted online.
**Short Source URL:** http://www.b4s.in/AJ/VTM1

### Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



**Category:** National
**Description:** Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
**Eligibility:** Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
**Prizes & Rewards:** Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
**Last Date to Apply:** January 15, 2018
**Application:** Applications can be made online only.
**Short Source URL:** http://www.b4s.in/AJ/HAS3

**Courtesy:** www.buddy4study.com

# రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

## ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు — సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు — సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

## మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

**1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?**
ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు
సమాధానం : (బి)
**వివరణ :** ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

**2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?**
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్
సమాధానం : (డి)
**వివరణ :** అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

**3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?**
ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు
సమాధానం : (ఎ)
**వివరణ :** అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

**4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?**
ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ
సమాధానం : (బి)
**వివరణ :** అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

**5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
సమాధానం : (సి)
**వివరణః** అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

## రీజనింగ్

**6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు
సమాధానం : (ఎ)
**వివరణ :** అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

**7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?**
ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె
సమాధానం : (సి)
**వివరణ :**ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

**8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?**
ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు
సమాధానం : (డి)
**వివరణః** ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది.
ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

**9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?**
ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు
సమాధానం : (బి)
**వివరణః** అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

## అడ్మిషన్స్

### ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**విభాగాలు:** మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
**అర్హత:** సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
**దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
**చివరి తేదీ:** 2018 జనవరి 20
**చిరునామా:** Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
**వెబ్‌సైట్:**http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

### ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.
జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
**విభాగాలు:** డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
**విభాగాలు:** డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
**చివరి తేదీ:** 2018 జనవరి 25
**వెబ్‌సైట్:** http://www.ftiindia.com/admission.html




# 365 రోజుల గిఫ్ట్!



**న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...**

## కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

## చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

## ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





## ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

## ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

**హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!**

## ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




## సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ




— — దారి కనుక్కోండి

## రంగులు వేయండి



## పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

## పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

**భావం :** చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

## జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ..............
2. ESFRH ▶ ..............
3. ASTRT ▶ ..............
4. PTYAR ▶ ..............
5. ENFIDRS ▶ ..............

### జవాబులు


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

## సూక్తి


జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

## బొమ్మ గీయండి



## చుక్కలు కలపండి



# సరళం... వేగిరం...!

**రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా అందే సేవల్లో వేగం, పారదర్శకత పెంచేలా రాష్ట్రప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త విధానాన్ని అమల్లోకి తెస్తోంది. తాజాగా మరికొన్ని కీలక సంస్కరణలు తీసుకొచ్చింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లపై ముందడుగు వేస్తోంది. అలాగే భూములు, క్రయవిక్రయాలు, తనఖాలకు అవసరమైన ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ), ఇతర నకళ్లను ఆన్‌లైన్‌లో పొందే వెసులుబాటు కల్పిస్తోంది. పైగా వీటిని ఉచితంగా పొందేలా చర్యలు చేపడుతోంది.**

**చిలకలూరిపేట అర్బన్ :** జిల్లాలో సగటున ప్రతి నెలా 15వేలకు పైగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నెలకు సుమారు రూ.50 కోట్ల మేర ఆదాయం సమకూరుతుంది. అయితే ఈసీలు, నకళ్ల ద్వారా ఏటా రూ.80 లక్షల ఆదాయం వస్తుంది. అయితే ప్రభుత్వ నిర్ణయంతో ఈ ఆదాయాన్ని రిజిస్ట్రేషన్ శాఖ కోల్పోనుంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానంలో సంబంధిత జిల్లా, మండలం, గ్రామం పేరు, సర్వే సంఖ్య నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలు ఆధారంగా చెల్లించాల్సిన రుసుముల వివరాలు కంప్యూటర్‌లో కనిపిస్తాయి. వాటిని ఆన్‌లైన్‌లో చెల్లిస్తే దస్తావేజు సిద్ధమైపోతుంది. నిర్దేశిత సమయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.

## లేఖర్ల ప్రమేయం లేకుండా...

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆస్తుల క్రయ, విక్రయలతోపాటు ఏ పని జరగాలన్నా దస్తావేజు లేఖర్లను ఆశ్రయించడం పరిపాటిగా మారింది. కార్యాలయాల పక్కనే దుకాణాలు ఏర్పాటుచేసుకుని వారు వృత్తి కొనసాగిస్తున్నారు. ఈసీ, ఇతర నకళ్లు, రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములతోపాటు లేఖర్లకు కూడా నిర్ణీత మొత్తం సమర్పించుకోవాల్సి వస్తుంది. ఈ క్రమంలో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చర్యలు చేపడుతూనే ఉంది. ఇదే తరహాలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేసేందుకు ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో నిర్దేశిత వివరాలను పొందుపరిస్తే దస్తావేజు సిద్ధమయ్యేలా కొత్త విధానానికి రూపకల్పన చేశారు. దీనికి ముఖ్యమంత్రి కూడా ఆమోదం తెలపడంతో నూతన సంవత్సరం నుంచి దీనిని అమలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలపై ఉత్తర్వులు జారీచేశారు. దస్తావేజుల తయారీకి సంబంధించిన నమూనాను సిద్ధం చేశారు. విక్రయ, కొనుగోలుదారుల ఆధార్ వివరాలు పొందుపరిస్తే వారి పేర్లు, చిరునామాలు దస్తావేజులో నమోదయ్యేలా దీనిని రూపొందించారు.

**● ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లపై ముందడుగు**

**● ఉచితంగా ఈసీ, నకళ్లు**

**● అమలుకు సన్నాహాలు**

ఈసీలు, నకళ్లు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా జారీ చేసే విధానం వల్ల ప్రభుత్వం లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం కంప్యూటరైజ్డ్ నకలుకు రూ.320, లిఖితపూర్వకంగా ఇచ్చే నకలుకు రూ.200 వంతున చెల్లిస్తున్నారు. రిజిస్ట్రేషన్ జరిగి 30 సంవత్సరాలు దాటిన భూములు, ఆస్తులకు అయితే రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ విధానంతో జిల్లాలో రూ.80లక్షల వరకు ఆదాయం కోల్పోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ప్రజలకు ఉపయుక్తం



నూతన విధానంపై ఇప్పటికే జారీఅయింది. దీనికి సంబంధించి మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ఇందుకు సంబంధించిన కంప్యూటర్ సాఫ్ట్‌వేరును కూడా సిద్ధం చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కొత్త విధానం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**- చావలి బాలస్వామి,**
**జిల్లా రిజిస్ట్రార్, నరసరావుపేట**



ఆంధ్రజ్యోతి గుంటూరు : నూతన సంవత్సరం వచ్చేస్తుందంటే ఎంతో హడావిడిగా ఉంటాం. కొత్త సంవత్సరంలో కొంగొత్త

# యువతను చైతన్యపర్చడానికి ప్రాధాన్యం ఇస్తా

నిర్ణయాలు తీసుకువాలని అందరూ అనుకోవడం సహజం. అదే ఉన్నతాధికారులుగా ఉన్నవారు తీసుకునే నిర్ణయాల వల్ల అనేక మందికి ప్రయోజనం చేకూరుతుంది. నూతన సంవత్సరం 2018లో చేపట్టే అంశాలపై ఇద్దరు ఐఏఎస్ అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారిలా...

### యువతను చైతన్యపరుస్తా

సమాజంలో యువత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. అందుకు అనుగుణంగా ప్రణాళికను తయారుచేసుకోవాలి. సమాజ సేవలో యువత పాల్గొనాలి. సాఫ్ట్‌వేర్ రంగంతోపాటు ప్రజాసేవ, ప్రభుత్వ సర్వీసుల వైపు మొగ్గుచూపాలి. సమాజానికి మనం ఏం చేశాం అనే భావనను పెంచుకోవాలి. గుంటూరు పరిసర ప్రాంతాల్లో సివిల్స్‌కు హాజరయ్యే విద్యార్థులకు తగిన గైడెన్స్ ఇస్తా. ఐఏఎస్, ఐపీఎస్‌కు ఎంపిక కావడానికి ప్రధానంగా విద్యార్థుల్లో దృఢమైన లక్ష్యసాధన ఉండాలి. ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రావడం కోసం 2018లో కృషి చేస్తా.. యువత ఎవరైనా ప్రభుత్వ పోటీ పరీక్షలకు హాజరయ్యేవారు చేపట్టాల్సిన ప్రణాళిక ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తా.

**- అద్దంకి శ్రీధర్‌బాబు, పొగాకు బోర్డు కార్యదర్శి**

## రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యలు ఏర్పాటుపై దృష్టి



రాష్ట్రప్రభుత్వం ఉద్యాన పంటలకు ప్రాధాన్యం ఇస్తోంది. వ్యవసాయ పంటల కంటే ఉద్యాన పంటల్లో ఆదాయం ఎక్కువ. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడం... దాంతో పాటు మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తాం... 2018లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యలు (ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ - ఎఫ్‌పీవో)లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తాం. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను ఉద్యాన పంటల హబ్‌గా మార్చడానికి ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలను 2018లో అమలుచేయడానికి కృషి చేస్తాం.

**- చిరంజీవి చౌదరి, ఉద్యాన శాఖ కమిషనర్**

# పెండింగ్ ప్రాజెక్టుల మంజూరు

- ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారానే అభివృద్ధి పనులు
- మున్సిపాలిటీలకు ఖర్చు లేకుండానే డీపీఆర్‌లు
- మున్సిపల్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె.కన్నబాబు

**గుంటూరు(కార్పొరేషన్):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు మంజూరు కావాల్సిన అన్ని రకాల పెండింగ్ ప్రాజెక్టులను మంజూరు చేస్తామని మున్సిపల్‌శాఖ డైరెక్టర్ కె. కన్నబాబు తెలిపారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ త్వరలో మరికొన్ని పథకాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు రానున్నాయన్నారు. మున్సిపాలిటీలలో ఖజానాకు సంబంధించి ఖర్చు చేస్తున్న ప్రతి పైసా పూర్తి పారదర్శకంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారానే అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి సంబంధించి తయారు చేస్తున్న డిటైల్డు ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)లను ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా జాతీయ కన్సల్టెన్సీలతోనే చేపిస్తున్నామన్నారు. మున్సిపాలిటీల్లో జరిగే అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వాములను చేస్తామని, ప్రజా విరాళంతోనే అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మున్సిపాలిటీల సుందరీకరణ, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాజధాని నిర్మాణ నేపథ్యంలో గుంటూరును సర్వతో ముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు పెద్దఎత్తున నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. స్ట్రామ్‌వాటర్, చెరువులు, పార్కులు, రిజర్వు స్థలాల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరవుతాయన్నారు. గతంలో మంజూరై నిలిచిపోయిన అధునాతన చేపల మార్కెట్, జంతు కబేళాకు తిరిగి నిధులు రాబడతామన్నారు. మున్సిపాలిటీలకు ఆర్థికంగా పరిపుష్టిని తెచ్చేందుకు, ఖర్చులు తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. అందులో భాగంగానే గతంలో ఉన్న సీ - బిల్లు విధానానికి స్వస్తి పలికామన్నారు.








రాజధాని ప్రాజెక్టులకే
**ప్రాధాన్యం**
- కలెక్టర్ కోన శశిధర్



ప్రజల్లో నమ్మకాన్ని
**పెంపొందిస్తాం**
- రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

III



మెరుగైన
**సేవలే లక్ష్యం**
- అర్బన్ ఎస్పీ విజయరావు



# నవ జీవితం



2017... తీపి, చేదు జ్ఞాపకాలు మిగిల్చి చరిత్రపుటల్లోకి జారుకుంది. నిన్నటి అనుభవాలే నేడు మార్గదర్శకాలై రేపటి భవితకు సోపానాలు వేస్తాయి. నవనవలాడుతూ నూతన వత్సరం అరుదెంచింది. సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు కొత్త సంవత్సరం వేదిక కాబోతోంది. ఈ వేదికపై మన బలం ఏమిటో మనం ఆకళింపు చేసుకుంటే విజయం మనదే. ఇంకెందుకు ఆలస్యం.. కొత్త ఆలోచనలకు సృజనాత్మకత జోడించి నవ భవితను నిర్మిద్దాం.. నిండుగా ఆస్వాదిద్దాం. హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ !!



2018 Happy New Year

- జీవన నైపుణ్యాలే పునాదులు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే
- పరిస్థితి మెరుగ్గా లేదని నివేదిక
- తొమ్మిది సూత్రాలే కీలకం

# నవ జీవితం..!

**భవనం బాగుండాలంటే.. పునాది గట్టిగా ఉండాలి.. మరి మనిషి జీవితం మెరుగ్గా ఉండాలంటే..? బాల్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలి. మొక్కై వంగనిది మానై వంగుతుందా..? అని పెద్దలు ఊరకనే అనలేదు. ఇది పోటీ ప్రపంచం. ఎప్పుడూ పరుగెత్తుతూనే ఉండాలి. అప్పుడే ఉన్నత స్థానాలకు ఎదుగుతాం. మరి ఉన్నత స్థానాలకు చేరడానికి ఏం చేయాలి..? చిన్నప్పటి నుంచే పిల్లలను ఎలా తీర్చిదిద్దాలి..? చదువుతో పాటు జీవిత పాఠాలు ఎలా నేర్పాలి..! అనేది కీలకం. జీవన నైపుణ్యం ఉంటే ఎడారిలో కూడా ఇసుక అమ్ముకుని బతకవచ్చు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జీవన నైపుణ్యాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...!**

- గుంటూరు (నల్లచెరువు)

ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశంలో జీవన నైపుణ్యంపై సమగ్ర సర్వే నిర్వహించింది. 125 కోట్ల భారతీయుల్లో వస్తున్న మార్పులు, పద్ధతులు, చదువు, ఆరోగ్యం తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. ఇందులో పిల్లలకు సరైన జీవన నైపుణ్యాలు చిన్ననాటి నుంచి నేర్పడం లేదని తేలింది. చదువుకునే రోజుల్లో పిల్లలను కేవలం రోబోల్లా తయారుచేస్తున్నారని తేల్చి చెప్పింది. అందుకే యువతరం అధిక సంఖ్యలో ఉన్నా భారతదేశం సరైన అభివృద్ధి సాధించలేకపోతుందని పేర్కొంది. మన నగరం నుంచి సైతం కొందరి సర్వేలను ఇందులో తీసుకున్న ఆరోగ్య సంస్థ పరిస్థితి ఇక్కడ కూడా ఏమంత గొప్పగా లేదని లెక్కలేసింది. రాజధాని జిల్లా కేంద్రంగా మారుతున్న నగరంలో యువత జీవన నైపుణ్యాలు గురించి అవగాహన ఏర్పరుచుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన జీవన నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటే మన భవిష్యత్తు బంగారమవుతుంది.

### 1 నీ బలమేంటో తెలుసుకో...!

మన గురించి మనం తెలుసుకోవడం మంచిది. తక్కువ చేసుకోవడం, ఎక్కువగా ఊహించుకోవడం సరికాదు. మన బలాలు, బలహీనతలు మనకు తెలియాలి. లోపాలను అధిగమించడానికి కసరత్తు చేయాలి. మనలోని బలాన్ని అవసరం మేరకు వినియోగించాలి. ఎలాంటి వాతావరణంలో, సమయంలో బలాలు, బలహీనతలు మనల్ని ఇబ్బందులు పెడుతున్నాయో గుర్తించి దాన్ని అధిగమించాలి.

### 2 మాటే మంత్రం

బాగా మాట్లాడగలిగే వ్యక్తి ఉన్నతంగా ఎదుగుతాడు. మనం మాట్లాడే మాట ఎదుటి వారు సమ్మతించేలా ఉండాలి. స్ఫూర్తిదాయకంగా మాట్లాడాలి. సమయానుకూలంగా వ్యవహరించాలి. భావాలను వ్యక్తీకరించడాకి, సమాజంలోని ఇతర వ్యక్తులతో చక్కగా మాట్లాడటానికి ఇది ఎంతో అవసరం. సంభాషణలతోనే కాకుండా సంకే
త ా
లతోనూ, శరీరంలోని అవయవాలతోనూ మాట్లాడవచ్చు. అప్పుడే బాగుంటుంది.

### 3 సమస్యకే చచ్చిపోతామా..!

సమస్య వస్తే కుంగిపోవడం భయస్తుల లక్షణం. జీవితం ఎత్తుపల్లాల మయం. ఒక పల్లం తరువాత మరో ఎత్తు కూడా వస్తుందని గుర్తించాలి. ఈ రోజు ఉన్న పరిస్థితి రేపు ఉండకపోవచ్చు. ఎలాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కోవాలి. సమస్య రాగానే భయపడకుండా దాని పరిష్కారానికి ఆలోచించాలి. స్వీయానుభవాలతో సమస్యకు పరిష్కార మార్గం కనుగొనాలి.

### 4 కోటి మందిలో ఒక్కడిగా...

నలుగురిలో నారాయణ, గుంపులో గోవిందా..!లా బతికేయడం దండగ. మన ఆలోచన ఎప్పుడూ కొత్తగా ఉండాలి. ఉపయోగపడేలా ఉండాలి. కొత్త విషయాన్ని తెలుసుకోవాలనే తపన ఉండాలి. విభిన్న ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు చోటుకల్పించాలి. అప్పుడే ప్రతిభ వెలుగులోకి వస్తుంది. సృజనాత్మకంగా ఆలోచిస్తే ఫలితాలు ఆత్మసంతృప్తిని కలుగజేస్తాయి. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనేలా చేస్తాయి.



### 5 ఉన్నది ఉన్నట్లుగా

సమాచారాన్ని, అనుభవాలను నిష్పక్షపాతంగా విశ్లేషించాలి. వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలుచుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. నిజాన్ని నిర్భయంగా చెప్పాలి. దానివల్ల వచ్చే కష్టనష్టాలు గుర్తించాలి. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి. ఆ ఆలోచన ఎప్పుడూ ఉన్నతంగా ఉండాలి.

### 6 విను... మాట్లాడు

నేను చెప్పిందే వినాలి..? నేను అనుకున్నదే జరగాలి...! అనుకోవడం మూర్ఖుల లక్షణం. ఎదుటి వారి అనుభవాలను, అనుభూతులను, ఇబ్బందులను, సంతోషాలను వినాలి. వాటిని అవగాహన చేసుకోవాలి. మన కంటే భిన్నంగా ఉండే వారిని కూడా అర్థం చేసుకోగలగాలి. సమాజంలోని వ్యక్తులతో మంచి సంబంధాలు ఉండాలి. ఎదుటివారి అవసరాలను, కోర్కెలను, అనుభూతులను అర్థం చేసుకోవడం ఉత్తముల లక్షణం.

### 7 నిర్ణయమే జీవితం

జీవితాన్ని నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దుకునేందుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఒక తప్పుడు నిర్ణయం జీవితాన్ని అంధకారంలోకి నెడుతుంది. ఒక ఉత్తమ నిర్ణయం జీవితాన్ని స్వర్గమయంగా మారుస్తుంది. అందుకే మంచి నిర్ణయం తీసుకోవడానికి ఆలోచించాలి. పెద్దల, నిపుణుల సలహా, ముందు చూపుతో నిర్ణయాలు తీసుకోవాలి.

### 8 ఒత్తిడిని తరిమేద్దామా...?


జీవితం ఒక సముద్రం. అందులో అన్ని రకాల జీవాలు ఉన్నట్లే.. జీవితంలో అన్ని అనుభవాలు, అన్ని అనుభూతులు ఉంటాయి. ఒక సంఘటన జరిగిన సమయంలో వెంటనే ఒత్తిడికి గురికావడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది. అంతకుమించి ఒనగూరే ప్రయోజనమేమీ ఉండదు. సంఘటన, మార్పును సవాలుగా స్వీకరించాలి. ఒత్తిడి వల్ల ఏకాగ్రత లోపం, గుండె వేగంగా కొట్టుకోవడం, నిద్రలేమి, ఆకలి లేకపోవడం, అతిగా తినడం వంటి లక్షణాలు వస్తాయి. ఇవి ఆత్మహత్యకు దారితీసేలా చేస్తాయి. కనుక తస్మాత్ జాగ్రత్త.

### 9 ఉద్వేగం అసలే వద్దు

ఉద్వేగాన్ని అదుపులో పెట్టుకోవడాన్ని సాధిస్తే జీవితంలో సగం విజయం సాధించినట్లే అంటారు ఒక యోగి. ఇది నిజమే అనిపిస్తుంది. మనిషి ఉద్వేగానికి సులభంగా లొంగిపోతాడు. కోపం, భయం, అసూయ, సంతోషం వంటి ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. ఇది పిల్లలకు ముఖ్యంగా నేర్పాలి. దీని వల్ల మానసిక ఆరోగ్యం కలుగుతుంది. ఉద్వేగ వ్యక్తీకరణ లేకుంటే తల్లిదండ్రుల మార్గదర్శకత్వం అవసరం అవుతుంది. దీన్ని అందించాలి.

### నేటి నుంచి ఇవి చేద్దామా..?

- రోల్ ప్లే
- బృంద చర్చలు
- మేధోమథనం
- వక్తృత్వం
- ఆటలు, క్రీడలు
- నిపుణుల ప్రదర్శనలు, వాటి అనుకరణ
- సామూహిక కృత్యాలు
- సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం
- నిపుణుల ఉపన్యాసాలు వినడం, పాటించడం
- దృశ్య, శ్రవణ పరికరాల పరిశీలన, ప్రదర్శన, చర్చ
- సెమినార్ల నిర్వహణ, పాల్గొనడం
- వివిధ అంశాలపై ప్రసంగాలు చేయడం
- అంతర్జాలం ద్వారా సమాచార సేకరణ చేయడం
- త్రిభాషా సూత్రాన్ని పాటించి భాషలపై పట్టు సాధించడం
- కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం, దినపత్రికలు చదవడం
- వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచుకోవడం, శిక్షణలు తీసుకోవడం



# రాజధాని ప్రాజెక్టులకే ప్రాధాన్యం

## రోడ్ల భూసేకరణకు ప్రథమ ప్రాధాన్యం ● గుంటూరుని గ్రీన్ సిటీగా మారుస్తాం : కలెక్టర్



**ఆంధ్రజ్యోతి - గుంటూరు:** 'అమరా వతి రాజధాని నిర్మాణం మన జిల్లాలో జరుగుతోంది. ఇది మనకెంతో గర్వకారణం. రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన భూములు సేకరించి సీఆర్‌డీఏ, ఏడీసీలకు స్వాధీనపరిచేందుకు ప్రథమ ప్రాధాన్యంగా నిర్దేశించు కున్నాం' అని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. 2018 నూతన సంవత్సరంలో తన ప్రాధాన్యాలను కలెక్టర్ ఆంధ్రజ్యోతికి వివరించారు. ఈ సంవత్సరం రాజధాని నగరం ఒక రూపునకు వస్తుందని ఆశిస్తున్నాం. ఎక్స్‌ప్రెస్ వే, అవుటర్ రింగురోడ్డుకు భూసేకరణ పూర్తి చేయడంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తాం. రెండో ప్రాధాన్యంగా గుంటూరు నగర సుందరీకరణను తీసుకొంటున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి రోడ్లన్నింటిని పునర్‌నిర్మిస్తాం. ఇంటింటికీ చెత్త సేకరణ వంటి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గుంటూరుని ఒక గ్రీన్‌సిటీగా మారుస్తాం. జిల్లాలోని అన్ని గ్రామాల్లో సాలిడ్‌వేస్టు మేనేజ్‌మెంట్ షెడ్లు నిర్మించి మోడల్ విలేజ్ లుగా మారుస్తాం. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పిస్తాం. వ్యవసాయ రంగానికి సంబంధించి పల్నాడుని ఉద్యాన ఖిల్లాగా మార్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో రోడ్లు, ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. పాఠశాలలన్నింటిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా గుంటూరుని నిలిపేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించి అమలుచేస్తాం. సీఎం అడుగుజాడల్లో నడుస్తూ టెక్నాలజీని విరివిగా వినియోగించి దాని ఫలాలు సామాన్యులకు అందేలా చర్యలు చేపడతాం. అన్ని శాఖలకు సంబంధించి మొబైల్ అప్లికేషన్స్ తయారుచేయించి కలెక్టరేట్‌లో ఒక ఈ-గవర్నెన్స్ సెంటర్ నెలకొల్పుతాం. ఇక్కడి నుంచి ఆయా డిపార్టుమెంట్ల సేవలు, కార్యకలాపాలు పర్యవేక్షిస్తాం. వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో పాత భవనాలు కూల్చివేసి సీఆర్‌డీఏ ద్వారా ఒక మాస్టర్‌ప్లాన్ రూపొందించి దశలవారీగా ఆధునిక భవంతులు నిర్మిస్తామని కలెక్టర్ తన నూతన సంవత్సర ప్రణాళికను వివరించారు.

# ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తాం

## నూతన ప్రణాళికతో నవ్య సంవత్సరంలోకి ● రూరల్ ఎస్పీ అప్పలనాయుడు



**గుంటూరు:** 'నూతన సంవత్సరంలో గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో పోలీస్‌శాఖ నూతన ఒరవడితో మెరుగైన సేవలే లక్ష్యంగా ముందుకు వెళ్లేలా ప్రణాళిక రూపొందిస్తున్నా.. ముఖ్యంగా ప్రజల్లో పోలీస్‌శాఖపై మరింత నమ్మకం పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటాను' అని గుంటూరు రూరల్ జిల్లా ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు పేర్కొన్నారు.

● నిఘావ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం... జిల్లాలో ఫ్యాక్షనిజం, మావోయిజం లేనప్పటికీ అందుకు సంబంధించిన మూలాలను ఎప్పటికీ తక్కువ అంచనా వేయకూడదు. అ క్రమంలోనే జిల్లాలో ఆయా కార్యకలాపాలతో పాటు వివిధ రకాలైన నేరాలు, నేరస్థుల కదలికలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.

● రాజధాని ప్రాంత భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంతంలో పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తాం. రానున్న రోజుల్లో రాజధాని ప్రాంతం కమిషనరేట్ కావడంతో పాటు వివిధ రకాలుగా రూపాంతరం చెందే పరిస్థితి ఉంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజధాని ప్రాంతంపై ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధమైన పోలీసింగ్‌కు చర్యలు తీసుకుంటాం. అలాగే సాంకేతిక పరిజ్ఞానంపై మరింత అవగాహన పెంచుకొని పట్టుసాధించేందుకు నూతన యాప్స్ ఆవిష్కరణలు, పరిజ్ఞానంపై అవగాహనకు చర్యలు తీసుకుంటాం.

● రూరల్ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఇందుకు బేషజాలు లేకుండా అన్ని శాఖల అధికారులతో కలిసి నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తాం. స్కూళ్లు, కాలేజిలపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కల్పిస్తాం.

● షీ టీమ్స్ తరహాలోనే అర్బన్‌లో ప్రత్యేక బృందాలు
● అర్బన్ ఎస్పీ విజయరావు

# మెరుగైన సేవలే లక్ష్యం



**గుంటూరు:** 'నూతన సంవత్సరంలో గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలో ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తున్నాం..' అని గుంటూరు అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు వెల్లడించారు.

● పెరిగిన జనాభా, విస్తరించిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని పలు కొత్త పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. బందోబస్తు విధుల దృష్ట్యా ఎల్ అండ్‌వో సిబ్బందితో సంబంధం లేకుండా ప్రత్యేకంగా బందోబస్తు కోసం అవసరమైన 800 మంది పోలీసుల నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ తరహాలోనే అర్బన్ పరిధిలో ప్రత్యేక బృందాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

● అర్బన్ జిల్లా పరిధిలో విస్తరిస్తున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాలను, జనాభాను దృష్టిలో ఉంచుకొని పలు కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మంగళగిరి, కాజ, పెదకాకాని, పట్నంబజారు తదితర ప్రాంతాల్లో నూతనంగా నాలుగు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సీఎం నివాసానికి మూడు వైపుల ఉన్న తాడేపల్లి, మంగళగిరి రూరల్, తాడికొండ పోలీస్‌స్టేషన్లకు ప్రస్తుతం ఎస్సైలే ఎస్‌హెచ్‌వోలుగా ఉన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ మూడు స్టేషన్ల స్థాయి పెంపునకు ప్రతిపాదనలు పంపాం.

● విద్యార్థులు పరీక్షల ఒత్తిడి కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో... ఎస్‌హెచ్‌వోలు స్థానికంగా ఉన్న విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులు ఒత్తిడిని జయించేలా కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌తో పాటు పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులు, నేరాలను అరికట్టేందుకు షీ టీమ్స్ తరహాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం.

●ఫైబర్ గ్రిడ్ ద్వారా జిల్లాకు 500 సీసీ కెమెరాలు మంజూరు అయ్యాయి. జిల్లాలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబోతున్నాం.

# నగరానికి రాజధాని 'లుక్'!

**● రూ. 1028 కోట్లతో నగరాభివృద్ధికి ప్రణాళికలు ● డీపీఆర్‌లు సిద్ధం**
**● ఇప్పటికే రూ. 432.60 కోట్లకు అనుమతులు ● కమిషనర్ చల్లా అనురాధ**



చెత్త సేకరణ విధానంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అనూరాధ

**గుంటూరు (కార్పొరేషన్) :** 'నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అంతర్భాగమైన గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. నగరానికి రాజధాని లుక్ తెచ్చేందుకు ఇప్పటికే పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నారు. అన్ని ప్రధాన రహదారుల సుందరీకరణ చేపట్టి, నగరంలోకి ప్రవేశించే ప్రధాన రహదారులకు స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నగర సమగ్రాభివృద్ధికి రూ. 1028 కోట్లతో ప్రణాళికలను రూపొందించి వీటికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్)లు సిద్ధం చేశాం' అని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ తెలిపారు.

నగరంలో వివిధ పనులకు సంబంధించి ఇప్పటికే రూ. 432.60 కోట్లకు అనుమతులు లభించాయి. మరో రూ. 214.66 కోట్లకు మరో రెండు, మూడు రోజుల్లో అనుమతులు రానున్నాయి. నగరంలో ఐదు రైల్వే అండర్ బ్రిడ్జిలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. 'ట్రాఫిక్ రద్దీ నివారణకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో 12 చోట్ల రోడ్డు జంక్షన్‌ల అభివృద్ధి, అనేకచోట్ల ప్రధాన రహదారుల విస్తరణ పనులు శరవేగంగా చేపడతాం. అన్న క్యాంటిన్‌లు కూడా 17 చోట్ల ఏర్పాటు చేసి అతి తక్కువ ధరలకే అల్పాహారం, భోజనం అందేలాగా ఏర్పాటు చేస్తాం. డ్రైన్ టు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. యూజీడీ, సమగ్ర తాగునీటి పథకం పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తామని' కమిషనర్ వివరించారు.

### నగరంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు..

● చుట్టుగుంట నుంచి జీఎంసీ వరకు రూ. 8 కోట్లతో రహదారి అభివృద్ధి.

● జీఎంసీ ఆఫీస్ నుంచి విజయవాడ బైపాస్ వరకు రూ. 5.2 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు

● లాడ్జి సెంటర్ నుంచి హోసన్నా మందిరం వరకు రూ. 1.72 కోట్లతో డ్రెయిన్ టు డ్రెయిన్ అభివృద్ధి పనులు

● ఏటుకూరు రోడ్డు నుంచి బొమ్మలసెంటర్ వరకు రూ. 6.80 కోట్లతో అభివృద్ధి పనులు

● ఆంధ్రా ముస్లిం కళాశాల, పొన్నూరు రోడ్డు నుంచి బైపాస్ వరకు రూ. 10.11 కోట్లతో డ్రెయిన్ టు డ్రెయిన్ నిర్మాణం చేపడతారు.

● జేకేసీ కళాశాల విస్తరణ పనుల్లో భాగంగా బీటీ రోడ్డుకు రూ. 4.49 కోట్ల, సీసీ డ్రెయిన్‌లు రూ. 1.50 కోట్లు, సెంట్రల్ డివైడర్‌కు రూ. అరకోటితో మొత్తం రూ. 10.28 కోట్లతో అభివృద్ధి పనులు

● యూజీడీ పనులు పూర్తి అయిన మట్టి రోడ్లలో డబ్ల్యూపీఎం రోడ్లు ఏర్పాటుకు రూ. 272కోట్లు, డ్రెయిన్‌ల కోసం రూ. 23.53 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతారు.

● సంజీవయ్యనగర్ ఆర్‌యూబీకి రూ. 30 కోట్లు, శ్యామలానగర్‌కు రూ. 15.23 కోట్లు, నెహ్రూనగర్‌కు రూ. 20 కోట్లు, అరండల్‌పేట ఫ్లై ఓవర్‌కు రూ. 175 కోట్లతో ఆర్‌యూబీల నిర్మాణం చేపడుతున్నారు.

● అభివృద్ధి పథకం కింద నగరంలో ప్రత్తిపాడు, తారకరామానగర్, ఆర్టీసీ కాలనీ, గాంధీపార్కు, మానస సరోవరం తదితర పార్కుల అభివృద్ధికి 12 కోట్ల నిధుల మంజూరు.

● బృందావన్ గార్డెన్స్, గుజ్జనగుండ్ల, కొరిటెపాడు, నల్లచెరువుల అభివృద్ధికి 11 కోట్ల నిధుల మంజూరు.

● జీఎం 150 ఏళ్ల ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం. అనేక అభివృద్ధి పనులకు డీపీఆర్‌లు సిద్ధం. మొత్తం రూ. 757 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం.

● ఇన్నర్ రింగురోడ్డు 3వ ఫేజ్ పనులను త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు. ఎంపీ గల్లా జయదేవ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 33 కోట్ల నిధులను మంజూరు చేయగా, ఈ పనులను సీఆర్‌డీఏ పర్యవేక్షిస్తుంది.

● ఈ ఏడాది సమగ్ర తాగునీటి పథకాన్ని పూర్తి చేసి అమృత పథకం కింద రూ.28 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇస్తాం.

● నగరంలో 17 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు చర్యలు.

● నగరంలో కొత్తగా యునిక్ డోర్ నెంబర్లు, బీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి, మానస సరోవరం పార్కుల అభివృద్ధికి చర్యలు.

● నగరంలో పూర్తిగా ఎల్ఈడీ లైట్లు నూరుశాతం ఏర్పాటు చేస్తామని స్పష్టంచేశారు. గాంధీపార్కులో ఏర్పాటు చేసినట్లుగా మరో నాలుగు చోట్ల కంఫోర్టు యూనిట్ల ఏర్పాటుకు చర్యలు.

# విద్యాశాఖకు సాంకేతిక సొబగులు

- కొత్త సంవత్సరం నుంచే ఈ-ఆఫీస్ విధానం
- డీఈవో, ఆర్జేడీ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ యోచన
- ట్యాబ్‌లతో ప్రత్యక్ష పర్యవేక్షణ



డీఈవో కార్యాలయం



శ్రీనివాసులురెడ్డి, ఆర్జేడీ



గంగాభవాని, డీఈవో

**గుంటూరు (విద్య):** మండల స్థాయిలో ఎంఈవోలతో ఆర్జేడీ, డీఈవో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడే సౌకర్యం... వీడియో కాన్ఫరెన్స్ కోసం కలెక్టరేట్‌కు విద్యాశాఖ అధికారులు పరుగులు తీయాల్సిన అవసరం ఉండదు. మండలస్థాయిలో ఒక పాఠశాలను విజిట్ చేస్తే వెంటనే అక్కడి సమస్త వివరాలు ట్యాబ్ ద్వారా జిల్లాస్థాయి అధికారులకు క్షణాల్లో తెలుస్తాయి. ఇందు కోసం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించారు. జిల్లా విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియజేసేలా ప్రత్యేక వెబ్‌సైట్... కొత్త సంవత్సరం నుంచే ఈ ఆఫీస్ విధానం విద్యాశాఖ కార్యాలయంలో అమలు కానుంది. విద్యాశాఖ ఆధునిక సాంకేతిక సొబుగుల్ని అందిపుచ్చుకునేందుకు సన్నద్ధం అవుతోంది.

## డీఈవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాట్లు

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక సాంకేతిక వస్తువులు విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. డీఈవో కార్యాలయంతోపాటు, ఆర్జేడీ, ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ కార్యాలయం(పరీక్షా భవన్)లో కూడా వీడియో కాన్ఫరెన్స్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. డీఈవో కార్యాయంలో సగటున 50మంది వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనవచ్చు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఎవరు వీడియో కాన్పరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యాలయం నుంచి డీఈవో పాల్గొనే వెసులుబాటు ఉంది.

## ట్యాబులకు ప్రత్యేక యాప్‌లు

జిల్లాలో డీఈవో, డీవైఈవోలు, ఎంఈవోలకు ఇప్పటికే ప్రభుత్వం ట్యాబులు పంపిణీచేసింది. ఈ ట్యాబులకు జీపీఎస్ అనుసంధానంతోపాటు, ప్రత్యేక యాప్‌ను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఎవరైనా ఎంఈవో ఒక పాఠశాలను సందర్శిస్తే అక్కడ ఉన్న పరిస్థితులు అన్ని ఇందులో అప్‌లోడ్ చేసి జిల్లాస్థాయి అధికారులకు క్షణాల్లో పంపవచ్చు. ప్రధానంగా మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన వంటి విషయాలు ట్యాబ్‌లో పంపే అవకాశం ఉంది. పాఠశాలలో నెలకొన్న సమస్యలు కూడా జిల్లాస్థాయి అధికారులకు వివరించి

(మిగతా VIవ పేజీలో)

(Vవ పేజీ తరువాయి)

పరిష్కరించే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**జిల్లా విద్యాప్రగతి వెబ్‌సైట్‌తో అనేక ప్రయోజనాలు**

జిల్లాలో 963 పాఠశాలల్లో మూడు లక్షల మంది విద్యార్థుల వివరాలు జిల్లా విద్యా ప్రగతి వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేసి విద్యార్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే లక్ష్యంగా విద్యాశాఖ ఈ వెబ్‌సైట్‌ను తయారు చేయించింది. ఇప్పటికే అన్ని పాఠశాలల డేటా అప్‌లోడింగ్ పూర్తి అయిందని అధికారులు వెల్లడించారు. ఆరు నుంచి పది తరగతులకు పరీక్ష సంస్కరణల అమలులో భాగంగా జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు నూతన

# విద్యాశాఖకు సాంకేతిక సొబగులు

సాఫ్టువేర్ రూపొందించారు. ఎవ్వరైనా సరే www.vidyapragati.com సైట్‌ను సందర్శించి సమాచారం తెలుసుకోవచ్చు. ష్యూర్ టూ విన్ టెక్నాలజీ సంస్థ సహకారంతో రూపొందించిన ఈ వెబ్‌సైట్ జిల్లా విద్యా శాఖకు ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. వెబ్‌సైట్‌లో విద్యార్థులకు మార్కులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయొచ్చు. ఎఫ్‌ఏ-1, 2, 3, 4, ఎస్‌ఏ-1, 2, 3 మార్కులతో పాటు ప్రతీ నెలా హాజరు పట్టికను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచొచ్చు. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ మార్కులు సబ్జెక్టు వారీగా ఆటోమేటిక్‌గా తయారు చేసి ప్రధా నోపాధ్యాయుల డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎస్‌ఏ-3 మార్కులు అప్‌లోడ్ చేసిన తర్వాత గ్రేడ్ పాయింట్ యావరేజ్ ఆటోమేటిక్‌గా తయారవుతుంది. అన్ని పరీక్షల్లో విద్యార్థి ప్రోగ్రెస్ రిపోర్టును హాజరు సహా జీపీఏ రిపోర్టుని రూపొందించవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వెబ్‌సైట్‌ను ఓపెన్‌చేసి తమ పిల్లల హాజరు, పరీక్షల్లో మార్కుల వివరాలను తెలుసుకోవచ్చు. హెచ్‌ఎంలు, టీచర్లు తమ పాఠశాలల పురోగతిని మండల, జిల్లా వారీగా పోల్చి చూసు కొనే వెసులుబాటు ఉంటుంది. ఎంఈవో, డీవైఈవోలు విద్యార్థుల చదువులు తెలుసుకొని అవసరానికి అనుగుణంగా చర్యలు చేపట్టే అవకాశం అందుబాటులోకి వస్తుంది.

**కొత్త సంవత్సరం నుంచే ఈ ఆఫీస్ విధానం**

విద్యాశాఖ కార్యాలయంలో జనవరి 11 నుంచి ఈ ఆఫీస్ అమలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు డీఈవో రావుల గంగాభవాని వెల్లడించారు. ఇక మాన్యువల్‌గా ఫైల్స్ అన్ని కంప్యూటర్ ద్వారా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం కొన్ని కంప్యూటర్స్ సెక్షన్ వారీగా అవసరం అవుతాయని ఇందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టిపెట్టామని వివరించారు. పెండింగ్‌లో ఫైల్స్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసేలా చూస్తామని వివరించారు. ఉపాధ్యాయుల సర్వీస్ మ్యాటర్స్, మెడికల్ బిల్లులు, ఎయిడెడ్ స్కూల్స్ జీతాల బిల్లులు, ఇతర అంశాలకు సంబంధించిన ఫైల్స్ ఎప్పటికప్పుడు పరిశీలించి ఏ స్థాయిలో ఉందో కూడా తెలియజేస్తామని వివరించారు. ఇప్పటికే తమ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశామని వెల్లడించారు.
















# ఫుల్... కిక్కే కిక్కు..

- అసలే 31... ఆపై ఆదివారం...
- మద్యం అమ్మకాలకు క్రేజ్
- కొత్త సంవత్సరానికి గమ్మత్తు స్వాగతం



**గుంటూరు (కార్పొరేషన్):** ఖుషీ.. ఖుషీగా న్యూ ఇయర్ వేడుకల్లో మునిగితేలారు. చిన్నా పెద్ద వయసు తారతమ్యాలు లేకుండా అనేకమంది నూతన సంవత్సర వేడుకలను మందుతో ఖుషీ చేశారు. జిల్లాలోని 352 మద్యం షాపులు 184 బార్‌లు, మూడు క్లబ్‌లలో మద్యం ప్రవాహంలా పారింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయా మద్యం దుకాణాల యజమానులు ఐఎంఎల్ డిపో నుంచి మద్యాన్ని భారీగా దిగుమతి చేసుకున్నారు. ఏ వైన్‌షాపు చూసినా, బార్ చూసినా క్లబ్ చూసినా మినీ ఫంక్షన్ హాల్స్, అనేక రూమ్‌లు, పలు చోట్ల ఇళ్ళు కూడా ఫంక్షన్ హాల్స్‌కు వేదికగా మారిపోయాయి. ఛీర్స్ అంటూ అనేక మంది యువత కేరింతలు కొడుతూ న్యూ ఇయర్ వేడుకలను మద్యం మత్తులో జరుపుకోవడం గమనార్హం! ఈ ఏడాది డిసెంబరు 31 ఆదివారం రావడంతో మద్యం అమ్మకాలు మరింతగా జోరు అందుకున్నాయి. ప్రతి రోజూ సుమారు సగటున 3.80 కోట్ల రూపాయల మద్యం వ్యాపారం జరుగగా న్యూ ఇయర్ 2018ని పురస్కరించుకుని డిసెంబరు 31న ఒక్కరాత్రే సుమారు రూ.5.26 కోట్ల మద్యాన్ని తాగేశారు. ఆయా మద్యం అమ్మకాల్లో 60 శాతం బీర్లు అధికంగా అమ్ముడుపోవడం గమనార్హం! ప్రభుత్వ, ప్రైవేటు, వ్యాపారులు సైతం న్యూ ఇయర్ సెలబ్రేషన్లను అపార్టుమెంట్ల సెల్లార్లలో, అండర్ గ్రౌండ్‌లలో, ప్రధాన వీధుల్లో వేడుకలు జరుపుకున్నారు. ఆయా వేడుకల్లో అధిక శాతం మంది మద్యం సేవించడం గమనార్హం!

**అర్ధరాత్రి వరకు అనుమతులు**

జిల్లాలో మద్యం అమ్మకాలకు అర్ధరాత్రి వరకు అనుమతి ఇస్తూ జిల్లా ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీమన్నారాయణ ఉత్తర్వులు జారీచేశారు. వైన్ షాపులకు అర్ధరాత్రి 12 గంటల వరకు, బార్‌లు, క్లబ్‌లకు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించారు. జిల్లాలోని తాడేపల్లి వద్ద గల విజయవాడ క్లబ్, గుంటూరు నగరంలో గల ఎల్‌వీఆర్ క్లబ్, గుంటూరు క్లబ్‌లలో కూడా అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రతి రోజూ జిల్లాలో 3.80 కోట్ల మద్యం వ్యాపారం సాగగా న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని డిసెంబరు 31, జనవరి 1వ తేదీ వరకు మొత్తం 10.50 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి.

**పోలీసుల వలలో పడకుండా ఇళ్లకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాట్లు**

సాధారణ రోజుల్లోనే ఫుల్‌గా తాగి తూలుతూ.. వాహనం తోలుకుంటూ ఇళ్ళకు వెళ్ళేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనఖీల మూలంగా మద్యం బాబులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక 31 అల్లర్లు నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృత స్థాయిలో పోలీసులు ఏర్పాటు చేస్తుండడంతో బార్‌లలోను, క్లబ్‌లలో అర్ధరాత్రి వరకు ఫుల్‌గా తాగి ఇళ్ళకు వెళ్ళేందుకు సేఫ్టీ మార్గాలు ఏర్పాటు చేసుకున్నారు. డ్రైవింగ్ చేసేందుకు మద్యం అలవాటు లేని వారిని సాయంగా ఏర్పాటు చేసుకోవడం గమనార్హం!

## కోరిన వరాలిచ్చే మీసాల వేంకటేశ్వరుడు



**తుళ్ళూరు:** కోరిన వరాలిచ్చే దేవుడిగా అనంతవరం వేంకటేశ్వరుడు ప్రసిద్ధి పొందాడు. రాజధాని ప్రాంత గ్రామాలలో ఒకటైన అనంతవరం కొండపై కొలువై ఉన్నాడు. ఇక్కడ ఉన్న భూదేవీ శ్రీదేవీ సమేతంగా వేంకటేశ్వరుడిని మీసాల వేంకటేశ్వరస్వామిగా భక్తులు పిలుచుకుంటారు. స్వామి వారి అలంకారంలో మీసాలు ప్రత్యేకంగా కనబడతాయి. స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలశారని భక్తులు చెబుతుంటారు. ఏటా ఫాల్గుణ మాసంలో (మార్చి, ఏప్రిల్) పెద్ద ఎత్తున ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి సుదీర ప్రాంతాల నుంచి స్వామి వారి సన్నిధికి వస్తూంటారు. పంటలు ఇంటికొచ్చిన తరువాత అందులో కొంత స్వామి వారికి పక్కన పెట్టే ఆనవాయితీ పూర్వం నుంచి వస్తోంది.

**టీటీడీ దత్తత...**

నవ్యాంధ్ర రాజధాని ప్రకటించిన తరువాత టీటీడీ వెంకటేశ్వర స్వామి వారి ఆలాయన్ని దత్తత తీసుకుంది. 2015న ఉగాది పర్వదినాన్ని ప్రభుత్వం అనంతవరంలోనే నిర్వహించింది. స్వయంభువు ఆలయం కింద స్వామి వారికి మరో ఉపాలయం నిర్మాణం చేయాలని అధికారులకు సీఎం సూచించారు.

**భారీగా పెరిగిన స్వామి వారి ఆస్తుల విలువ..**

అనంతవరం స్వామి వారికి రాజధాని ప్రాంత పరిధిలో సుమారు 19 ఎకరాల భూమి ఉంది. రాజధాని రాకతో భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో స్వామి వారి భూముల విలువ కూడా కోట్లకు చేరుకుంది. ఆ భూములను ప్రభుత్వం భూ సమీకరణ కింద తీసుకుంది. స్వామి వారికి రిటర్నబుల్ ప్లాట్లు కూడా కేటాయించింది.









# వర్చువల్, డిజిటలైజేషన్ బాటలో సర్కారు పాఠశాలలు





## ● కొత్త సంవత్సరంలో మరిన్ని పాఠశాలల్లో అమలు

గుంటూరు(విద్య): జిల్లాలోని సర్కారు పాఠశాలలు డిజిటల్, వర్చువల్ చదువుల దిశగా అడుగులు వడివడిగా వేస్తున్నాయి. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా డిజిటల్ తరగతి గదులు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో డిజిటల్, వర్చువల్ తరగతులు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే కొన్ని ఎంపిక చేసిన జడ్పీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభంగా కాగా ఈ ఏడాది మున్సిపల్ స్కూల్స్‌లోనూ ఈ విధానానికి శ్రీకారం చుడుతున్నారు. డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో ఇప్పటికే రెండుసార్లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు నెలల నుంచి 8, 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు క్లాసులు జరుగుతున్నాయి.

అన్ని ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుకు శ్రీకారం

జిల్లాలో మున్సిపల్, జడ్పీ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నారు. దాతల సహకారంతో అనేక స్కూళ్లలో ఈ కార్యక్రమం వేగం పుంజుకుంది. కొత్త విద్యాసంవత్సరంలో (వేసవి సెలవులు ముగిసిన తరువాత) నూరుశాతం పాఠశాల్లో డిజిటల్ క్లాసులు అందుబాటులోకి రానున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటికే పాఠశాలల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించారు. ఒక్కో పాఠశాలలో సగటున రెండు నుంచి మూడు క్లాసు రూములు ఏర్పాటు చేస్తారు. దీనికి అనుసంధానంగా కంప్యూటర్ ల్యాబ్ ఉంటుంది. ఒక్కో ల్యాబులో 30 నుంచి ల్యాప్‌టాప్‌లు లేదా కంప్యూటర్లు ఏర్పాటు చేస్తారు.

## విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం

ఒక పాఠం గురించి ఉపాధ్యాయులు బోధించాలంటే అనేక ఉపకరణాలు కావాలి. డిజిటల్ క్లాసులో ఇవి అవవసరం లేదు. ప్రయోగాలు, పనితీరు, ఫలితం అంతా విద్యార్థులకు కళ్ళకు కట్టనట్లుగా చూపిస్తామని ఎస్‌కేబీఎం స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు, పాఠ్యాంశాల వారీగా విశ్లేషణలు ఇందులో ఉంటాయి. క్లాసులు జరుగుతున్న సమయంలో విద్యార్థులు ముఖ్యమైన పాయింట్స్ నోట్ చేసుకుంటే చాలు... పాఠం పూర్తిగా అర్థం అవుతుందని ఆయన వివరించారు.

## గుంటూరు నగరానికి

# రాజధాని కళ

● హైదరాబాద్ మాదాపూర్ తరహాలో జీటీ రోడ్డు
● కోస్తాలో మొదటి సారిగా 18 అంతస్తులతో అపార్ట్‌మెంట్
● తరలివస్తున్న స్టార్ హోటళ్లు
● జాతీయ స్థాయిలో ఐటీసీ వ్యవసాయ ఎగుమతుల అభివృద్ధి సంస్థ
● గుంటూరులోనే రాయలసీమ నేతల తాత్కాలిక వసతి

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

నవ్యాంధ్ర రాజధానికి గుంటూరు జిల్లా కేంద్రంగా ఉంది. సుమారు రెండున్నరేళ్ల నుంచి అభివృద్ధి విజయవాడ కేంద్రంగా సాగింది. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలను రాజధాని కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించింది. అయినా ఇప్పటి వరకు విజయవాడ కేంద్రంగానే అభివృద్ధి సాగింది. ప్రధానంగా గన్నవరం విమానాశ్రయం, పరిసర ప్రాంతాల్లోనే చురుకుగా అభివృద్ధి చెందింది. దశల వారిగా గుంటూరు కూడా అభివృద్ధిలో ముందుకు సాగుతోంది. ప్రధానంగా అవుటర్ రింగ్ రోడ్డు, జిటి రోడ్డు, గుంటూరు నగరంలోని పలు ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏడాది క్రితం లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో ఐటిసి రూ. 250 కోట్లతో స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జాతీయ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి సంస్థను ఐటిసి గుంటూరులో ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే ఆ సంస్థ రూ. 500 కోట్లతో జిటి రోడ్డులో పొగాకు బోర్డు పక్కనే 12-14 అంతస్తులతో ఎగుమతి కేంద్రాన్ని నిర్మించింది. ఈ భవనాలను 2-3 నెలల్లో ప్రారంభించబోతున్నారు. సుమారు 3వేల మంది సిబ్బంది ఈ ఎగుమతి కేంద్రంలో పని చేస్తారు. దీంతో పాటు సిబ్బంది పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాథమిక స్థాయి పాఠశాలను ఏర్పాటుచేస్తున్నారు. వీటితో పాటు అంతర్జాతీయ ఎగుమతుల నాణ్యతను నిర్ధారించే లేబరేటరిని సుమారు రూ. 100 కోట్లతో నిర్మించడానికి రంగం సిద్ధమైంది. రౌండిది క్లాక్ పద్ధతిలో ఎప్పుడూ పని చేసే విధంగా ఈ ల్యాబ్‌ను రూపొందించారు. ప్రధానంగా ల్యాబ్‌లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నాణ్యతను నిర్ధారిస్తారు.

### మాదాపూర్ తరహాలో జీటీ రోడ్డు...

గుంటూరులోని మస్తాన్ దర్గా నుంచి చుట్టు గుంట సెంటర్ రోడ్డు హైదరాబాద్ మాదాపూర్ తరహాలో అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే ఈ రోడ్డులో ఆక్రమణలను తొలగించి నాలుగు లైన్లుగా విస్తరించారు. ఈ రోడ్డులోనే ఏటా సుమారు రూ. 35వేల కోట్ల వరకు పొగాకు, అనుబంధ ఉత్పత్తులను ఎగుమతి చేసే బోర్డు ఉంది. దేశ స్థాయిలో పొగాకు సాగు, సిగరెట్ల తయారు చేయాలంటే గుంటూరులోని పొగాకు బోర్డు అనుమతి ఉండాల్సిందే. దీంతో పాటు ఆంధ్రా బ్యాంక్ జోనల్ కార్యాలయం, ఇండియన్ టుబాకో అసోసియేషన్ (ఐటిఎ) కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. గుంటూరులో పురాతనమైన విజయలక్ష్మి థియేటర్ ఈ రోడ్డులో ఉంది. దీనిని ప్రస్తుతం ఆధునీకరిస్తున్నారు. ఈ హాలు పక్కనే సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కమర్షియల్ కాంప్లెక్స్‌ను నిర్మించబోతున్నారు. సుమారు రూ. 100 కోట్లతో నిర్మించే ఈ కాంప్లెక్స్‌లో 500 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.



నగరంలో నిర్మితమవుతున్న 18 అంతస్తుల భవనం నమూనా

### కోస్తాలోనే మొదటి 18 అంతస్తుల భవనం

గతంలో సన్నిధి కళ్యాణ మండపం ఉన్న ప్రదేశంలో ప్రస్తుతం 18 అంతస్తుల భవన నిర్మాణం చురుకుగా సాగుతుంది. సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో 18 అంతస్తులతో 180 ఫ్లాట్‌లు ఉండే భవంతిని నిర్మిస్తున్నారు. సంస్థ ఎండీ పెరవలి నాగవంశీ జ్యోతిర్మయి ప్రాపర్టీస్ పేరుతో దీని నిర్మాణాన్ని చేపట్టారు. ముందు వరసలో రూ. 100 కోట్లతో స్టార్ హోటల్‌ను నిర్మిస్తున్నారు. ఐటిసి, పొగాకు బోర్డు వంటి వ్యాపార సంస్థలకు అంతర్జాతీయ ప్రతినిధులు వస్తుంటారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో స్టార్ హోటల్‌ను నిర్మిస్తున్నట్లు జ్యోతిర్మయి ప్రాపర్టీస్ ఎండి నాగ వంశీ తెలిపారు. ఇదే రోడ్డులో పొగాకు బోర్డు రోడ్డులో గుంటూరు కన్వెన్షన్ సెంటర్ పేరుతో 2వేల మంది పాల్గొనే విధంగా ఫంక్షన్ హాలు నిర్మించారు. చుట్టు గుంట సెంటర్‌లో వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, సెరీ కల్చర్, ఎపిఎంఐపి, ఎపి ఆత్మ, రాష్ట్ర కార్యాలయాలను ఏర్పాటు చేశారు. దీంతో పాటు రిజిస్ట్రేషన్స్ రాష్ట్ర కార్యాలయం కూడా ఈ రోడ్డులోనే ఉంది.



ఫౌండేషన్ దశలో 18 అంతస్తుల భవనం



చురుకుగా సాగుతున్న భారీ భవంతి నిర్మాణం

### అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాలు

ప్రధానంగా కార్పొరేట్ సంస్థలు అంతర్జాతీయ ప్రమాణాలతో వివిధ కట్టడాలను నిర్మిస్తున్నారు. నవ్యాంధ్రలోని 13 జిల్లాల్లో విశాఖలో బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. ప్రస్తుతంలో గుంటూరులో 18 అంతస్తులతో జ్యోతిర్మయి ప్రాపర్టీస్ పేరుతో సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టింది. 50 టన్నుల సామర్థ్యం ఉన్న క్రేన్‌లను ఉపయోగించి పనుల చేస్తున్నారు. ఈ నిర్మాణాలు పూర్తి అయితే సుమారు 200 మందికి ఉపాధి లభిస్తుందని సంస్థ ఎండీ వంశీ తెలిపారు.

### గుంటూరులో ఉంటున్న రాయలసీమ నేతలు

ప్రస్తుతం వెలగపూడిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, శాసన మండలి కార్యాలయాలు పని చేస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాలు, నెల్లూరు జిల్లాల నేతలు గుంటూరులోనే తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

రాష్ట్ర మంత్రి భూమా అఖిల ప్రియ విద్యానగర్ 1వ లైనులో ఉంటున్నారు. పేరేచర్ల నుంచి ఆటోనగర్ నగర్ వరకు అవుటర్ రింగ్ రోడ్డుకు రెండు వైపులా సుమారు 300 - 400 అపార్ట్‌మెంట్‌లు నిర్మించారు. బస్టాండ్ సమీపంలోని మణిపురం ఓవర్ బ్రిడ్జి నుంచి వై జంక్షన్ వరకు పెద్ద ఎత్తున వ్యాపార సంస్థలు, మల్టీ ఫ్లెక్స్ కాంప్లెక్స్‌లు నిర్మాణ దశలో ఉన్నాయి. గుంటూరు పరిసర ప్రాంతాల్లోని పేరేచర్ల, పుల్లడిగుంట, చేబ్రోలు, పెదకాకాని, నంబూరు, తాడికొండ, అమరావతి ఇతర ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్‌లు నిర్మిస్తున్నారు. దశల వారీగా గుంటూరు నగరం, పరిసర ప్రాంతాలకు రాజధాని కళ వచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పటికే గుంటూరులో రూ. వేల కోట్లతో నిర్మాణ రంగం ఊపందుకుంది. నగరంలో నలు దిక్కులా పలు భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. రియల్టీ వ్యాపారం కూడా పుంజుకుంటోంది. దీంతో పాటు పలు కార్పొరేట్ సంస్థలు, పెద్ద వ్యాపార సంస్థలు, ఎగుమతి సంస్థలు, గుంటూరులోనే తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. గుంటూరు - విజయవాడలో తొలిసారి గుంటూరులోనే 18 అంతస్తులతో అపార్ట్‌మెంట్ నిర్మాణం ఊపందుకుంది.



50 టన్నుల సామర్థ్యం ఉన్న క్రేన్



ఆవరణలోనే రెడీమిక్స్ యూనిట్